జనవరి - 2022

DECCAN LAND, HYDERABAD

113

₹30

# దక్కన్ ల్యాండ్

సామాజిక రాజకీయ మాసపత్రిక





* తెలంగాణ అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ కేంద్రం
* అంటార్కిటికా భూతాప గోస
* భవన నిర్మాణంలో కీలకం డే లైటింగ్ డిజైన్
* వారసత్వ సంపద పెంబర్తి హస్తకళ






Late Sri J.Bhaskar Rao Garu
Founder, J.B.Group
12.05.1940 - 17.06.2014

JBR Architecture College was established by Joginpally B.R.Educational Society in the year 2012 under the patronage of Sri Late J.Bhaskar Rao garu, devoted Educationist and Philanthropist, with a view to impart quality Architectural Education with state of the art infrastructure and Creative learning environment.

In interaction with professionals and experts Ar. Gayatri decided that bigger strides needed to be made in the world of education. Before establishing her institute in 2012, she visited a multi-faceted, state of the art Architecture university, the Texas A&M University in 2011. With the help of her father-in-law, Late Shri J. Bhaskar Rao, founder-chairman of the JB Educational Society, she founded the JBR Architecture College in 2012, with a mission to produce the country's most promising architects. She also designed the college, playing an instrumental role in helping the campus acquire green building status



**Ar. J. GAYATRI**
**DIRECTOR,**
**JBR ARCHITECTURE COLLEGE**

JBR Architecture College is approved by the Council of Architecture, Affiliated to Jawaharlal Nehru Architecture & Fine Arts University - JNA & FAU, Hyderabad and is offering Five year Bachelor of Architecture Course and two Year Master of Architecture (Environmental Design) Course.

Ar. Gayatri worked towards establishing her goals. She embraced her true passion of creating an environment (JBR Architecture College) that would conceive home-grown, evolved leaders who would create an iconoclastic impact in the realm of Architecture.

The college is located in Bhaskar Nagar, Yenkapally in a sprawling 100 acre campus. The campus also houses many prestigious institutes of the Group including Medical, Engineering, Dental, Pharmacy and Law Colleges, with a combined strength of more than 10,000 students and best infrastructure and sports facilities. Ar Gayatri was part of the designing and execution of the Infrastructure of the college with the help of her administrative team.

During the initial years of JBR Architecture College, she visited numerous Architecture colleges in India and the United States namely J. J College, Manipal University, RVCE Bangalore, BIMS Bangalore, Pratt Institute New York, Arizona State University and University of Illinois Chicago to gain exposure and insight into the field of coherent architectural education. Further committed to promoting green architecture, she introduced a post-graduate programme in environmental design at the college. All this was achieved with the help of case studies on Pedagogical approaches from prestigious institutes such as Bartlett and Oxford University in the United Kingdom. She has closely studied the concepts behind Rishi Valley and Jiddu Krishna Murthy.

JBR Architecture College Building is one of the best Architectural Campuses in the States of Andhra Pradesh & Telangana with Contemporary Architectural Design incorporating many Green Building Principles and innovative features. The institute has established State of the Art Infrastructure for Architectural Learning with Wifi Facility, Audio Visual Equipment in every class room and studio, well stocked Library, e-library, Computer Lab with advanced programs and softwares, A spacious Auditorium, Landscaped Open Air Theater, Construction Yard etc., College Bus Facility is also available from every part of the city.

As an associate professor at JBRAC, she has been teaching Basic Design, Building Construction and Architectural Design to students from various semesters. Through her own brilliant example, she hopes that JBRAC serves as a model for other design schools across the country and helps mould them into the builders and change-makers of tomorrow. She also supervises day-to-day operations and oversees administrative work at JBRAC and other colleges in JB Group of Educational Institutions.


It has a team of highly qualified Faculty coming from different parts of the country graduated from various reputed national institutions and supported by highly experienced Visiting Faculty with international experience.

In interaction with professionals and experts along with the students A meticulous perfectionist, she ensures that the standard of education provided is holistic and emphasizes on knowledge and development. She also organises seminars, workshops and study tours for her students, allowing them to gain first-hand experience through their interactions with professionals and experts.

JBR Architecture College aims to become one of the Premier Architectural Institutes in India and plans to evolve into a School of Excellence, offering Post Graduate Courses in Architecture, Urban Planning, Landscape Architecture, Construction Management etc. A Research and Consultancy Cell is going to be set up soon in the campus to promote advanced research in the related fields and to facilitate interaction and collaboration with reputed institutes in India and abroad. Ar Gayatri has been closely associated with Research Projects and is part of Pedagogical Research in the Design Studio.

**JBR**
**ARCHITECTURE COLLEGE**
HYDERABAD

Bhaskar Nagar, Yenkepally (V), Moinabad (M), R.R Dist-500 075, Telangana, India,
https://jbrarchitecture.com email: jbrarchitecture@jbgroup.org.in
Ph: 08413-235242, Mob: 9121155517, 18





## భారత మౌంటైన్ రైల్వేలు

ప్రపంచ వారసత్వ ప్రదేశంగా యునెస్కోచే 2005లో గుర్తించబడిన ఈ పర్వత (మౌంటైన్) రైల్వేలల్లో మూడు ప్రాంతాల రైల్వేలు ఉన్నాయి. మూడు రైల్వేలు సమిష్టిగా యునెస్కోచే ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించబడ్డాయి. హెరిటేజ్ మార్గాలు ప్రత్యేకంగా పర్వతాల గుండా కొత్త ప్రయాణికులకు ప్రసిద్ధి చెందాయి. ఈ ప్రయాణంలో స్వచ్ఛమైన కాలుష్యం లేని తాజా గాలిని పీల్చుకోవచ్చు. భారతదేశంలోని పర్వత రైల్వేలు దేశంలోని ఇతర ప్రాంతాలతో ఎత్తైన ప్రాంతాలను అనుసంధానించడంలో ఉపయోగించే ఆవిష్కరణలకు అత్యుత్తమ ఉదాహరణ. ఇది మూడు రైల్వేలను కలిగి ఉంది. డార్జిలింగ్ హిమాలయన్ రైల్వే, నీలగిరి మౌంటైన్ రైల్వే మరియు కల్కా సిమ్లా రైల్వే. డార్జిలింగ్ హిమాలయన్ రైల్వే పశ్చిమ బెంగాల్‌లో ఉంది. కల్కా సిమ్లా రైల్వే పాక్షికంగా హర్యానాలో మరియు కొంత భాగం హిమాచల్ ప్రదేశ్‌లో ఉండగా నీలగిరి మౌంటైన్ రైల్వే తమిళనాడులో ఉంది.

TELANGANA RESOURCE CENTRE

"**CHANDRAM**" 3-6-712/2, St.No. 12, Himayatnagar, Hyderabad - 500 029.
Fax: 040-27635644Mobile: 9030626288
E-mail: desk.deccan@gmail.com    website : www.deccanland.com




## అలనాటిమేటి తెలంగాణ శాసనాలు

రచయిత, స్థపతి ఈమని శివనాగిరెడ్డి నవంబర్ మాసంలో రాసిన 'కన్నూరి తొండయచోడుని (తండ్రి అస్తినిమజ్జన) పానగల్లు శాసనం (క్రీ.శ.1091)' వ్యాసంలో అప్పట్లోనే హిందువులు షోడ సంస్కారాల్లో అంత్యక్రియలకు ఇచ్చిన ప్రాముఖ్యతను చాలా చక్కగా తెలియజేశారు. అప్పట్లోనే వ్యక్తి స్థాయిని బట్టి ఆ వ్యక్తి అస్తికలు, చితాభస్మాలను పుణ్యతీర్థాల్లోనో, స్థానిక జలవనరుల్లోనో కలపటం మధ్యయుగం నుంచే ఆచరణలో వున్నట్లు తెలియజేశారు. రాజ, సామంత, మాండలిక వంశీకులకు చెందిన వారు మరణిస్తే కర్మకాండలు కూడా నిర్వహించే వారని తెలిపారు. వీటి నిర్వహణకై పండితులైన బ్రాహ్మణులను కాశీ, గయకు పంపి, అందుకు అయ్యే ఖర్చుల నిమిత్తం కొంత నగదును ఇచ్చి పంపేవారని, తిరిగి వచ్చిన తరువాత ప్రతిఫలంగా జీవితకాలంకు సరిపడే పంట భూముల్ని లేదా గ్రామాలను దానం చేసేవారని ఇలా ఎన్నో మాకు తెలియని విషయాలను వారి వ్యాసం ద్వారా తెల్సుకున్నాం. 11-13 శతాబ్దాల్లో దక్షిణ తెలంగాణ ప్రాంతాలను పాలించిన కందూరు చోళుల వంశంలోని భీమ చోడుని కొడుకు రెండో తొండ చోడుడు మరణించగా, ఆయన అస్తికలు గంగలో కలిపి, గయలో పిండం పెట్టి వచ్చిన యజ్ఞప్రోలమయ్యకు పానగల్లులో కొంత భూమిని దానం చేస్తూ తొండయ క్రీ.శ. 1091లో వేసిన శాసనం గురించి చాలా చక్కగా తెలియజేశారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు. చరిత్రను అందిస్తున్న దక్కన్‌ల్యాండ్ పత్రికకు కృతజ్ఞతలు.

– బత్తుల వేణుగోపాల్, హైదరాబాద్

❖ ❖ ❖

## గోవా చర్చిలు – కేథడ్రల్‌లు

యునెస్కోచే ప్రపంచ వారసత్వ ప్రదేశాలుగా ప్రకటించబడిన వాటి గురించి ప్రతి మాసం ఒక సైట్ గురించి పరిచయం చేసే దక్కన్‌ల్యాండ్ పత్రిక ఈ డిసెంబర్ మాసం పాత గోవాలోని చర్చిలు – కేథడ్రల్‌ల గురించి సమగ్రమైన వివరాలు తెలియజేసింది. వాటి యొక్క గొప్పతనాన్ని, వాటి సమస్యలను గుర్తించి పునరుద్ధరించాలని రచయిత సువేగా గుర్తు చేశారు. వెల్హా, జాతీయ రహదారి4, గోవా వెల్హా, నార్త్ గోవా, మొంటే శాంటో, సెయింట్ అగస్టిన్ రూయిన్స్ చర్చ్, గోవా వెల్హా, రక్షణ, నిర్వహణ అవసరాల గురించి క్రిస్మస్ ముందర చాలా చక్కగా తెలియజేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు.

– డి. జాన్, కర్నూలు

❖ ❖ ❖

## సుస్థిర అభివృద్ధి

ఫోరమ్ ఫర్ ఎ బెటర్ హైదరాబాద్ 21వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన ఆన్‌లైన్ సమావేశంలో ప్రొఫెసర్ కేటీ రవీంద్రన్ చేసిన విలువైన ప్రసంగం చాలా అద్భుతంగా ఉంది. గత 40 ఏళ్ల క్రితం వారు హైదరాబాద్ నగరంలో రెండు సంవత్సరాలు ఉన్నప్పటి పరిస్థితులు, ప్రస్తుత పరిస్థితులు తెలియజేశారు. ఐక్య రాజ్య సమితి 17 సుస్థిరదాయక అభివృద్ధి లక్ష్యాలను నిర్వహించడం. అందులో 3, 6, 7, 8, 11, 12, 13, 14, 15, 17 అంశాల ప్రాముఖ్యతను తెలిపారు. సుస్థిరదాయక హెరిటేజ్ సిటీ కోసం ఏడు సూత్రాలు పాటించాలని, సమకాలీన అర్బన్ డిజైన్, సమకాలీన ఇమాజినేషన్‌కు అవి అనువుగా ఉంటాయని తెలిపారు. తగినంత జనసాంద్రత ఉండి, మిక్స్‌డ్ యూజ్ సిటీగా ఉండాలంటారు. శక్తి వినియోగం తక్కువస్థాయిలోనే ఉండాలి. వీధులు సోషల్ స్పేసెస్‌గా ఉండాలి. సుస్థిరదాయక సోషల్ నెట్ వర్క్‌లు ఉండాలి. ఫ్యాన్సీగా ఉండే నూతన మెటీరియల్‌ను వాడకూడదని, ఇలా అర్బన్ డిజైన్‌కు ప్రాథమిక సూత్రాలను తెలియజేసిన రవీంద్రన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. వారి ప్రసంగ పాఠం అందించిన దక్కన్‌ల్యాండ్, అనువాదం చేసిన రచయిత యన్.వి.యంకు ప్రత్యేక ధన్యవాదాలు.

– ఎం. రాహుల్, హైదరాబాద్

❖ ❖ ❖

## విభిన్న వ్యాసాల పత్రిక

దక్కన్ ల్యాండ్‌లో మాసపత్రిక వివిధ రంగాలలోని నిపుణులతో ప్రత్యేక వ్యాసాలు అందిస్తుంది. ప్రకృతి, పర్యావరణం, పట్టణీకరణ, వ్యవసాయం, టెక్నాలజీ, హెరిటేజ్, చేతి వృత్తులు ఇలా ప్రత్యేకమైన వ్యాసాలు అందిస్తున్న దక్కన్‌ల్యాండ్ సంపాదకులకు ప్రత్యేక ధన్యవాదాలు.

– డి.శ్రీకాంత్, శ్రీకాకుళం ద

## పరిశోధకులకు శుభవార్త దక్కన్ ల్యాండ్‌కు ISSN ఆమోదం

**దక్కన్ ల్యాండ్ మాసపత్రిక ISSN (International Standard Serial Number) ఆమోదం పొందినదని తెలియజేయడానికి సంతోషిస్తున్నాం. మా ISSN 2581-3188. ప్రముఖ, ఔత్సాహిక, పరిశోధకులు తమ పరిశోధనాత్మక, విశ్లేషణాత్మక రచనలను ప్రచురింపజేసి వినియోగించుకోవడం ద్వారా ప్రాచుర్యం చేసుకోవడానికి ఈ సదవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరుతున్నాం.**

**రచయితలు తమ రచనలను పంపవలసిన చిరునామా :**
**"చంద్రం"** 3-6-712/2, St.No. 12, Himayatnagar, Hyderabad - 500 029 Telangana.
**సంప్రదించవల్సిన ఆఫీస్ ఫోన్ : 9030626288**
E-mail: desk.deccan@gmail.com
website: www.deccanland.com **- ఎడిటర్**

ISSN 2581-3188

# దక్కన్ ల్యాండ్
సామాజిక, రాజకీయ మాసపత్రిక

సంపుటి: 10 సంచిక : 5 పేజీలు : 60

జనవరి - 2022

సంపాదకులు
**మణికొండ వేదకుమార్**
9848044713
editordeccan@gmail.com

సహాయ సంపాదకులు
**కట్టా ప్రభాకర్**

సర్క్యులేషన్
**హెచ్. మోహన్‌లాల్**

వాణిజ్య ప్రకటనలు
**సయ్యద్ ఖైజర్ భాష**
9030626288

ఫొటోగ్రాఫర్
**టి.స్వామి**
8374995555

కవర్‌పేజీ
**భారత మౌంటైన్ రైల్వేలు**

layout & composing @
CHARITHA IMPRESSIONS

printed @ DECCAN PRESS
ఆజామాబాద్, హైదరాబాద్-500 020.

కార్యాలయ చిరునామా


TELANGANA RESOURCE CENTRE

DECCAN LAND
"CHANDRAM" 3-6-712/2, St.No. 12,
Himayatnagar, Hyderabad - 500 029
TELANGANA
Mobile: 9030626288
Fax: 040-27635644
E-mail: desk.deccan@gmail.com
website : www.deccanland.com

**కృతజ్ఞతలు**
దక్కన్ ల్యాండ్ మాసపత్రికకు
సలహాలు, సూచనలు అందించిన
వివిధ రంగాల నిపుణులకు మా కృతజ్ఞతలు.

విషయసూచిక

# లోపలి పేజీల్లో...





తెలంగాణ ఇక
అంతర్జాతీయ
ఆర్బిట్రేషన్ కేంద్రం



భవన
నిర్మాణంలో
కీలకం
డే లైటింగ్
డిజైన్


ఈశ్వరీబాయి ....... ప్రమోద అవధాని ....... 6
ఐఏఎంసీ హైద్రాబాద్‌కి మరో కలికితురాయి ....... (ఎడిటోరియల్)ఎం. వేదకుమార్ ....... 7
దక్కని సిక్కుల సాంస్కృతిక జీవితం ....... బి. వేణుగోపాల్‌రెడ్డి ....... 9
పిట్టలోళ్ల పిట్ట గోస - 'పార్థీవాడ' ఆపైన 'గాజిబండ' ....... పరవస్తు లోకేశ్వర్ ....... 13
పర్యావరణం - శాస్త్రం - నైతికత - తాత్త్విక దృక్పథాలు ....... డా॥ ఆర్. సీతారామారావు ....... 15
నాటి కరోడ్ గిరి.. నిజాం ఖజానా గని ....... కన్నెగంటి వెంకటరమణ ....... 18
సోమేశ్వరుని కురుమిద్దిశాసనం ....... ఈమని శివనాగిరెడ్డి ....... 19
తెలంగాణా - శిలాజ సంపద ....... చకిలం వేణుగోపాల్ రావు ....... 21
భవన నిర్మాణంలో కీలకం డే లైటింగ్ డిజైన్ ....... ఈస్తర్ క్లిఫర్డ్ ....... 23
భారతదేశంలోని మౌంటైన్ రైల్వేలు ....... సువేగా ....... 27
తెలంగాణ అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ కేంద్రం ....... కట్టా ప్రభాకర్ ....... 33
వారసత్వ సంపద పెంబర్తి హస్తకళ ....... సువేగా ....... 37
ప్రజల జీవితంలో సాహిత్యం ....... మంగారి రాజేందర్ (జింబో) ....... 41
ఆదివాసీ దృశ్యం ....... దక్కన్ న్యూస్ ....... 43
రాతిచిత్రాలలో 'జమిలి ఎద్దుబొమ్మ' ....... శ్రీరామోజు హరగోపాల్ ....... 45
అంటార్కిటికా చెపుతున్న భూతాప గోస? ....... డా॥ లచ్చయ్య గాండ్ల ....... 47
అసఫ్‌జాహీల పాలనలో విద్యాభివృద్ధి ....... డా॥ బొల్లేపల్లి సుదక్షణ ....... 51
కషాయం కాచుకునేదెలా? ....... డా॥ ఖాదర్‌వలి ....... 55
తురగా ఫౌండేషన్ - బాల చెలిమి అవార్డులు ....... వసంత శోభ తురగా ....... 57
పుస్తక సమీక్ష ....... బాలచెలిమి ....... 58


**'దక్కన్ ల్యాండ్'**లో అచ్చువుతున్న రచనలలో వ్యక్తమవుతున్న అభిప్రాయాలన్నింటితో సంపాదకులకు ఏకీభావం ఉండాల్సిన అవసరం లేదు. 'దక్కన్ ల్యాండ్'ను పర్యావరణ, వారసత్వ సంపద, జీవవైవిధ్య అభిప్రాయ వేదికగా, రాజకీయార్థిక, సామాజిక విశ్లేషణావేదికగా తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పం. అందుకు అనుగుణంగానే అన్ని రకాల అభిప్రాయాలకు, భిన్నాభిప్రాయాలకూ స్థానం కల్పించాలన్నది మా ఉద్దేశం. వివిధ రంగాల్లో నిపుణుల రచనలను అందించడం ద్వారా ఆయా అంశాలపై, పరిష్కార మార్గాలపై పాఠకుల్లో అవగాహన పెంపొందించడమే **'దక్కన్ ల్యాండ్'** లక్ష్యం.

# ఈశ్వరీబాయి

ఈశ్వరీబాయి గారి జీవిత విశేషాలు వింటుంటే, ఒకనాడు భర్తృహరి చెప్పిన సుభాషితం గుర్తొస్తుంది.

ఒకటి నేలను నొకటి నొప్పారు పూసెజ్జపై ఒకటో శాకమువారణించు, ఒకటి ఉత్కృష్ట శాల్యోదనం, ఒకటి బొంత ధరించు – ఇలా చెప్పి, కార్యసాధకుడు దుఃఖాన్ని సుఖాన్ని లెక్కపెట్టడు. అతని లక్ష్యం కార్యసాధన మాత్రమే. ఇది ఈశ్వరీబాయి గారిపట్ల సార్థకమైందని చెప్పాలి.

ఈశ్వరీబాయిగారి జీవిత చరిత్ర రాసిన ఎం.ఎల్. నరసింహారావుగారు "సాహమూర్తి జె. ఈశ్వరీబాయి" అన్నారు.

"ఎక్కడ ఏ మూల ఏ అన్యాయం జరిగినా పలు వేదికలపై నుండి సుమారు అర్ధశతాబ్ది క్రితం వాటిని ప్రభుత్వ దృష్టికి తెచ్చి పరిష్కారాలు డిమాండు చేసిన ఏకైక "యాంగ్రీయంగ్ ఉమెన్ లీడర్" జె. ఈశ్వరీబాయి అన్న సుప్రసిద్ధ సీనియర్ జర్నలిస్టు టి. ఉడయవర్లు గారు ఈశ్వరీబాయి ఒక వాక్చిత్రం అన్నారు. ఇవన్నీ ఈశ్వరీబాయి వ్యక్తిత్వంలోని విశిష్టతను చాటి చెబుతాయి.



1918లో డిసెంబరు ఒకటవ తారీఖున ఈశ్వరీబాయి సికింద్రాబాద్‌లో ఒక సామాన్య దళిత కుటుంబంలో జన్మించారు. తండ్రి బలరామస్వామి సికింద్రాబాద్ చిలకలగూడలో వుంటూ, రైల్వే ఉద్యోగిగా జీవితం సాగించాడు. తల్లి రాములమ్మ.

ఈశ్వరీబాయి విద్యాభ్యాసం ఎస్.పి.జి. మిషన్ పాఠశాలలో తర్వాత కీస్ హైస్కూలులో సాగింది. ఈశ్వరీబాయిది బాల్యవివాహం. పదమూడేళ్ళకే వివాహమయింది. భర్త దంత వైద్యుడు జె. లక్ష్మీనారాయణ. వారికి ఒక కూతురు గీతారెడ్డి. ఈమె వైద్యురాలు, రాజకీయవేత్త.

ఈశ్వరీబాయి వైవాహిక జీవితం విచ్ఛిన్నమయినా కృంగిపోలేదు. ఆత్మస్థైర్యంతో జీవితాన్ని ఎదుర్కోవాలని నిశ్చయించింది.

సికింద్రాబాద్‌లో ఒక పాఠశాల దాన్ని సీతమ్మ పాఠశాల అనేవారు. ఆర్య సమాజ నాయకుడు శ్యామలరావుగారు వారి తల్లి పేరున పెట్టిన పాఠశాల అది. ఈశ్వరీబాయి అందులో ఉపాధ్యాయురాలిగా పని చేశారు. సంపన్నుల కుటుంబాలలోని పిల్లలకు ట్యూషన్లు చెప్పారు. ఈశ్వరీబాయి బహు భాషా కోవిదురాలు, తెలుగు, హిందీ, ఇంగ్లీషు, ఉర్దూ, మరాఠీ భాషలు వచ్చు.

ఈశ్వరీబాయి జీవితంలో గొప్ప మలుపు, సాంఘిక దురాచారలతో అణగారిపోతున్న వారిని ఆదుకోవాలనే సంకల్పమే. అదే సమయంలో, ఆమెపై గాంధీ, అంబేద్కర్‌ల ప్రభావం పడింది. ఆ ప్రభావం ఈశ్వరీబాయి జీవితాన్ని అభ్యుదయ మార్గంవైపు నడిపించింది.

అంబేద్కర్ ఉపన్యాసాలు ఈశ్వరీబాయి మనసుపై ముద్రవేశాయి. దళిత జాతుల సముద్ధరణకి కృషి చేయాలని బద్ధకంకణులయ్యారు. అంబేద్కర్ చేసిన పోరాటాలు దళిత హక్కుల విషయంలలోనూ, భారత రాజ్యాంగ రచనలోని ఆయన అభిప్రాయాలు ఈశ్వరీబాయిలో గొప్ప ప్రేరణ కలిగించాయి.


అంబేద్కర్ ఉపన్యాసం ఒకటి ఈశ్వరీబాయిలో గొప్ప చైతన్యాన్ని కలిగించింది. "నేను ఏ జాతిలో జన్మించి పెద్దవాడినై, జీవనయాత్ర సాగిస్తున్నానో, ఆ దళిత ప్రజల సంక్షేమానికి, అభ్యున్నతికి నా జీవితం ధారపోస్తాను. నా ఈ న్యాయ సమ్మతమైన మార్గం నుంచి నన్ను యే దుష్టశక్తులు, ఏ విమర్శలూ మళ్ళించలేవు. నన్ను ఒక్క అంగుళం కూడా కదల్చలేరు" అని అంబేద్కర్ అన్న మాటలు ఈశ్వరీబాయి జీవితానికి ఆదర్శప్రాయమయ్యాయి.

ఈశ్వరీబాయి రాజకీయ జీవితంవైపు అడుగులు వేసి, ముందు తరాలకి ఒక బాట వేశారు. భారతదేశంలోని బలహీన వర్గాలు, అట్టడుగున పడివున్న పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాజకీయాల్లో ప్రవేశించారు. సమాజంలోని హెచ్చు తగ్గులు, దారిద్ర్యం, మూఢ నమ్మకాలు, ఛాందస ఆచారాలు చూస్తున్న ఆమెకు చాలా ఆవేదన కలిగేది. ఒకనాటి మహనీయులైన సంఘ సంస్కర్తల ఆశయాలు, ఆదర్శాలు సఫలమవ్వాలని ఆమె ఆశించేవారు.

ఈశ్వరీబాయి చిలకలగూడ వార్డు (సీతాఫల్‌మండి) నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. ఆమెకు రాజకీయాలలో ప్రవేశం అదే మొదలు. ఆమెకు ఏ బలమూలేదు గెలవడానికి ఒక్క ఆత్మబలం తప్ప. పురపాలక సంఘ సభ్యురాలిగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తూ,

(మిగతా 8వ పేజీలో)

# ఐఏఎంసీ హైద్రాబాద్‌కి మరో కలికితురాయి



ఆర్బిట్రేషన్ అంటే మధ్యవర్తిత్వం. ఈ ఆర్బిట్రేషన్ భారతదేశ గ్రామీణ వ్యవస్థలో అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం. భార్యాభర్తల తగాదాలు, వారసత్వ ఆస్తుల వివాదాలు, భూసరిహద్దు వివాదాలు, కుల మత ఘర్షణల వంటివి పోలీసు కేసుల వరకూ, కోర్టుల వరకూ వెళ్లకుండా ఊరి పెద్దలే మధ్యవర్తిత్వం వహించి పరిష్కరించడం మనకు తెలుసు.

ఆధునిక జీవితంలో వచ్చిన మార్పులు వివిధ సామాజిక వ్యవస్థలపై పరోక్షంగానో, ప్రత్యక్షంగానో తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. అనేక కారణాల వల్ల కోర్టుల్లో కేసుల పరిష్కారం ఆలస్యమవుతుంది. దశాబ్దాల కాలం పడుతుంది. ముఖ్యంగా ఈ ఆలస్యం దేశ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. పెద్ద పెద్ద వ్యాపార కంపెనీల వివాద పరిష్కారాల్లో జరుగుతున్న ఆలస్యం వల్ల వ్యాపారాభివృద్ధి కుంటుపడుతుంది. ఇది జాతీయ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుంది. వ్యాపార కంపెనీలు వివాదాల పరిష్కారానికి కోర్టుకు వెళ్లకూడదని, మధ్యవర్తిత్వం ద్వారానే పరిష్కరించుకోవాలనే నిబంధనను తమ ఒప్పందాల్లో చేర్చుకుంటున్నాయి. అందువలన ఆర్బిట్రేషన్ మీడియేషన్ సెంటర్లు పెద్ద సంఖ్యలో అవసరమవుతున్నాయి. ఇవి ఆధునిక చట్టాల వెలుగులో పని చేస్తాయి. ఇప్పటికే లండన్, సింగపూర్, ఢిల్లీ, ముంబైల్లో ఉన్నాయి. మన కంపెనీలు లండన్, సింగపూర్‌లకు వెళ్తున్నాయి. ఈ కేంద్రాలకు ఏ మాత్రం తీసిపోని అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో హైదరాబాద్‌లో ఇటీవల ఆర్బిట్రేషన్, మీడియేషన్ కేంద్రాన్ని భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్వీరమణగారు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రారంభించారు. జాతీయ, అంతర్జాతీయ వినియోగదారులు హైదరాబాద్ వస్తారు. అన్ని రకాల కుటుంబ, వాణిజ్య వివాదాల పరిష్కారానికి ఈ కేంద్రం ఒక గొప్ప కేంద్రంగా నిలుస్తుంది. రాష్ట్రంలో జరిగే కాంట్రాక్టులు ఇక ఇక్కడికే రావాలనే నిబంధనలు అవసరమౌతాయి. విశ్వనగరంగా మారుతున్న హైదరాబాద్‌కి ఈ కేంద్రం మరో కలికితురాయి. హైదరాబాద్‌లో ఈ కేంద్రం ఏర్పాటులో ముఖ్యమంత్రి కెసిఆర్ గారి పట్టుదల, ఎన్వీ రమణ గారి సహకారం అభినందనీయం.

వరంగల్‌లో ఇటీవల ఎన్వీ రమణ గారు ప్రారంభించిన 10కోర్టుల సముదాయం సాధారణ కోర్టు భవన నిర్మాణ పద్ధతులకు భిన్నంగా ఉంది. ఆవరణ పరిసరాలలో పూల మొక్కలపెంపకం, పిల్లలు ఆడుకోవడానికి ఆట స్థలం, ఆట వస్తువుల ఏర్పాటు, చదువుకోవడానికి గ్రంథాలయం ఏర్పాటు, ఫ్యామిలీ కేసులకు హాజరయ్యే స్త్రీలు, పిల్లలు బయటికి కనిపించకుండా రహస్య గదులు, రాకపోకల సౌకర్యం యింతకుముందు ఎక్కడాలేవు. భయానికి, అనుమానాలకు తావివ్వని భద్రత, ప్రశాంతత నిస్తుంది. పాలనా వ్యవహారాలలో మానవీయత, ఈస్తటిక్స్ చోటుచేసుకోవడం సంతోషదాయకం.

అంటార్కిటా ఖండం గురించి ఫ్రాన్స్‌కి చెందిన భూరసాయన శాస్త్రవేత్త క్లాడ్ లోరియన్ సుదీర్ఘ కాలం పరిశోధనలు చేసాడు. మిలియన్ సంవత్సరాల క్రితం నాటి భూ ఉష్ణోగ్రతల్ని, వాతావరణాన్ని, పరిస్థితులను ఈ ఆధునిక ప్రపంచానికి తెలియజేసాడు. పర్యావరణ, వాతావరణ, భూ పరిరక్షణ వైపుగా ఆలోచించేటట్లు చేసాడు. ఇప్పటికీ భారత్‌తో సహా 30 దేశాలు ఈ ఖండంపై పరిశోధనలు చేస్తున్నాయి. ఈ ఖండంపై ఆధిపత్యం కోసం ప్రపంచ దేశాలు పోటీపడుతున్నాయి. ఈ పెంగ్విన్‌ల నివాస కేంద్రం ఎవరికి దక్కుతుందో. ఇవన్నీ పక్కన బెట్టి క్లాడ్ హెచ్చరికను దృష్టిలో పెట్టుకొని వాతావరణ, భూతాప, పర్యావరణ పరిరక్షణల పట్ల సరైన చర్యలు తీసుకోవాలి.

భారతదేశంలోని సుందరమైన పర్వతశ్రేణుల్లో నిర్మించిన డార్జిలింగ్, నీలగిరి, కల్కాసిమ్లా మౌంటెన్ రైల్వేలు సమిష్టిగా వారసత్వ ప్రదేశాలుగా యునెస్కోచే 2005లోనే గుర్తింపు పొందాయి. ఇవి మన సాంకేతిక నైపుణ్యాలకు గీటురాయి. ప్రకృతి సౌందర్యం, సొరంగాలు, వివిధ మలుపులు, వంతెనలు, పర్వత అంచుల వెంట ప్రయాణంతో పర్యాటకులను, ప్రయాణీకులను ఆనంద పెట్టే ఈ మౌంటేన్ రైల్వేలు మనకు గర్వకారణం.

వేదకుమార్.యం

(మణికొండ వేదకుమార్)

ఎడిటర్

*(6వ పేజీ తరువాయి)*

ఇంటింటికి తిరిగి ఓట్లు వేయమని కోరాఉ. మురికివాడల్లో, దళిత వర్గాలు కార్మికులు నివసించే వీధుల్లో ఆమె తిరిగి అందరినీ కలిశారు.

ఈశ్వరీబాయి గెలుపు ఆమె జీవితంలోనే పెద్ద గెలుపైంది. రాజకీయాల్లో అది తొలి అడుగే అయినా, నిజాయితీతో, సేవా భావంతో దళిత ప్రజల విముక్తి పోరాటానికి ఆమె బద్ధకంకణురాలయ్యారు. ఆ దీక్షతోనే ఆమె ప్రజాసేవా రంగంలో అడుగుపెట్టారు.

ఈశ్వరీబాయి పురపాలక సంఘ సభ్యురాలై నగర పురోభివృద్ధికి కృషి చేయడమేకాక ఎన్నో సంస్థలలో సభ్యురాలై, సేవా కార్యక్రమాలు చాలా చేశారు. మురికివాడల్లో మంచినీటి నల్లాలు వేయించటం, వీధి దీపాలు పెట్టించటం, పొట్టకూటికై నగరానికొచ్చిన బీదలకు ఇళ్ళ స్థలాలు ఇప్పించటం మొదలైన సేవా కార్యక్రమాలు బాధ్యతగా జరిపించారు.

ఆనాటి పెద్దలు అనుభవజ్ఞులు అయిన మాడపాటి హనుమంత రావుగారు, వేంకటరామరెడ్డిగారు, సీతయ్య గుప్తా గారు మొదలైన మహనీయులను ఘటిస్తూ, వారి నుంచి ఎన్నో ఆదర్శప్రాయమైన అంశాలు తెలుసుకునేవారు.

**ఈశ్వరీబాయి గొప్ప వక్త. గొప్ప కార్యదక్షురాలు. సేవాతత్పరత, పేదలపాలిట కల్పవల్లి అని పలువురిచే అభినందనలు పొందారు. ఈశ్వరీబాయి ఒక ఉద్యమం ఒక శక్తి. ఒక చైతన్య జ్యోతి. నిరుపేదలు షెడ్యూల్డు కులాల ప్రజల ఏకైక ప్రతినిధి. మహానాయకురాలు అని ప్రజలచే కీర్తించబడ్డారు.**

ప్రముఖ నగరాలైన బొంబాయి, నాగపూర్‌లో జరిగే షెడ్యూలు కులాల ఫెడరేషన్ సభలలో పాల్గొని, అంబేద్కర్ ఆశయసిద్ధికై కృషి చేయాలనే పట్టుదల వుండాలని ఆమె ప్రచారం చేసేవారు.

1967లో జరిగిన సాధారణ ఎన్నికలలో ఈశ్వరీబాయి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికయ్యారు. ఆమె బడుగు బలహీన వర్గాల పక్షాన నిలిచి, వారి న్యాయమైన కోర్కెలకై పోరాడుతానని వారికి ధైర్యమివ్వటమే ఆమె గెలుపుకి కారణం.

ఈశ్వరీబాయి వ్యక్తిత్వం మహోన్నతమైంది. అందరి సమస్యలు, బాధలు తనవిగా భావించే సహృదయురాలు.

పరిపాలనా సంస్కరణల సందర్భంగా ఈశ్వరీబాయి తన అభిప్రాయాలు నిర్భయంగా చెప్పేవారు. "ప్రజల నుంచి వచ్చే విజ్ఞప్తులు, దరఖాస్తులు, ఫిర్యాదులు కనీసం అవి అందినట్టు జవాబైనా పంపించే నాథుడు లేడు అంటే ఉద్యోగబృందం యొక్క నిర్లక్ష్యవైఖరి తేటతెల్లమవుతోంది. సాధారణ పౌరుడికి అందుబాటులో వుండే వ్యవస్థ కావాలి. నియమ నిబంధనలు సులభతరం చేయాలి. ప్రభుత్వం రూపొందించే నియమాలు నిబంధనలు ప్రజోపయోగమునకుకాని, ప్రజలను బంధించడానికి తప్పులు పట్టడానికి కాదనే సత్యాన్ని బ్యూరోక్రసీ గుర్తించాలని నేను కోరుతున్నాను." (సాహసమూర్తి, జె. ఈశ్వరీబాయి - ఎం.ఎల్. నరసింహారావు).

విద్యారంగంపై దృష్టి సారించారు. విద్య ఒక వ్యాపారంగా మారిపోయిందని, పేదవారికి డొనేషన్లు కట్టే స్థితిలేక, ప్రభుత్వ పాఠశాలల్లో, భోధనాపద్ధతి బాగాలేకున్న, అక్కడే చేరుస్తున్నారని పిల్లలతరపు ఆవేదన వ్యక్తం చేసేవారు.

భూ సంస్కరణ సందర్భంగా తీవ్రంగా విమర్శించారు ఈశ్వరీబాయి. 'అభ్యుదయ వాదులు, ప్రగతిశీలురమని చెప్పుకునే నాయకులు తమ ప్రగతిశీల భావాలను మాటల్లోకాక చేతల్లో చూపాలి" అన్నారు.

మహిళా సంక్షేమం గురించి చాలాసార్లు శాసనసభల్లో మాట్లాడారు. మహిళా సంక్షేమ శాఖలో జరిగే అక్రమాలను నిరభ్యంతరంగా విమర్శించేవారు. గ్రామ సేవకుల ఉద్యోగాలను పర్మినెంటు చెయ్యాలని, సీనియారిటీ తెలిపే రికార్డులు, ఉద్యోగ సర్వీసు పుస్తకాలు సరిగాలేవని, "డైరెక్టర్‌గారి దయాదాక్షిణ్యాల మీద యావత్ సిబ్బంది ఆధారపడివుండడం అత్యంత సోచనీయమన్నారు. షెడ్యూలు కులాల విద్యార్థుల వసతి గృహాలు సరిగా నడవటం లేదని గుర్తించారు. 'అధికార పార్టీకి చెందిన వారినే ఈ వసతి గృహాల నిర్వాహకులుగా నియమించటం జరుగుతోందని, నిజాయితీ సేవా భావంతో పనిచేసేవారిని మేనేజర్లుగా నియమించాలని, అప్పుడే ప్రభుత్వ పథకాలు విజయవంతం అవుతాయమన్నారు.

ఈశ్వరీబాయి తెలంగాణా ఉద్యమాన్ని బలపరిచి తెలంగాణా ప్రజాసమితి కార్యవర్గ సభ్యులుగా ఉన్నారు.

ఈశ్వరీబాయి గొప్ప వక్త. గొప్ప కార్యదక్షురాలు. సేవాతత్పరత, పేదలపాలిట కల్పవల్లి అని పలువురిచే అభినందనలు పొందారు.

ఈశ్వరీబాయి ఒక ఉద్యమం, ఒక శక్తి. ఒక చైతన్య జ్యోతి. నిరుపేదలు, షెడ్యూల్డు కులాల ప్రజల ఏకైక ప్రతినిధి. మహానాయకురాలు అని ప్రజలచే కీర్తించబడ్డారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో జె. ఈశ్వరీబాయి ప్రసంగాలు అనే పుస్తకంలో 29 ప్రసంగాలున్నాయి. ప్రసంగానికి ఆ ప్రసంగమే ప్రత్యేకమైంది. ఈ ప్రసంగాలు ఈ తరానికి కానుకగా అందిస్తున్నామని, ఇది శాసనసభ్యులకు స్ఫూర్తివంతంగా ఉంటుందని ఆశించారు. సీనియర్ జర్నలిస్టు ఉడయవర్లుగారు.

విశ్వమానవ శ్రేయస్సును కాంక్షించిన మానవతావాది ఈశ్వరీబాయి అనగల్గడం అక్షరసత్యం.

*(తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ప్రచురించిన* ***'తెలంగాణ తేజోమూర్తులు'*** *నుంచి)*

**-డా॥ ముక్తేవి భారతి**

# దక్కని సిక్కుల సాంస్కృతిక జీవితం

దక్కను పీఠభూమి ఎన్నో జాతులకు, సంస్కృతులకు పుట్టినిల్లు. ఎన్నో శతాబ్దాల తన ప్రయాణంలో ఎన్నెన్నో జాతులను ఇముడ్చుకున్నది. భిన్న ఆదివాసి జాతులకు ఆలవాలమైన ఈ భూమి ఆధునిక సంస్కృతులకు కూడా వేదికైంది. దక్కను ప్రాంతం గురించి చెప్పడమంటే అప్పటి హైదరాబాద్ స్టేట్ గురించి చెప్పడమే. అంతేకాకుండా తెలంగాణ తన చరిత్రను మరింత విస్తృతపర్చుకోవడం కూడా అవుతుంది. వివిధ ముస్లిం రాజుల పరిపాలన కాలంలో దక్కనులో ఎన్నో జాతులు వచ్చి స్థిరపడ్డాయి. ఇక్కడి సంస్కృతులతో ఆ జాతులు మమేకమై జీవనం కొనసాగిస్తున్నాయి. అట్లా 'నూటా తొంభై' సంవత్సరాలుగా తమ అస్థిత్వాన్ని కాపాడుకుంటూ, ఇక్కడి ప్రజలతో కలసి జీవిస్తున్న సిక్కుల సాంస్కృతిక జీవితం గురించి చెప్పుకోక తప్పదు.

భౌగోళికంగా నిజాం రాజ్యం చాలా పెద్దది. ఈ సంక్లిష్ట భూభాగాన్ని పరిపాలించడం కొంత ఇబ్బందితో కూడిన వ్యవహారమే. నిజాం తన పరిపాలన అస్తవ్యస్థంగా మారితే ఇతరుల పై ఆధారపడడం ప్రారంభించాడు. నాలగవ నిజాం నసీరుద్దౌలా (1829-1857) కాలంలో ప్రజలు శిస్తులు కట్టకపోవడం, శాంతి భద్రతల సమస్య ఏర్పడడం (పిండారులు, మరాఠాల దాడులు)తో ఆ లోటును పూడ్చడానికి పెద్ద ఎత్తున సైన్యం అవసరమైంది. నిజాం రాజ్యానికి సంబంధించిన అరబ్, నిగ్రో, సిద్ధి, రోహిల్లా, పఠాన్ సైన్యాలు పూర్తిగా విఫలమైనాయి. ఈ పరిణామాలతో తీవ్ర మనస్తాపానికి గురైన నిజాం తన ప్రధాని చందూలాల్ (1822-1843) (పంజాబ్ ప్రాంతానికి చెందిన ఖత్రి సామాజిక వర్గానికి చెందినవాడు) సూచన మేరకు పంజాబ్ రాజ్య పాలకుడైన మహారాజ రంజిత్ సింగ్ సహాయాన్ని అర్థిస్తాడు. మహారాజ రంజిత్ సింగ్ విస్తృతమైన తన రాజ్యాన్ని ఏ ఇబ్బందులు లేకుండా చాలా అర్థవంతంగా పరిపాలిస్తున్నాడు. కారణం సిక్కు రెజిమెంట్లు ఉండడం చేతనే. సిక్కులు చాలా బలవంతులు, దేశభక్తులు, నమ్మకంగా పనిచేస్తారనే విశ్వాసం నాడు నేడు జగమెరిగిన సత్యం. నిజాం రాజు మహారాజ రంజిత్ సింగ్‌ని కోరడంతో లాహోర్ నుండి సైన్యాన్ని పంపిస్తాడు. నిజాం రాజు దీనికి ప్రతిగా అమృత్‌సర్ గురుద్వారా సాహెబ్‌కు ఎంతో విలువైన బంగారు చాదర్‌ను సమర్పించుకుంటాడు. ఇది ఆపరేషన్ బ్లూ స్టార్‌లో చాలా వరకు కాలిపోయింది. సాంస్కృతిక ఐక్యత చిహ్నాలు ప్రజాస్వామ్య దేశమని చెప్పుకుంటున్న భారత్‌లో స్వార్థ ప్రయోజనాలకు బూడిద కావల్సిందేనా!



దక్కన్ ఫౌజ్

1832 సంవత్సరంలో సిక్కు రెజిమెంటు పదనాలుగు బెటాలియన్‌లుగా, అంటే సుమారు 1,400 మంది సైనికులు, నాలుగు నెలల సుదీర్ఘ ప్రయాణం తరువాత హైదరాబాద్ స్టేట్‌కు చేరారు. ఈ సైన్యాన్ని 'జామియత్-ఇ-లాహోరి' (Army of Lahore) అంటారు. వీరికి హైదరాబాద్ నగర శివార్లలో, ఇప్పటి కిషన్‌భాగ్‌లో విడిది ఏర్పాటు చేశారు. వారి పూర్వీకులు ఇక్కడి ప్రాంతానికి వచ్చారు కాబట్టి ఆ ప్రాంతమంటే సిక్కులకు నేటికి ఎనలేని మమకారం. ఆ ప్రాంతానికి వారు పెట్టుకున్న పేరు 'బరంబాల సిక్ ఛౌని' (Sikh Cantonment). నేటికి ఆ స్థలాన్ని వారు వారి ఉమ్మడి ఆస్థిగా పరగణిస్తారు. శిథిలావస్థలోనున్న గురుద్వారా అప్పటి ఆనవాళ్ళను చెప్పకనే చెపుతున్నది. తరువాత ఉప్పుగూడలో కూడ వసతి ఏర్పాటు చేశారు. దానిని కూడ వారు ఉప్పుగూడ సిక్ ఛౌని అని అంటారు.

నిజాం ప్రభుత్వం హైదరాబాద్ స్టేట్ లోని అన్ని జిల్లాల (16)కు సిక్కు సైనికులను పంపారు. ఈ సైనాన్ని "బేఖాయిదా ఫౌజ్" అంటారు. ఈ సైన్యంలో రిసల్‌దార్, సిలేదార్, జమేదార్, కానిస్టేబుల్ అనే వర్గీకరణ ప్రధానంగా కనపడుతుంది. వీరు గ్రామాలు, పట్టణాలు తిరిగి శిస్తు వసూలు చేయడమే కాక శాంతి భద్రతల సమస్యను కూడ చక్కదిద్దేవారు. నిజాం సిక్కు సైనికులకు జాగిర్దార్లను కేటాయించాడు. కాని వారు తిరస్కరించారు. ఏ జాగీర్‌ను తీసుకోలేదు. మీర్ ఉస్మాన్ ఆలీ ఖాన్ నిర్మల్ జాగిర్‌దార్‌ను రాసిస్తే, ఆ ఫర్మానను తుపాకీ గొట్టంలో పెట్టి కాల్చేశారు. 'మేము నిన్ను బతికియ్యడానికి వచ్చాము మాకెందుకు నీ ఆస్తి' అని. నిజమే... నమ్మిన పని కోసం ప్రాణాలను సైతం లెక్క చేయని సిక్కు సైన్యం కదా...! వీరికి మహారాజ రంజిత్ సింగ్ ఖజాన నుండే జీతభత్యాలు అందేవి. అనుకున్నట్లుగానే హైదరాబాద్ స్టేట్ శాంతిభద్రతల సమస్య తీరింది. భారీగా వసూలైన శిస్తులతో ఖజానా నిండింది.

అట్లా విజయవంతంగా విధులు నిర్వహిస్తున్న సిక్కులు, తిరిగి

తమ రాజ్యానికి వెళ్లే సందర్భంలో మహారాజా రంజిత్ సింగ్ రాజ్యం పతనమై, బ్రిటీషు సైన్యం హస్తగతమవడంతో కలత చెందారు. బ్రిటీష్ రాజ్యంలో బానిసలుగా బతికే కంటే హైదరాబాద్ స్టేట్‌లోనే ఉండడం మేలనుకున్నరు. నిజాం రాజు కూడా 'మీ సేవలు ఈ రాజ్యానికి అవసరం. భారీ వేతనాలు ఏర్పాటు చేస్తం. హైదరాబాద్ స్టేట్‌లోనే ఉండమని" అభ్యర్థిస్తాడు. దక్కను ప్రాంతంలో స్థిరపడాలనుకున్న సిక్కు సైనికులు ఇక్కడి స్థానికులను దళితులను, నిమ్న వర్గాలను ముఖ్యంగా మహారాష్ట్రియన్‌లను వివాహం చేసుకున్నారు. సిక్కు ధర్మం ప్రకారం అమృతం తాగిపించి సిక్కు అయిన తరువాత, వారి ధర్మ పద్ధతిలోనే వివాహాలు చేసుకున్నారు. వారికి కల్గిన సంతానమే నేడు "దక్కని సిక్కు"లుగా పిలువబడుతున్నారు. ఇక్కడనే స్థిరపడ్డారు కావున పంజాబ్ ప్రాంతంతో వీరికి సంబంధం పూర్తిగా తెగిపోయింది. అప్పటి నిజాం సర్కారు వీరికి అన్ని వసతులు కల్పించింది. మగపిల్లవాడు సిక్కు మతంలో పుడితే ఆ రోజు నుండే అతను "నిజామ్ ప్రభుత్వ ఉద్యోగి"గా పరిగణించేవారు. సిక్కు సైన్యం రాక మునుపే గురు గోవింద్



దక్కన్ సిక్కు గెట్ టు గెదర్

సింగ్ (1708) సుమారు 300 మంది హజూరి సిక్కు అనుచరులతో నాందేడ్‌ను కేంద్రంగా చేసుకొని పనిచేయడం జర్గింది. వీరిలో చాలా మంది పంజాబ్‌కు వెళ్లిపోగా, మిగిలినవారు గురు గోవింద్ సింగ్‌తో ఉండి పోతారు. అనంతరం వీరే ఈ ప్రాంతంలో సిక్కు మత రక్షణ కోసం దక్కన్ ప్రాంతమైన నాందేడ్‌లో స్థిరపడ్డారు. గురుగోవింద్ సింగ్ దక్కను ప్రాంతాన్నే ఎంచుకోవడం చారిత్రక పరిణామం. గురు గోవింద్ సింగ్ చివరి శ్వాస ఇక్కడనే వదలడం, గురు గ్రంథ్ సాహెబ్ పవిత్ర గ్రంథాన్ని గురువుగా ఆయన పేర్కోనడంతో 'సచ్‌ఖండ్ హజూరి సాహెబ్ గురుద్వారా' నాందేడ్ సిక్కుల ఐదు పవిత్ర తక్త్‌లలో ఒకటిగా మారడం ఇక్కడి ప్రాంత వైశిష్ట్యాన్ని తెలుపుతున్నది. కావున హైదరాబాద్ స్టేట్‌కు వచ్చిన సిక్కు సైన్యం ఇక్కడనే స్థిరపడడానికి ఇది కూడ ఒక ప్రధాన కారణం. సిక్కులకు దక్కనుతో అనుబంధం మూడువందల యేళ్ల పాతదే కాదు. అయిదు వందల యేళ్ల క్రితం గురు నానక్ తన సుదీర్ఘ యాత్రలో దక్షిణా పథం వైపు పయనిస్తూ దక్కన్‌లో వివిధ ప్రాంతాలలో విశ్రాంతి తీసుకున్నాడు. గోలకొండ ప్రాంతాన్ని సందర్శించాడు. గురునానక్ బీదర్‌లో పయనిస్తూ (ఏప్రిల్ 1512), ఒకానొక సందర్భంలో, కాలితో బండరాయిని పెకిలించగా, నీటి ఊట ఎగజిమ్మి యేరులైంది. ఇక్కడి ప్రజల దాహార్తిని తీర్చాడు. ఐదువందల యేళ్ళ నుండి నిర్విరామంగా ఆ ఊట చెలిమె పారుతూనే ఉంది. గురు నానక్ అడుగిడిన నేలైన బీదర్ (నానక్ జీర బీదర్) సిక్కుల పవిత్ర స్థలంగా మారింది. సజ్జన్ సింగ్, శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ, సభ్యులు దక్కన్ ప్రాంతంతో సిక్కులకు ఎంత అనుబంధం ఉన్నదో వివరించాడు. "దక్షిణా పథ మహా పాదయాత్రలో గురునానక్ ఎక్కడెక్కడ విశ్రాంతి తీసుకున్నాడో ఆ ప్రాంతాలలో గురునానక్ పెద్ద కుమారుడైన శ్రీ చంద్ అనుచరులు 'ఉదాసి మఠం'లను స్థాపించారు. హైదరాబాద్, పాతబస్తీలోని హుస్సేని ఆలం ఉదాసిన్ మఠం చాలా పురాతనమైంది. 1822లో చందులాల్ నిర్మల్ కేంద్రంలో ఉదాసి మఠాన్ని నిర్మించాడు". ఈ కారణంగానే దక్కన్ ప్రాంతమంటే సిక్కులకు అభిమానం ఏర్పడింది. ఉదాసి పంథ్ సంప్రదాయమనగా వివాహం చేసుకొనకుండా ఆశ్రమ విరాగులుగా బతికేవారు. సిక్కు మతానికి వీరికి సంబంధం లేదు.

గురుగోవింద్ సింగ్ కాలంలోనే సిక్కు ధర్మం పూర్తి రూపం తీసుకున్నది. ప్రతి యువకుడు సైనికుడిగా మారాడు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో దక్కనీ సిక్కులున్నారు. వరంగల్, కరీంనగర్‌లో ఎక్కువ కనిపిస్తారు. ఇక్కడి కంటే కూడ రాజధాని నగరమైన హైదరాబాద్‌లో చాలా వరకు సిక్కు కుటుంబాలు స్థిరపడ్డాయి. గౌలిగూడ, కిషన్ భాగ్, ఉప్పుగూడ, అమీర్ పేట, రహ్మత్ నగర్ మొదలగు ప్రాంతాలలో వీరి జనాభా అధికం. వీరి వివాహ సంబంధాలు దక్కన్ ప్రాంతమంతటా విస్తరించాయి. వీరు అసలైన తెలంగాణ ప్రాంతవాసులుగా కనిపిస్తారు. వీరు హిందీని మాతృభాషగా ఎంచుకోవడం సహజంగా జరిగిన పరిణామం. పంజాబీ భాష వారి నుండి దూరమైంది. అలాగే తెలంగాణ పట్టణాలలో అచ్చమైన తెలంగాణ భాష ఒక్క దక్కనీ సిక్కులు మాత్రమే మాట్లాడుతున్నారు. వీరి తెలంగాణ భాష సొబగు వినసొంపుగా ఉంటుంది. అంతరిస్తున్న తెలంగాణ భాషకు జీవం అద్దినట్లుగా ఉంటుంది.

ఇక్కడ ప్రధానంగా చెప్పుకునే విషయమేమిటంటే దక్కని సిక్కులకు ఇంటి పేర్లుగాని, గోత్రాలుగాని ఉండవు. తమ పేరు ముందు 'సర్దార్'అని, అదే మహిళలయితే 'సర్దార్ని'గా పిలుచుకుంటారు. అదే పంజాబ్‌లో గోత్రాలు, ఇంటి పేర్లు సహజం. సిక్కు మత ధర్మం ప్రకారం ఇవి ఏవి (బ్రాహ్మణిజం ఏర్పర్చిన రుగ్మతలు) ఉండకూడదు. దక్కనులో ఇవేమి లేకుండా నిజమైన సిక్కులుగా మనుగడ సాగిస్తున్నారు. ఇది దక్కను సిక్కులు సాధించిన పరిణతిగా చెప్పుకోవచ్చు. కొందరు తమను దక్కనీ సిక్కులని కాకుండా సిక్కుగానే గుర్తించాలంటారు. నానక్ సింగ్ నిస్తర్, ఉర్దు కవి అభిప్రాయం ప్రకారం దక్షిణాపథానికి దక్కన్ ప్రాంతమని పేరు. భౌగోళిక విభజన కోసం దక్కనీ సిక్కులుగా వ్యవహరిస్తాం. ఆహార్యంలో వీరు స్థానికులను పోలి ఉంటారు. కాని పంజాబ్‌లోని సిక్కుల కంటే కూడా వారి మతాచారాలను ఖచ్చితంగా పాటిస్తారు. గురు గోవింద్ సింగ్ చెప్పిన ఐదు 'పంజ్ కాకర్' కేశ్ (కేశాలు), కరా (కడెం), కంగ (దువ్వెన),

కచ్ఛ (అంగవస్త్రం), కిర్‌పాణ్ (కత్తి)లు తప్పనిసరిగా ధరిస్తారు. తమ శరీరం నుండి వాటిని విడదీయరు. సింహానికి ప్రతిరూపంగా ఉన్న గడ్డం, మీసాలను అపురూపంగా పెంచుకుంటారు. అసలుకే తీయరు. వీరు పంజాబీ సంస్కృతులను ప్రతిబింబిస్తూ, స్థానిక ఆచారాలను కూడ కొనసాగిస్తున్నారు. దసరా, దీపావళి, హెూళి, ఉగాది మొదలగు పండుగలను జరుపుకుంటారు. పంజాబ్‌లోని సిక్కులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా చాలా అభివృద్ధి చెందారు. పాశ్చాత్యీకరణ ప్రభావం కారణంగా గడ్డాలు, మీసాలు తీసేస్తున్నారు. పంజాబ్ సిక్కు దక్కనీ సిక్కుల మధ్య విభజన రేఖ స్పష్టంగా కనపడుతుంది. ఆధునిక కాలంలో, దక్కను ప్రాంతంలో స్థిరపడ్డ పంజాబ్ ప్రాంత సిక్కులకు దక్కనీ సిక్కులకు మధ్య సంబంధ బాంధవ్యాలు లేవు. పంజాబ్ ప్రాంత సిక్కులు ఆధిపత్య భావజాలాన్ని కల్గి ఉన్నారు. ఆర్థికంగా బలంగా ఉన్న పంజాబ్ ప్రాంత సిక్కులు వివిధ వ్యాపారాల్లో రాణిస్తున్నారు. దక్కన్‌లోని చాలావరకు దక్కనీ సిక్కు కుటుంబాలు పేదరికంలోనే కొట్టుమిట్టాడుతున్నాయి. నిజాం రాజ్యం అంతరించిన తరువాత సిక్కుల ప్రాధాన్యత తగ్గింది. విద్య, ఉద్యోగాలలో వీరికి కల్పించబడిన సదుపాయాలన్నీ అంతర్ధానమైనాయి. వీరు మైనార్టీ కావడంచేత వీరికి ఏ సదుపాయాలు అందడంలేదు. నేటికి వీరు తమ శ్రమ శక్తిని నమ్ముకొని జీవిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో, ఉన్నత చదువులలో వీరు అసలే కనిపించరు. చేయడానికి పనులు లేక కొందరు సిక్కులు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల స్థలాలకు కాపలాదారులుగా, వడ్డీ వ్యాపారస్తుల కింద వడ్డీ వసూలు చేసే వ్యక్తులుగా వీరిని ఉపయోగించుకుంటున్నారు. సహజంగా సమాజంలో సర్దార్జీలంటే భయం కారణంగా. ఈ అపోహ ఇంకా కొనసాగుతున్నది. మైనార్టీల విషయంలో మెజార్టీ ప్రజలు చాలా సందేహాలు పెట్టుకుంటారు. కాని ఆ సందేహాలు అపోహలు మాత్రమే. హైదరాబాద్ నగరంలో చిన్న చిన్న ఒకటి రెండు గదులలోనే వీరు జీవిస్తున్నారు. నిజాం ఇచ్చిన జాగిర్దార్లను తీసుకోకపోవడంతో వీరికి ప్రత్యేకంగా స్థలాలు లేవు. వారి పూర్వీకుల స్థలమైన సిక్ చౌనిలో కట్టుకున్న ఇండ్లకు నేటికి ప్రభుత్వం పట్టాలు ఇవ్వడం లేదు. పంజాబ్ నుండి వచ్చిన సిక్కులు దాబాలు, మద్యం దుఖానాలు పెడుతున్నారు. కాని దక్కని సిక్కులు వారి మత విశ్వాసాల ప్రకారం మద్యం, ఇతర మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉంటారు.



*గురుగోవింద్ సింగ్*



*గురు నానక్*

ఇక్కడి ప్రజలతో మమేకమై ఒక సాంస్కృతిక వారధిని నిర్మించిన దక్కనీ సిక్కు మహనీయులు ఈ ప్రాంతంలో చాలా ఉన్నారు. చరిత్రలో ఒక కవికి గుడి కట్టి ఆరాధించిన సందర్భాలు చాలా అరుదు. కాని రామసింహ ఆ గౌరవాన్ని పొందాడు. కవిగా విస్తృత ప్రజల మన్నలను పొందాడు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని చిన్న పద్యాలతో ప్రజలను మేలుకొల్పాడు. ఇటీవల ప్రముఖ రచయిత కె.వి.నరేందర్ రామసింహ కవి గురించి వివరణాత్మక వ్యాసాలు రాశాడు. విస్మృతికి గురైన కవిని యాది చేసుకునే అవకాశం కల్గింది.

పల్లె జనపదాలలో దాగిన చరిత్రను డాక్యుమెంటేషన్ చేస్తే విలువైన సాహిత్యం బయటకు వస్తుంది. తెలియని వీరుల సాహస గాథలు బాహ్య ప్రపంచానికి తెలుస్తుంది. అట్లా విస్మరణకు గురైన సాహస వీరుడు, పందొమ్మిదవ శతాబ్దపు రాబిన్ హుడ్‌గా పల్లె ప్రజల మన్నలను పొందాడు. అతడే నారాయణ సింగ్ మోర్తాడ్. ఈయన అసలు పేరు నారాయణ సింగ్ పహార్. నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ ఈయన కార్యక్షేత్రం. సంపన్నుల నుండి దోచిన సొమ్మును పేదలకు పంచిపెట్టడం కర్తవ్యంగా భావించాడు. చివరకు నిజాం రాజు ఆగ్రహానికి గురైండు. పలుమార్లు నిజాం సైన్యంతో పోరాడి విజయం సాధించిన నారాయణ సింగ్‌ను విషప్రయోగం చేసి చంపారు. జనపదంలో నిక్షిప్తమైన ఈ సాహస వీరుడిని గురించి నిజామాబాద్ ప్రాంత ప్రజలు కథలుగా పాడుకుంటారు.

దక్కనీ సిక్కులు తమ పూర్వీకులు 'సిక్కు సైన్యం' అని ఎంతో గర్వపడతారు. వారి ధైర్య సాహసాలు, నీతి నిజాయితీ గురించి ఇప్పటికి కథలుగా చెప్పుకుంటారు. విచారణలో భాగంగా, సిక్కు సైనికుడు ఒక కుటుంబాన్ని సందర్శించి వెళ్తే, 'ఆ కుటుంబ సభ్యులు ఏ తప్పు చేశారో అందుకే సిక్కు వచ్చి వెళ్లాడు' అనే చర్చ ఊరంతా సాగేది. నిజాయితీగా విధులు నిర్వహించే సిక్కు సైనికులు, రిసాల్‌దార్లు అనుచితంగా ప్రవర్తించే నిజాం అధికారులను గౌరవించరు. ఆశా సింగ్ అనే సైనికుడు కొన్ని నెలలుగా జీతాలు ఇవ్వకుండా అలక్ష్యం చేసిన నిజాం రాజు వైఖరికి వ్యతిరేకంగా హైదరాబాద్ స్టేట్ మిలట్రీపై తిరుగుబాటు చేశాడు. కిషన్ భాగ్‌లో ఈయన జ్ఞాపకార్థం 'ఆశా సింగ్ భాగ్ షహీదన్ గురుద్వారా'ను నిర్మించారు.

అలాగే హైదరాబాద్, గౌలీగూడ నుండి ఎదిగిన సాహితీ దిగ్గజం



గురుద్వార నానక్ జీర సాహిబ్- బీదర్



గురుద్వార హజూర్ సాహిబ్- నాందేడ్

నానక్ సింగ్ నిస్తర్ పంజాబీ, ఉర్దూ సాహిత్య రంగంలో విశేష కృషి చేస్తున్నాడు. వీరు మంచి ఉపాన్యాసకులు. దక్కనీ సిక్కుల చరిత్ర, సంస్కృతిని పరిరక్షించడమే కాకుండా, హైదరాబాద్ నగర ప్రాచీన కట్టడాలను కాపాడాలని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తున్న శిరోమణి గురుద్వారా ప్రపంధక్ కమిటీ, అమృత్‌సర్ సభ్యులు సజ్జన్ సింగ్ గొప్ప పరిశోధకులు. వీరు తెలంగాణా ప్రాంతం నుండి ఎదిగిన ఆణిముత్యాలు.

దక్కనులో ఈ సిక్కులే కాకుండా గురుగోవింద్‌కు సహాయంగా ఒక ప్రత్యేక తెగ వచ్చింది. వారే "సిక్‌లీగర్"లు. వీరు గురుగోవింద్ సైన్యానికి కత్తులు, కటార్లు తయారుచేసి ఇచ్చేవారు. గురుగోవింద్ సింగ్, ఆయన సైన్యం ఎక్కడెక్కడ తిరిగితే వీరు ఆయన వెంబడి తిరిగేవారు. సిఖల్‌గర్ అనగా పర్షియన్ భాషలో 'ఇనుము'. వీరు ఎక్కువగా ఇనుముతో పనిచేస్తారు. వీరి పుటుక రాజస్థాని. వీరి మాతృభాష సికల్‌గరి. వీరు సంచార గిరిజన జాతికి చెందినవారు. గురుగోవింద్‌సింగ్‌తో వీరికి చాలా సాన్నిహిత్యముంది. వీరు సిక్కు మతానికి సంబంధించిన ఆచార వ్యవహారాలను ఖచ్చితంగా పాటిస్తారు. గురుగోవింద్‌సింగ్ చనిపోయిన తరువాత వీరు దక్కనులోనే స్థిరపడ్డారు. వీరు సంచార జాతి కావున ఒక దెగ్గర ఉండరు. దక్కను ప్రాంతమంతా తిరిగేవారు. యుద్ధ పరికరాలు తయారుచేసే వీరి వృత్తి పూర్తిగా మారిపోయింది. వీరు వంటింటికి కావలసిన సమస్త వస్తువులను తయారు చేస్తారు. తాపెంకలు, గంటెలు, జల్లెడ, కడాయి, జాలి గంజులు, చిట్టాగలు, పొయ్యిలు మొదలగు వస్తువులు తయారుచేస్తారు. ఈ ఎలక్ట్రానిక్ యుగంలో వీరి వృత్తి నడవడం చాలా కష్టమే. వీరి రెండు మూడు తరాలు విద్యకు నోచుకోలేదు. ఇప్పుడిప్పుడే వారి పిల్లలను బడికి పంపుతున్నారు. స్థిరంగా ఒకే ప్రాంతంలో బతకడానికి ప్రయత్నిస్తున్నారు. వీరికి నేటికి పక్కా ఇండ్లు లేవు. రోడ్డు పక్కన్నే జీవిస్తున్నారు. అప్పటి రాష్ట్ర గవర్నర్‌గా సుర్జీత్ సింగ్ బర్నాల ఉన్నపుడు పక్కా ఇండ్లు కట్టించే ప్రయత్నం చేశారు. కొందరికే లబ్ధి చేకూరింది. మిగతా వారు దారుణ పరిస్థితులలో జీవిస్తున్నారు. ప్రతి జిల్లాలో వీరు కనిపిస్తారు. హైదరాబాద్‌లో మాత్రం కొన్ని వందల కుటుంబాలు జీవిస్తున్నాయి. బాలానగర్, సుభాష్‌నగర్, కొత్తపేట, శంషాబాద్, రోడామిస్త్రి కాలనీ, ఎల్లమ్మబండ ప్రాంతాలలో ఎక్కువగా వీరు కనిపిస్తారు. ముఖ్యమైన సెంటర్లలో మెయిన్ రోడ్డు పక్కననే ఇనుముతో కుస్తీపడుతూ కనిపిస్తారు. వేసుకుంటే 'డేరా లేకుంటే ఆరుబయటనే నివసించే సిక్‌లీగర్‌లు కడు పేదరికంలో బతుకుతున్నారు.

అలాగే దక్కనులో బంజారలకు గురుగోవింద్ సింగ్‌తోనున్న అనుబంధం కారణంగా, బంజారాలు చాలా మంది సిక్కు మతంలోకి పోయారు. దక్కను ప్రాంతంలో గురుద్వారాలలో ఆధ్యాత్మిక కార్యక్రమాల కోసం పాటలు పాడడానికి ప్రత్యేకంగా 'రాగీసింగ్'లను నియమించుకుంటారు. ఈ రాగీసింగ్‌లు బంజార కమ్యూనిటికి చెందినవారు. మహారాష్ట్రలోని నాందేడ్, కర్ణాటకలోని బీదర్ ప్రాంతాలలోని

చాలా జంజారా కుటుంబాలు సిక్కు మతాన్ని స్వీకరించారు. ఆకలితో అలమటించిన వారికి అన్నపూర్ణగా గురుద్వారాలు ఆదుకున్నాయి.

19వ శతాబ్దపు శాంతి సైన్యం (peace corps of 19th century)గా దక్కన్‌లో అడుగిడిన సిక్కు సైన్యం, ఈ ప్రాంత ఔన్నత్యం కోసం పాటుపడింది. తెలంగాణలో మూడు, నాలుగు తరాలుగా సిక్కులు జీవిస్తున్నారు. ఒకరిపై ఆధిపత్యంగాని, జులుంగాని చేసిన దాఖలాలు లేవు. సిక్కులు ముస్లింలతో సోదరభావంతో మెలుగుతున్నారు. దక్కనుతో అందులో తెలంగాణతో ఇతర మతాల, జాతుల అనుబంధం చాలా గొప్పది. ఇక్కడి జాతులు వారితో మింగిలి కాగల్గాయి. ఆర్తి, ప్రేమ, కరుణ దక్కన్ నేల గుణాలు కావచ్చు. ఈ నేల శుష్క వాతావరణం మనిషిని తడారిపోనివ్వడం లేదు.

–బి. వేణుగోపాల్ రెడ్డి

m : 9908171441

e : venugopal.socio@gmail.com

# పిట్టలోళ్ల పిట్ట గోస

## 'పార్థీవాడ' ఆపైన "గాజిబండ"

ఉత్తర హిందూస్థానంలో వీరిని "పార్థీ"లు అంటారు. తెలుగులో పిట్టలోళ్ళు. పిట్టలను, ఉడతలను, ఉడుములను పట్టే సంచార జీవులు. తాము ఏకలవ్యుడి వారసులమని ఘనంగా గర్వంగా చెప్పుకుంటారు. అంతేగాక లంబాడీల మాదిరిగ తాము కూడ రాణా ప్రతాప్ వంశానికి చెందిన వారమని అక్బర్‌తో జరిగిన యుద్ధంలో ఆయన ఓడిన తర్వాత ప్రాణరక్షణ కోసం వలస వెళ్ళి దేశదిమ్మరులమైనామని చెపుతారు.

వీరి ముఖ కవళికలు, రూపురేఖలన్నీ రాజస్థానీయులతో పోలి ఉంటాయి. కొలిమిలో బాగా కాలిన రాగి రంగు ముఖాలు, తేనె రంగు కండ్లు వీరి ప్రత్యేకత. మొగవారికి మెలి తిప్పిన మీసాలు, తలపై రంగుల పగిడీలు ఉంటాయి. లంబాడాలు తెలివైన వారు. గాడిదలు, గుర్రాలపై ఉప్పు, ఆహార ధాన్యాల వర్తక వ్యాపారాలు చేసి, పశు పోషణ గావించి సమాజంలో ఒక ప్రత్యేకతను సంపాదించారు. ఈ పార్థీలు మాత్రం అడవుల్ని నమ్ముకుని వేటాడమే వృత్తిగా, సంచార జాతిగా జీవించారు. వీరి భాష ప్రత్యేకంగా ఉంటుంది గాని లిపి మాత్రం లేదు.

నైజాము కాలంలో వీరు హైద్రాబాద్ రాజ్యానికి వలస వచ్చారు. అయితే వీరిని నగరంలోకి రానీయకుండా నగరం దర్వాజాలకు అవతలనే ఆపేసారు. ఆ రోజులలో నగరం చుట్టూ పెద్ద కోట గోడ ఉండేది. ఉర్దూలో దాన్ని సఫీల్ అంటారు. ఆ గోడకు 13 దర్వాజాలు, 13 కిటికీలు ఉండేవి. అవన్నీ కూలిపోయి ఇపుడు రెండు దర్వాజాలు మాత్రమే మిగిలాయి. ఒకటి పురానా పూల్ దర్వాజా, మరొకటి డబీర్ పురా దర్వాజా. సూర్యోదయంతో ఆ దర్వాజాలు తెరిచి అస్తమయానికి మళ్లీ మూసేసేవారు. సంచార జాతుల వారందరు నేరస్తులని బ్రిటిష్ వారు చట్టాలు చేయటం వలన నైజాం సర్కారు కూడా అదే నమ్మి వారిని నగరం వెలుపల నిర్బంధించారు. నగర కోత్వాల్ వారి మీద "ఖడీ నిగరానీ" పెట్టాడు.

కొన్ని నెలలు గడిచాక ఒక పథకాన్ని అమలు చేసారు. తమలోని ఒక అందమైన కన్యను ఆ దర్వాజా దగ్గర కాపలా ఉండే అధికారికి అలవాటు చేసారు. ఆ అధికారి ఆమె అందానికి "పానీ పానీ" ఐపోయి (కరిగిపోయి) వారి నగర ప్రవేశం కోసం నైజాం నవాబు అనుమతి సంపాదించాడు.



అబుల్ హసన్ తానీషా
(కుతుబ్ షాహీల ఆఖరి నవాబు)

ఫలక్‌నుమా గుట్ట వెనుక ఉన్న జల్‌పల్లి గ్రామాన్ని నిజాం వారికి దత్తత ఇచ్చాడు. ఆ గ్రామం వారి మొదటి నివాసం. ఆ తర్వాత నెమ్మదిగా నగరంలోని అలియాబాద్, షక్కర్ గంజ్, గాజీ బండ, పురానాపూల్ ప్రాంతాలకు వ్యాపించారు. కొండ జాతి ప్రజలు కావున మాతృస్వామిక సంఘం ఆచారాల ప్రకారం ఆ అందమైన కన్యనే తమ వంశానికి మూలమని భావించి ఆమె మరణించగానే జల్‌పల్లి గ్రామంలోనే సమాధి చేసారు. అట్ల ఆమె అమ్మలగన్న అమ్మ మూలపుటమ్మగా అవతరించింది. పార్థీలు ఈ రోజుకు కూడా తమ వాళ్లు నగరంలో ఏ మూలలో చనిపోయినా ఆ జల్‌పల్లి గ్రామంలోనే ఖననం చేస్తారు. ఆ కన్యను గ్రామ దేవతగా కొలుస్తూ ప్రతి సంవత్సరం హోలీ, కాముని పున్నమ పండుగ అయిన మూడోనాడు ఆ గ్రామంలో పెద్ద జాతర చేస్తారు. వారం రోజులపాటు ఆ జాతర ఘనంగా కొనసాగు తుంది. కల్లు, సారా ఏరులై పారుతాయి. తెగిన యాటల తలలతో, కారిన రక్తంతో దేవతకు అభిషేకం చేస్తారు. స్త్రీలకు అమ్మవారు పూనుతుంది. జోస్యాలు, వరాలు, దీవెనలతో పాటు పూటుగా త్రాగిన స్త్రీ పురుషుల కొట్లాటలతో జాతర ఘనంగా ముగుస్తుంది.

వీరి ప్రధాన వృత్తి పూలు, పండ్లు, కూరగాయల్ని తోపుడు బండ్లలో పెట్టి అమ్ముకోవడం. పురుషులతో పాటు స్త్రీలు కూడా సమానంగా కష్టంచేసి డబ్బులు సంపాదిస్తారు. వీరి స్త్రీలకు స్వాతంత్ర్యం ఎక్కువ. తమలో తాము గాని, పరాయివారితోగాని తన్నులాటలు, కొట్లాటలు వస్తే పురుషుల కన్నా స్త్రీలే శివంగులుగా మారుతారు. ప్రస్తుతం చిక్కడపల్లి కూరగాయల మార్కెట్టులో వీరిని చూడవచ్చు. వీరితో కొసరి కొసరి బేరం చేయటానికి చాలామంది భయపడతారు.

1989లో ఒకానొక కాళరాత్రి షక్కర్ గంజ్‌లోని పార్థీవాడపై దాడి జరిగాక, గృహ దహనాలు జరిగినాక పిట్టలోళ్ళందరూ దిక్కులేని పక్షుల్లా పుట్టకొకరు, చెట్టుకొకరుగా చెదిరిపోయారు.

ఈ పార్థీవాడను దాటి సీదా ప్రయాణిస్తే గాజీబండ వస్తుంది. ఇక్కడ "షారాజు ఖత్తాల్" దర్గా చక్కటి చమన్ మధ్యలో ఉంది. ఆఖరి కుతుబ్ షాహీ నవాబు "అబుల్ హసన్ తానాషా" జీవితం ఈ దర్గాతో ముడిపడి ఉంది. ఈ కహానీ కూడా తెలుసుకుందాం.

ఆరవ కుతుబ్ షా హీ నవాబు రాజ్యం ఏలుతున్నప్పుడు ఆయన మూడవ కూతురి వివాహం పెళ్లిపీటల మీదనే తప్పి పోయింది.

నవాబు చింతాక్రాంతుడైనాడు. మౌల్వీలందరూ సమీప రక్త బంధువైన అబుల్ హసన్ పేరును సూచించారు. నవాబు గారి బేగం సాహెబా కూడా అనుకున్న సమయానికి బేటీ నిఖా జరగాలన్న ఆదుర్దాతో అబుల్ హసన్‌ను అల్లుడిగా ఒప్పుకుంది.

**ఇంతకీ ఎవరీ అబుల్ హసన్?**

ఇతను కౌమార ప్రాయంలోనే సిద్ధార్థుడిలా అన్నింటినీ పరిత్యజించి గాజీబండలోని "షారాజు ఖత్తాల్" "బార్గా"కు వెళ్లిపోయి అతని చరణ సన్నిధిలో ఒక ఫకీర్‌గా జీవిస్తున్నాడు. బార్గా అంటే ఇస్లాం మత గురువులు నివసించే ఆశ్రమం, దర్గా అంటే వారు చనిపోయిన తర్వాత నిర్మించిన సమాధి. ఆ వలీకి (బోధ గురువు) షాగిర్ద్‌గా (ప్రియశిష్యుడు) మారినాడు. అబుల్ హసన్ గంటల తరబడే కాదు రోజుల తరబడి తను సృష్టించుకున్న మనోవల్మీకపు ఏకాంత ధ్యానంలోని నిశ్శబ్దంలో మునిగి తేలుతుండేవాడు. దానిని గమనించిన గురువు సంతసించి అతనికి "తానాషా" అన్న బిరుదును ప్రసాదించాడు. తానాషా అంటే బాలయోగి అని అర్థం. అట్లా పన్నెండు సంవత్సరాలు గడిచాక ఒకరోజు ఆ గురువు తన శిష్యుడిని పిలిచి ఈ రోజు నీ చేతులకు మెహందీ పెట్టుతానని స్నానం చేసి సిద్ధంకమ్మని ఆదేశించాడు. తానాషా ఆశ్చర్యపోయి పెళ్లికొడుకు పెట్టుకోవాల్సిన మెహందీ తనకెందుకని ప్రశ్నించాడు. నీకు కాబోయే భార్యకు గోల్కొండ కోటలో మెహందీ పెడుతున్నారు. నీవు కూడా పెళ్లి కొడుకుగా మెహందీ పెట్టుకుని సిద్ధం కమ్మని వలీ ఆజ్ఞాపించాడు. ఇంతలోనే ఆశ్రమంలోకి పెళ్లి పల్లకీతో "బారాత్" వచ్చేసింది. అట్లా అబుల్ హసన్ తానీషా గోల్కొండ రాజ్యానికి 1672లో అల్లుడైనాడు. ఒక సన్యాసి సంసారిగా మారిన కథ అది.

> ***తానాషా ఖైదులో కవిత్వం అల్లుకుంటూ, చేతిలో తస్బీహాని (జపమాల) తిప్పుకుంటూ నిరంతర అల్లా చింతనలో ఉంటూ 15 సంవత్సరాలు జీవించి చివరికి తన 75వ ఏట 1703లో అల్లాకు ప్రియతముడైనాడు.***

ఆ కాలంనాటి "మహానామా" "గుల్జారే ఆసఫియా" అన్న గ్రంథాలలో ఈ పెళ్లి సంగతులన్నీ ఉన్నాయి. అబుల్ హసన్ అదృష్టం అంతటితో ఆగలేదు. నాటకీయ పరిణామాల మధ్య చివరికి గోల్కొండ సామ్రాజ్యానికి ఏడవ నవాబు కూడా ఐనాడు. మహామంత్రి మాదన్న, పేష్కారు అక్కన్నల సహాయ, సహకారాలతో 15 సం॥లు నిరంధిగా రాజ్యమేలాడు. చరిత్ర రథచక్రాలు వడివడిగా ముందుకు సాగి 1687లో ఔరంగజేబు నిరంతర దండయాత్రల వలన గోల్కొండ రాజ్యలక్ష్మి మొగల్ చక్రవర్తుల వశమయ్యింది.

"తామరాకు మీద నీటిబొట్టు"లా జీవించే తానాషాకు ఆ అపజయం ఎటువంటి బాధ కల్గించలేదు. ఒక దుర్దిన ఉదయాన రోహిల్లాఖాన్ నేతృత్వంలో మొగల్ సైనికులు నవాబును బంధించటానికి గోల్కొండ కోట లోపలికి ప్రవేశించాయి. వార్త తెలిసిన నవాబు రాణీ వాసానికి వెళ్లి అందరికి వీడ్కోలు చెప్పి వారి అల్విదాలు, ఆఖ్రీ సలాములు స్వీకరించినాడు. ఆ తర్వాత సర్వాంగ భూషితుడై రత్నఖచిత సింహాసనంలో ఆసీనుడై శత్రు సైనికులను తన దర్బారులోకి అనుమతించాడు. రోహిల్లాఖాన్ తన బృందంతో ప్రవేశించి వినయంగా క్రిందికి తలవంచి మూడుసార్లు సాంప్రదాయికంగా సలాములు సమర్పించాడు. ఇంతలో ఒక సేవకుడు వచ్చి "నాష్తా కోసం దస్తర్ ఖానా" సిద్ధంగా ఉందని ప్రభువుకు విన్నవించాడు. నవాబు శత్రు సైనికులను తన అతిథులుగా నాష్తాకు ఆహ్వానించాడు. ఆందోళనకరమైన పరిస్థితిలో కూడా ఏ మాత్రం కలవరానికి గురికాని తానాషా స్థితప్రజ్ఞతకు ఆసైనికులు ఆశ్చర్యానికి గురైనారు. రోహిల్లాఖాన్ తప్ప అందరూ నాష్తా చేసారు.

అనంతరం సైనికులు తోడురాగా అశ్వారూఢుడై కోట ఇవతలికి వచ్చి అక్కడ నిరీక్షిస్తున్న మొగల్ రాకుమారుడు షా ఆలం బహద్దూర్ మెడలో తను ధరించిన వజ్రాల హారాన్ని తీసి అతనికి వేసాడు. ఆ రాకుమారుడు సగౌరవంగా తానీషాను చార్మినార్ వద్ద మకాం చేసిన చక్రవర్తి ఔరంగజేబు దగ్గరికి తీసుకెళ్లాడు. షహెన్‌షా తానాషాను సాదరంగా ఆహ్వానించి మూడు రోజుల విడిది అనంతరం బీదర్‌కు తన వెంట పట్టుకపోయాడు. బీదర్ కోట హైద్రాబాద్‌కు దగ్గర కావున దూరాన ఉన్న దౌల్తాబాద్ కోటకు తరలించి అక్కడే శాశ్వతంగా బంధించాడు. ప్రతి సంవత్సరం యాభైవేల వార్షిక భృతిని కూడా ఏర్పాటు చేసారు. తానాషా ఖైదులో తన కుటుంబంతో సహా జీవించాడు. అక్కడ అతనికి "ఖుదాబందా" అన్న కొడుకు జన్మించాడు. అక్కడి ప్రజలు ఆ బాలుడికి "బందీ సుల్తాన్" అని పేరుపెట్టారు. కొంతకాలం తర్వాత ఔరంగజేబు కుటిల రాజనీతి దృష్టితో ఆ బాలుడిని మాయం చేశాడు.

తానాషా ఖైదులో కవిత్వం అల్లుకుంటూ, చేతిలో తస్బీహాని (జపమాల) తిప్పుకుంటూ నిరంతర అల్లా చింతనలో ఉంటూ 15 సంవత్సరాలు జీవించి చివరికి తన 75వ ఏట 1703లో అల్లాకు ప్రియతముడైనాడు. మరో నాలుగు సం॥లకు 1707లో ఔరంగజేబు కూడా పరలోక గతుడైనాడు. "తారీఖే కుతుబియా" అన్న చరిత్ర గ్రంథంలో ఈ విషాదాంతాన్ని మనం చదవవచ్చు.

బహుషా ఔరంగాజేబు, తానాషాలిద్దరూ తమ మరణానంతరం జన్నత్‌లోని (స్వర్గం) జమ్‌జమ్ (పవిత్ర స్నానఘట్టం) వద్ద కలుసుకుని చిర్నవ్వులతో పరస్పర అభివాదాలను చేసుకుని ఇలా అనుకున్నారేమో!

**"తుమ్హారీ భీ జైజై**
**హమ్హారీ భీ జైజై**
**న తుమ్ హారే**
**న హమ్ హారే"**

మీకూ జయము జయము
నాకూ జయము జయము
మీరూ ఓడిపోలేదు
నేనూ ఓడిపోలేదు

*(షహర్ నామా (హైద్రాబాద్ వీధులు - గాథలు) పుస్తకం నుంచి)*

**-పరవస్తు లోకేశ్వర్,**
m: 91606 80847
e : lokeshwar.hyderabadi@gmail.com

# పర్యావరణం - శాస్త్రం - నైతికత - తాత్విక దృక్పథాలు

## పర్యావరణ నైతికత (Environmental Ethics)

"Environmental ethics is a systamatic account of the moral relations between human beings and their natural relations between human beings and their natural environment"

మనుషులు తమచుట్టూ ఉన్న సహజ పర్యావరణంతో కలిగి ఉండే నైతిక సంబంధాల క్రమ పరిగణననే పర్యావరణ నైతికత అనవచ్చు.

Environmental ethics ఏమి భావిస్తుందంటే నైతిక నియమాలు సహజ ప్రపంచాన్ని మానవ ప్రవర్తన గౌరవించేట్లు చేస్తుంది. అందువల్లనే Environmental ethics సిద్ధాంతం ఈ నైతిక నియమాలు ఏమిటనే వాటిని గురించి వివరిస్తుంది. ఇవి ఎవరికి అనేవి అనే వాటిని వివరిస్తుంది. మనుషులు ఎటువంటి బాధ్యతలను కలిగి ఉన్నారు. ఆ బాధ్యతలకు న్యాయం చేయడమెట్లా అనే వాటి విషయాలను కూడా వివరిస్తుంది.

ఎన్విరాన్‌మెంటల్ ఎథిక్స్‌కు సంబంధించిన భిన్న సిద్ధాంతాలు, విభిన్నమైన సమాధానాలను ఈ ప్రశ్నలకు అందిస్తాయి.

కొంతమంది తాత్వికులు మానవ బాధ్యతలకు సంబంధించి చెప్పే అంశం ఏమంటే - బాధ్యత పరోక్షమైనవి. వనరులను పరిరక్షించడం అనేది ఇతర మానవుల పట్ల మన బాధ్యతలు ఎటువంటివి అనేది అర్థం చేసుకోవడంతో కూడి ఉంటుంది. వీటిని Anthropocentric ethics చెప్పాలి. దీనిలో మానవులు నైతిక విలువలను కలిగి ఉంటారని తెలుపుతుంది. (మనుషులు మాత్రమే) మనకు ప్రకృతి ప్రపంచం పట్ల బాధ్యతలు ఉన్నప్పటికీ అవి సహజ ప్రపంచానికి సంబంధించిన మన బాధ్యతలు పరోక్ష మైనటువంటివి.

తొలి దశాబ్దాలలో పర్యావరణ ఉద్యమానికి సంబంధించిన తలెత్తిన వివాదాలు అన్నీ గాలి, నీటి కాలుష్యం, వ్యర్థ విష పదార్థాలు, క్రిమి సంహారకాల దుర్వినియోగం మొదలైన వివాదాలన్నీ మానవ కేంద్రక ఎథిక్స్ (Anthropocentric ethics) దృక్పథం నుంచి ఉద్భవించినవే కావటం గమనార్హం. క్రిమి సంహారకాలలో కలుషితమైన నీరు, ఆహారం మానవుల ఆరోగ్యానికి ప్రత్యక్ష ముప్పును కలిగిస్తున్నాయి. ఆ విధంగా మానవ కేంద్రక ఎథిక్స్ అత్యంత సరళంగా ప్రమాణబద్ధ నైతిక సూత్రాలను కొత్త సమాజానికి సమస్యలకు అన్వయింపజేస్తూ ఉన్నాయి.

మానవకేంద్రక ఎథిక్స్ విస్తరణ భవిష్యత్ తరాలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా ఉనికిలోకి వస్తుంది. మనుషులు వస్తువులుగా నైతిక బాధ్యతలను కలిగి ఉన్నారు. ఈ పద్ధతిలో కేవలం మనుషులు మాత్రమే నైతికంగా పరిగణనలోకి వస్తారు. అయితే దీని విస్తరణ అప్పటికి ఉనికిలో ఉండని మానవుల అస్తిత్వానికి మన బాధ్యత ఏమిటి? మన పూచీ ఏమిటి అనే ప్రశ్నలను లేవనెత్తుతుంది. తిరిగిమళ్లీ పర్యావరణ ఉద్యమ సిద్ధాంతాలను ఈ తరహా ప్రశ్నలన్నీ లేవనెత్తాయి. వాటిల్లో వనరుల conservation ఒకటి కాగా అణువ్యర్థ పదార్థాలను పారవేయటం ఈ రెండూ కూడా Anthropo ethical perspective లోంచే చూడబడినాయి.

ఇతర తాత్వికుల వాదన ఏమంటే సహజ ప్రపంచంతోటి మనం ప్రత్యక్ష బాధ్యతలను కలిగి ఉన్నాం. కేవలం మానవులు కాదు మానవేతర ప్రాణుల పట్లకూడా ఇది non anthropoentric ethics. మనకు ఈ దృక్పథం నైతిక ధైర్యాన్నిస్తుంది. జంతువు, మొక్కలు మొదలైన సహజ ప్రాణుల పట్ల మనకి ఉన్న బాధ్యత ప్రత్యక్షమే. ఈ విధానం మరికొంత విస్తరణను ప్రమాణబద్ధ ఎథికల్ సూత్రాలను



పునరుద్ధరించాల్సి ఉంది. ప్రాణుల పట్ల అంతరించిపోతున్న మొక్కల జాతుల పట్ల చెలరేగిన వాదవివాదాలు దీనిలో భాగమే.

ఇక మూడవది Holistic ethics విడి ప్రాణుల నుంచి మొత్తం ప్రజాతులపైకి మారటం ఇందుకు ప్రధానం. ఇందులో Collections లేదా Wholes ముఖ్యం. Species, populations,ecosystems. holistics ethics. చెప్పే విషయము మనకు అన్నిటి పట్లా బాధ్యతలున్నాయి అని individuals కంటే మొత్తంగా చూడాలి అంటుంది.

ఉదాహరణకు ఎంపిక చేసిన వేటను ఇది అనుమతి ఇస్తుంది. విడి ప్రాణాలను వేటాడవచ్చు. నియమం ఏమంటే అవి అంతరించి పోయే ప్రమాదం ఉండనట్లయితే వేటకు అనుమతి ఉంది. అంటే అవి endangered speciesగా ఉండకూడదు. Holism Science of ecology తో ప్రభావితమైంది. అంతేకాదు గంభీరమైన తాత్త్వికమైన సమస్యలను అది లేవనెత్తింది. Individual ethics కంటే తీవ్రమైంది ఇది.

ethics అనే పదం గ్రీకు పదమైన e'thos' నుండి నిష్పన్నమైంది. దీనర్థం 'custom' అని. ఈ అర్థంలో ethics దేనిని సూచిస్తుందంటే సాధారణ విశ్వాసాలు, వైఖరులు లేదా సంప్రదాయబద్ధ ప్రవర్తనను నడిపే ప్రమాణాలను సూచిస్తుంది. అట్లా సమాజం దానిదే అయిన ఎథిక్స్‌ను కలిగి ఉంటుంది. అంటే కొన్ని రకాల విశ్వాసాలు, ప్రమాణాలు ఏది customary అనే దానిని నిర్ధారిస్తాయి. గ్రీకు తత్వశాస్త్రం తొలినాళ్లనుంచి philosophical ethics సంప్రదాయబద్ధమైందే హక్కుగా భావించడాన్ని

అంగీకరించడంతో సంతృప్తి చెందలేదు.

ఎథిక్స్ తత్త్వశాస్త్రపు శాఖగా వివరణాత్మక పరిశీలన చేస్తుంది. సంప్రదాయం ఏం చెపుతుంది. ఎట్లా జీవించమని ఆదేశిస్తుందనే వాటిని పరిశీలిస్తుంది. సోక్రటీసుతో ఉద్భవించిన పాశ్చాత్య తత్త్వశాస్త్రం జీవితకాలం విమర్శనాత్మక పరిశీలనచేసింది గ్రీకు సమాజపు సంప్రదాయ నియమాలు ఏమిటనే విషయంగానే.

ఈ విమర్శనాత్మక పరిశీలనలు రెండుస్థాయిల్లో మనం ఒకడుగు వెనక్కివేయడం లేదా మన సాధారణ అనుభవాన్ని అమూర్త పరచుకోవడం ఇమిడి ఉంది. మనసాధారణ, సంప్రదాయ అనుభవానికి సంబంధించి మనకు కొన్ని విశ్వాసాలు, వైఖరులు, విలువలు ఉంటాయి. వాటిని మనం కలిగి ఉంటాం. అనుభవం నుంచి ఒకడుగు వెనక్కివేసి విమర్శనాత్మకంగా ప్రతిఫలనం చూపమని తత్త్వశాస్త్రం కోరుతుంది. మనం విశ్వసించే విషయాలను మనమెందుకు విశ్వసిస్తాం. మనం మన వైఖరులను మార్చుకోవాలా? మన విలువలు సమంజసమైనవేనా? ఈ తొలి స్థాయి అమూర్తత, సంప్రదాయ ప్రవర్తన పరిశీలనకు గురికావాలి. ఒక నియమానికి, ప్రయాణానికి appeal చేయాల్సింది ఒకటుంటుంది. ఏది జరగవలసి ఉంది. ఏది జరగాలి అనే దానికి సంబంధం ఉంటుంది.



మన ఎథికల్ మరియు పర్యావరణ చైతన్యం విషయంగా ఉండే విషయములను తేటతెల్లం చేయటమే రాబోయే అధ్యాయాలలో మనం చూడాలి. ఈ ఎథిక్స్ సంబంధించిన చర్యలు కొంత మనకు అసహనాన్ని కలుగజేసే అవకాశం ఉంది. అందుకు ఈ చర్యలను మనం పరిశీలించేటప్పుడు జాగ్రత్తగా ఆలోచించాలి. అనేక పర్యావరణ వివాదాలు ప్రపంచానికి సంబంధించి మన సంబంధం తదితర అంశాలు భిన్నవైఖరులు, విలువల మీద ఆధారపడి ఉంటాయి. కొన్ని విషయాలు అసహనానికి గురిచేస్తూ ప్రాథమిక దృక్పథాలను సవాలు చేస్తాయి. కానీ, మనం కొంత ఓపెన్‌గా ఉండాల్సిన అవసరం ఉంది. మనం కొన్ని సార్లు ఎథికల్ ఇగ్నోరెన్స్‌లో ఉంటాం. ఫిలాసఫికల్ ఎథిక్స్ యొక్క ప్రాథమిక లక్ష్యం నిరంతరంగా మన అవగాహనను, దృక్పథాన్ని, చైతన్యాన్ని విస్తరింప జేసుకుంటూ పోవటం జరగాలి. ఈ విధంగా చేయడం వల్ల సంప్రదాయ ఆలోచనా విధానం నుండి వైదొలగలడానికి ఇది దోహదపడుతుంది.

నైతిక తీర్పులు చేయడానికి, సలహా ఇచ్చేందుకు ఏం చేయాలనే విషయంపై మూల్యాంకనం జరిపేందుకు Normative ethicsతో సంబంధం ఉండాలి. మొదటి స్థాయి అమూర్తమైనటువంటిది. ఇది నైతిక హేతువుతో ముడిపడి ఉంటుంది. ఎక్కువమంది ఈ స్థాయిలో ఉంటారు. 'Normative judgements' ప్రవర్తన ఎలా ఉండాలో తెలియచెపుతాయి. నిర్దేశిస్తాయి. "పెస్టిసైడ్ల వాడకం తగ్గించాలి", "కర్మాగారాలు నీటిని కలుషితం చేయకూడదు" Endangered ప్రజాతులు పరిరక్షించబడాలి"

'Normative judgements' బాహ్యంగాను, అంతర్గతంగా ఏదో ఒక నియమాన్ని నైతిక ప్రవర్తనకు ప్రమాణాన్ని నిర్దేశిస్తాయి.

ఎన్నో పర్యావరణ వివాదాలు ఈ Normative ethicsతో ఏర్పడే తగవులను కలిగి ఉంటాయి. ఒక పక్షం అణువిద్యుత్ ప్లాట్లు విధ్వంసకరం అని విశ్వసిస్తాయి. మరో పక్షం మన జీవన విధానాలు కొనసాగాలంటే అణువిద్యుత్ అవసరమని విశ్వసిస్తాయి. వాదిస్తాయి. ఇరు పక్షాలు ఆధారాలను చూపుతాయి. తీర్పులకు మద్దతు ఇవ్వమని కొన్ని నియమాలను కూడా రూపొందిస్తాయి. Normative disputes విసుగును, అసహనాన్ని కలగజేస్తాయి. వివాదాలకు తావివ్వడం వల్ల మనం మరోసారి అమూర్తాల్లోంచే బయటపడి ఏ ప్రత్యేకమైన అంగీకారం కుదరని విషయాలు ఉంటాయో వాటిని చూడాలి. పరిశీలించాలి. ఏ విలువలు సంఘర్షణకు గురయ్యాయో చూడాలి. అసలు సంఘర్షణకు మూలమైన కారణాలను కనుగొనాలి. అమూర్త ఆలోచనవైపు కదలటం అంటే నార్మేటివ్ నుండి ఫిలాసఫికల్ ఎథిక్స్ వైపు మారటమే.

ఎథికల్ రీజనింగ్ యొక్క తృతీయ స్థాయి పిలాసఫికల్ ఎథిక్స్, పిలాసపికల్ ఎథిక్స్ అనేది అధిక స్థాయిలో జరిగే సాధారణత, అమూర్తత అందులో సాధారణ తీర్పులను విశ్లేషించటం, తీర్పు ఇవ్వడం ఉంటుంది. అందుకు ఆలంబనగా నిలిచే కారణాలను పేర్కొనడం జరుగుతుంది. ఇందులో సాధారణ భావనలు, సూత్రాలు, సిద్ధాంతాలు ఉంటాయి. వీటికి డిఫెండింగ్‌గా ఉంటూ నార్మేటివ్ క్లెయిమ్స్‌ను వివరిస్తుంటాయి. ఈ స్థాయిలో తాత్త్వికులు సౌకర్యంతో ఉంటారు. అంతేకాదు చాలా విషయాలు ప్రస్తావించడానికి ముందుకొస్తారు. ఈ అర్థంలో Environmental ethics is a branch of philosoply involoving the systematic study and evaluation of the normative judgements that are so much a part of envirommentalism"

"ethical theory refers to any attempt to provide systematic answers to the philosophical questions raised by descriptive and normative approaches to ethics"

ఈ ప్రశ్నలు వ్యక్తి నైతిక దృష్టికోణం నుండి మరియు సమాజ దృష్టికోణం లేదా పబ్లిక్ పాలసీ వరకు విస్తరిస్తాయి. నేనేం చేయాలి? నేను ఎటువంటి వ్యక్తిగా ఉండాలి? నేను దేనికి విలువ ఇస్తాను? నేనెలా జీవించాలి? ఇవి వ్యక్తికి సంబంధించినవి. సామాజిక తత్త్వ శాస్త్రం లేదా పబ్లిక్ పాలసీకి సంబంధించిన ప్రశ్నలు. ఏ తరహా సమాజం ఉత్తమమైనది? ఏ విధమైన విధానాలను ఒక సమూహంగా అనుసరించాలి? ఏ సామాజిక ఏర్పాట్లు, ఆచరణలు వ్యక్తి సంక్షేమాన్ని సంరక్షిస్తాయి? విడి వ్యక్తులు ఆమోదించకపోతే ఏం చేయాల్సి ఉంటుంది. మొదలైనవి తత్వశాస్త్రం తొలినాళ్ళ నుంచి ఉన్నవే. ఎథిక్స్

వ్యక్తి, సమాజ నైతికతలకు సంబంధించిన ప్రశ్నలను ఇందులో కూర్చాయి. విస్తృతార్థంలో ఎథికల్ థియరీ తాత్విక విశ్లేషణ నైతిక, రాజకీయ, ఆర్థిక, న్యాయ, సామాజిక ప్రశ్నలను ముందుకు తెస్తుంది.

సాధారణ పరిభాషలో ఎథిక్స్ అధ్యయనం పర్యావరణ వివాదాలను పరిపూర్ణంగా మూల్యాంకన పరచడానికి అవసరమేనని గుర్తించాలి. అయితే ఎథికల్ థియరీ అధ్యయనం కూడా ప్రాసంగికమే. సాధారణ పరిగణనలు సిద్ధాంతాన్ని ప్రాసంగికం చేస్తాయి. ఎథికల్ సిద్ధాంతాలు సాధారణ భాషను రూపొందిస్తాయి. ఎతికల్ ఇష్యూస్ వర్తించడానికి అర్థం చేసుకోవడానికి ఉపకరిస్తాయి. పర్యావరణ ఎథిక్స్ అసంఖ్యాక వివాదాలను లక్షణీకరించుకుని ఉంటాయి. చాలా స్పష్టంగా అవసరమైన మొదటి అడుగు ఈ వివాదాలను పరిశీలించడానికి, పరిష్కరించడానికి వీటిని సంపూర్తిగా, కచ్చితంగా అర్థం చేసుకోవాలి. ఎథిక్స్‌కి సంబంధించిన వర్గీకరణలు, ప్రాథమిక భావనలు – హక్కులు, బాధ్యతలు, ఉపయోగం. అందరికీ మేలు, ఈ భావనలకు మధ్యనున్న సంబంధాలు ఉభయత్రా వీటిని లేదా సంభాషణను అర్థం చేసుకోవడానికి ఉపకరిస్తాయి. ఎథికల్ సిద్ధాంతాలు ప్రత్యేకమైన వివాదాల్లో ఉన్న అంతర్గతంగా ఉన్న వాటిని సాధారణార్థంలో గ్రహించడానికి, పద్ధతి ప్రకారం అవగాహన చేసుకోవడానికి ఉపకరిస్తాయి. తాత్విక ఎథిక్స్‌ను భాషను నేర్చుకోవడం ద్వారా మనం చక్కగా వీటిని అర్థం చేసుకోవడానికి, మూల్యాంకన పరచడానికి, వాటిని తిరిగి ఇతరులకు తెలియజెప్పటానికి ఉపకరిస్తుంది.



అయితే ఇది – తత్ఫలితంగా పర్యావరణ చర్చల్లో సాధికారికంగా పాల్గొనేందుకు వీలు కల్పిస్తుంది. హేతుబద్ధమైన సంభాషణ కొనసాగించడానికి ఫిలాసఫికల్ ఎథిక్స్ ఒక సాధారణ భాషను కల్పిస్తుంది. పర్యావరణం ఎథిక్స్‌ను, తాత్విక ఎథిక్స్‌ను అధ్యయనం చేయటం ద్వారా వాగ్గేయకారులు ఏ నైతిక సూత్రం మీద నిలబడి ఆలోచించారో అర్థమవుతుంది.

ఈ దృష్ట్యా పర్యావరణ తాత్వికులు ఇచ్చిన కొన్ని భావనలను ఇక్కడ పరిచయాత్మకంగా అర్థం చేసుకోవడం అవసరం. వీటిల్లో ప్రధానంగా ఉపయోగితావాదం, సోషల్ ఎకాలజి, గుప్తపర్యావరణ అధ్యయనం, పర్యావరణ స్త్రీవాదం, జీవకేంద్రక నైతికత అంతర్గత విలువలు, పర్యావరణ విమర్శ అనేవి ప్రధానమైనవి.

**ఉపయోగితావాదం**

పర్యావరణ నైతికతను అధ్యయనం చేయడానికి ఉపకరించే మరొక సంప్రదాయమే ఉపయోగితావాదం (Utilitarianism). జెర్మీబెంతామ్. స్టూవర్ట్‌మిల్‌ల రచనల్లో ఈ సంప్రదాయానికి సంబంధించిన ప్రకటనలు కనిపిస్తాయి. నేటికీ ఈ వాదం పర్యావరణ పరమైన ఆలోచనలమీద ప్రభావం నెరపుతూ ఉన్నది. ఇది ప్రధాన స్రవంతికి చెందిన ఆర్థిక దృష్టికోణాలను పర్యావరణ నిర్ణయ విధానాలకు గాను ఒక సిద్ధాంత ప్రాతిపదికను సమకూరుస్తుంది.

ఉపయోగితావాద హేతువు అర్థశాస్త్రం, ప్రజావిధానం, ప్రభుత్వ నియంత్రణ లాంటి అంశాలపై ప్రభావం చూపుతుంది. స్థూలార్థంలో ఉపయోగితావాదం అందరికీ మేలును అధికం చేయుట లేదా ఎక్కువ మందికి అధికాధికంగా సంక్షేమం సమకూర్చటం గురించి తెలుపుతుంది. ఈ వాదం రెండు అంశాలమీద ఆధారపడి ఉంటుంది. ఒకటి ఏది మంచిచేస్తుందో పరిగణన చేయటం, ఇక అన్ని రకాల చర్యలను, నిర్ణయాలను నిర్ణయించడానికి కావలసిన నియమం లేదా సూత్రాలను ఇవ్వడం. మరి ఇవి ఏం చేస్తాయనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. దీనిని ఈ విధంగా పేర్కొనవచ్చు. “The rule tells us to look to the consequences of any particular act and judge the ethical status of the act interms of those consequences”. చర్యల వలన నిర్ణయాల వలన కలిగే పర్యవసానాలను, ఆ పర్యవసానాల ఆధారంగా నైతికస్థితి ఇక్కడ ప్రధానం. ఒక ప్రత్యేక నిర్ణయం లేదా చర్య మంచి పర్యవసానాలను కలిగిస్తే నైతికం లేదా చర్య మంచి పర్యవసానాలను కలిగిస్తే నైతికంగా అది ఒప్పు. అట్లా కానప్పుడు అది తప్పు అని నియమం నిర్ణయిస్తుంది.

దీనిలో రెండు విషయాలున్నాయి. ఒకటి విలువను కొలవటం. దీని కొలమానం ఏమిటంటే సంతోషాన్ని పరిగణించటం లేదా నిర్ణయ ఫలితంగా పక్ష సంక్షేమం. ఏది ఉత్తమమైన ఐచ్ఛికం అవుతుందంటే, ఏ పర్యవసానాలు ప్రభావిత ప్రతినిధుల సంతోషాన్ని రెట్టింపు చేస్తుందో అది మంచిది. దీనికి మంచి చర్య ఏమంటే సంక్షేమంలో అధికంగా మెరుగుదల ఉండటం.

కాబట్టే ఈ ఉపయోగితావాదం మూడిటి గురించి మాట్లాడుతుంది. ఆ మూడూ ఇవి.

1. “It is welfarist : The only thing that is good in it self and not just a means to another good is the happiness or well-being of individuals.
2. It is consequentialist : Whether an action is right or wrong is determined solely by its consequences.
3. It is aggregative maximissing approach : We chose the action that produces the greatest total amount of well being”

పై మూడంశాలను అంచనావేస్తుంది ఉపయోగితావాదం. అయితే ఈ మూడిటిపై తత్వశాస్త్రం, అర్థశాస్త్రం, రాజకీయ సిద్ధాంతాలలో ఎన్నో వివాదాలకు కూడా ఇవి కారణమయ్యాయి.

–డా॥ ఆర్. సీతారామారావు,
m : 9866563519
e : sitametaphor@gmail.com

# నాటి కరోడ్ గిరి... నిజాం ఖజానా గని

వరంగల్ రైల్వేస్టేషన్‌కు ఎదురుగా కనిపించే అతి పురాతన భవనం నిజాం కాలం నాటి కరోడ్‌గిరి. కరోడ్‌గిరి అంటే ఆనాడు కస్టమ్స్ కార్యాలయం అన్నమాట. అదివ్వాళ ఆదాయ పన్నుకార్యాలయంగా ఉంది. నిజాం ప్రభుత్వం తన ఆదాయ వనరులను పెంచుకునే క్రమంలో ఈ కరోడ్‌గిరి శాఖను ఏర్పాటు చేసింది. అనాటి రెవెన్యూ శాఖ పరిధిలో పనిచేసే ప్రభుత్వ శాఖల్లో అబ్కారీ, కరోడ్‌గిరి శాఖల ద్వారానే ఎక్కువ ఆదాయం వచ్చేది. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువులకు నేటి ప్రభుత్వాలు విధిస్తున్న కస్టమ్స్ సుంకాన్నే ఆనాడు కరోడ్‌గిరిగా వ్యవహరించారు. నిజాం సరిహద్దులు దాటి యూనియన్ ప్రాంతం నుంచి ఏ విధమైన నిత్యావసర వస్తువులు, ఇతర వస్తువులు వినియోగానికి అక్కడకు వచ్చే వస్తువులపై కరోడ్‌గిరి పన్ను వేసేవారు. రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులు దిగగానే కరోడ్‌గిరి సిబ్బంది వారు మూటముల్లె విప్పి కొత్త బట్టలుగానీ, వస్తువులు గానీ ఉంటే కరోడ్‌గిరి పన్నువేసేవారు. ఈ విధంగా నిజాం ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం వచ్చేదని ఆనాటి కరోడ్‌గిరి లెక్కలే సాక్ష్యం. అందుకే ఈ శాఖకు కరోడ్‌గిరి అనే పేరు పెట్టింది నిజాం ప్రభుత్వం. వరంగల్‌లో దాదాభాయి ఇంటాలియా అనే పార్శీ వ్యక్తి సారా కాంట్రాక్టర్‌గా ఉండేవారు. దేశాయ్ అనే పేరుతో పిలువబడే దాదాభాయి ఇంటాలియా నిర్మించిన గృహమే ప్రస్తుత ఇన్‌కంట్యాక్స్ కార్యాలయం. ఈ బంగ్లాను తన వ్యాపారాలకు కేంద్రంగా చేసుకున్నాడని ప్రతీతి. ఈ దాదాభాయి దేశాయ్ పేరుమీదే 'దేశాయిపేట' ఏర్పాటయిందంటారు. ప్రస్తుతం పంజేతన్ పాఠశాల భవనాన్ని కూడా దాదాభాయి ఇంటాలియా నిర్మించారు. ఇది వరంగల్ నగరంలో మొట్టమొదటి రెండంతస్తుల భవనం. కరోడ్‌గిరిలోని ఉన్నతాధికారిని మొహతెమీం అని పిలిచేవారు. దీనిపైన వచ్చే ఆదాయం నేరుగా నాటి నవాబు ప్రత్యేక ఖాతాలోనే జమ అయ్యేది. బ్రిటీష్ ఇండియాలో ఆనాడు బొంబాయి, మద్రాసు, కరాచీ, కలకత్తా వంటి ఓడరేవుల ద్వారా దిగుమతయ్యే విదేశీ సరుకులపై ఏ విధంగానైతే సుంకాన్ని విధించిందో అదేవిధంగా నిజాం రాష్ట్ర సరిహద్దులైన ఔరంగాబాద్, రాయచూర్, నల్లగొండ, కరీంనగర్, వరంగల్, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో పీఠాలు, నాకాలు, చౌకీలు ఏర్పాటు చేసి దిగుమతి అవుతున్న విదేశీ వస్తువులపై సుంకాన్ని వసూలు చేసేవారు. ఖమ్మం, భువనగిరి, పెద్దపల్లి ప్రాంతాల్లో ఆ కాలంలో పీఠాలు ఏర్పాటు చేయగా రైల్వేస్టేషన్‌ల సమీపంలోనే కరోడ్‌గిరి నాకాలను ఏర్పాటు చేసేవారు. ఆ విధంగా ఏర్పడిందే వరంగల్ రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న కరోడ్‌గిరి కార్యాలయం. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ఈ భవనాన్ని ఇన్‌కంట్యాక్స్ కార్యాలయంగా వినియోగిస్తున్నారు. సుంకాల విధింపులో ఆనాడు కూడా వ్యవసాయ రంగానికి రాయితీలుండేవి. వ్యవసాయ సంబంధ పనిముట్లు, ఇతర సామాగ్రిపై ఆనాడు ఎలాంటి సుంకాలు వేసేవారు కాదు. కానీ నిజాం రాష్ట్రంలో ఒకసారి కరోడ్‌గిరి వసూలు చేసిన వస్తువులు హైదరాబాద్ నగరంలోకి చేరుకుంటే మాత్రం మరోసారి 'చుంగీ' అనే పన్నును వసూలు చేసేవారు. అయితే ఈ చుంగీ విధానం పెద్దగా లాభసాటి కాకపోవడంతో ఆ తర్వాత కాలంలో



ఎత్తివేశారు.

క్రీ.శ. 1862-63 ప్రాంతంలో ఈ కరోడ్‌గిరి విధానం అమలులోకి వచ్చింది. అయితే 1949 నుంచి 1952 వరకు హైదరాబాద్ రాష్ట్ర కొత్త పన్నుల విధానాన్ని ప్రవేశపెట్టినప్పుడు మోటార్ స్పిరిట్, పందాలు ఆడడం, సాధారణ విక్రయాలు, వ్యవసాయ ఆదాయం, సినిమా ప్రదర్శనలు, చెరుకు లాంటి వాటిని సేల్స్ టాక్స్ కమిషనర్ కిందకు తీసుకువచ్చారు. 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత వరంగల్ కమర్షియల్ టాక్స్ అధికారి పరిధిలోకి సాధారణ పన్ను, సెంట్రల్ సేల్స్ ట్యాక్స్ ఆక్ట్, మోటార్ స్పిరిట్ సేల్స్‌ట్యాక్స్ ఆక్ట్, వినోద పన్ను చట్టాలను తీసుకొచ్చారు. ప్రస్తుతం రాష్ట్రస్థాయిలో ఇన్‌కంట్యాక్స్ కమిషనర్‌ను ఏర్పాటు చేసి అన్ని జిల్లాలను తీసుకువచ్చారు.

– కన్నెగంటి వెంకటరమణ
(పూర్వ డీపీఆర్వో)

ద

## అలనాటి మేటి తెలంగాణ శాసనాలు-17

# 'కరణం' పదాన్ని మొదటిసారి ప్రస్తావించిన మొదటి సోమేశ్వరుని కురుమిద్దిశాసనం(క్రీ.శ.1046)

కరణం, మునసబు అనే పదాలు గ్రామాధికారులను సూచిస్తాయి. కరణం అంటే గ్రామంలోని పొలం కొలతల పట్టీని నిర్వహించే వాడు. ఏదైనా పొలం అమ్మాలన్నా, కొనాలన్నా ఆ పొలం గురించి కరణం మాటే వేదం. అందరికీ అందుబాటులో లేని కొలత పద్ధతులు, కొలమానాలతో మోసం చేసేవారని వారి మీద ఒక అపవాదుండేది. నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న మొదటి పర్యాయంలో కరణం, మునసబుల వ్యవస్థను రద్దు చేసి రెవెన్యూ సంస్కారాలను ప్రవేశపెట్టాడు. కరణాల వ్యవహారశైలిపై అనేక వ్యంగాస్త్రాలు, సామెతలు కూడా పుట్టుకొచ్చాయి. ఈ వ్యవస్థ బ్రాహ్మణులకు పరిమితమైనా, కొన్ని ప్రత్యేక సందర్భాల్లో విశ్వకర్మలు కూడా కరణాలుగా వ్యవహరించారు. కరణము అంటే 'లెక్కలు వ్రాయు వాడు' అని, కరణీకము అంటే కరణము వాని పని అని. శబ్దరత్నాకరం అనే గ్రంథం, కరణకమ్మలు అనేపదానికి 'బ్రాహ్మణజాతి విశేషమని' తప్పుకొందే తప్ప వివరాలివ్వలేదు.

మధ్యయుగ ప్రారంభం (క్రీ.శ.1000) నుంచే శాసనాల్లో **కరణం** శబ్దం వాడుకలో ఉంది. **కరణము, శ్రీకరణము, స్థలకరణము** అని హోదా, స్థలాలను బట్టి కూడా శాసనాల్లో ప్రస్తావనలున్నాయి. 'గ్రామాధికార ముఖ్యుడు, గ్రామ లెక్కలు వ్రాయువాడు, ప్రతినిధి, కార్యకర్త' అని శాసన శబ్దకోశములో కుందూరి ఈశ్వరదత్తు **కరణము** అను పదానికి అర్థవివరణతో పాటు, శాసనాధారాలను కూడా ఇచ్చారు. (శాసన శబ్దకోశములో (ఆంధ్ర ప్రదేశము), ఆం.ప్ర. సాహిత్య అకాడెమీ, హైదరాబాదు, 1967, పే.61). కరణము కేతరాజు (క్రీ.శ. 1246, SII.IV 788, **కరణము** మారయ క్రీ.శ. 1145, SII.X ×303; **కరణము** అన్ని పెద్ది (క్రీ.శ.1264, 811×402; అఖిలూరి **కరణాలున్న,** రెడ్లున్నూ (క్రీ.శ.1317, నెల్లూరు జిల్లా శాసనాలు, ఒంగోలు 8) కొన్ని ఉదాహరణలు. 'కరణమనగా పొలమనీ, భూమి అనీ, దానిపై వచ్చే ఆదాయాన్ని కరణాయమంటా'రని (కరణాయముగా సమస్తాయములు, SII.X.227), ఇలా గ్రామ లెక్కల్ని రాసినందుకు ఇచ్చిన మాన్యాన్ని **కరణీకపు మాన్యమంటారని** (మాకరణీకపు మాన్యాలలోను పండిన ధాన్యాలు (నెల్లూరు జిల్లా శాసనాలు, దర్శి. 52 (క్రీ.శ.1519) సాగింస్తిమి, అన్న ఉదాహరణలను ఈశ్వరదత్తు గారిచ్చారు (పే.61).

మధ్యయుగ శాసనాల్లో **శ్రీకరణం, స్థలకరణం** అన్న పదాలు కూడా ఉన్నాయి. క్రీ.శ.1165 నాటి ములింగం శాసనంలో 'మధుకేశ్వర దేవరకు ఇప్పిలి కాయస్తుండైన ప్రోలినాయకుమఖమ నాయకుఖాలి కొడుకు శ్రీకరణగంగ్ల విద్యాధరదేవ (SII. V.1088)' అని, అలాగే **'స్థలకరణమంటే ఇరువది లేక ముప్పది గ్రామముల కరణము'** అని క్రీ.శ.1521 నాటి మాచర్ల శాసనంలో 'శ్రీమహాదేవిచర్ల చన్నకేశవ పెరుమాళ్లు... కొండపల్లి **స్థళకరణము** బయ్యెన ప్రెగడ గోవిందరాజుల మహాపాత్రులుంగారు చేయించిన వరుంబని (SII.X.×736) అని, మరో రెండు ఉదాహరణలిచ్చారు. ప్రముఖ శాసన పరిశోధకులు పి.వి.పరబ్రహ్మశాస్త్రి 12 మంది గ్రామ సేవకుల్లో **కరణము** ఒకడని, 'సాధారణంగా 12 మంది గ్రామ సేవకులను పేర్కొంటారు. 1. **కరణం,** 2. గౌడ లేదా రెడ్డి, 3. తలారి, 4. రజకుడు, 5. చెప్పులు తయారు చేయు వాడు, 6. క్షురకుడు, 7. వడ్రంగి, 8. కుమ్మరి, 9. స్వర్ణకారుడు, 10. నీరటి, 11. కుమ్మరి, 12. బ్రాహ్మణ పురోహితుడు, అని తన **ప్రాచీనాంధ్ర దేశ చరిత్ర గ్రామీణ జీవనం** లో (ఎమెస్కో, హైదరాబాదు, 2012, పే.105) ప్రస్తావించారు. ఇలా గ్రామాధికారిగా, పొలాలు, దేవాలయాల స్థలాల లెక్కలు రాసేవాడుగా, **కరణము** తన పాత్ర పోషించాడు. ఇంతటి ప్రాధాన్యతగల **కరణము** వ్యవస్థ గత 40 ఏళ్ల కిందటి వరకూ కొనసాగింది. ఈ వ్యవస్థకు సంబంధించిన తొలి శాసనాన్ని అందించిన ఘనతను తెలంగాణ దక్కించుకొంది.

మునుపటి మహబూబ్‌నగర్, ఇప్పటి నాగర్‌కర్నూలు జిల్లా, కల్వకుర్తి మండలంలోని కురుమిద్ది గ్రామంలోని రెడ్డి బావికి దగ్గరున్న కళ్యాణ చాళుక్య చక్రవర్తి త్రైలోక్యమల్ల మొదటి సోమేశ్వరుని పాలానా కాలంలో, మానెవెర్గడ కూచిమయ్య వేసిన క్రీ.శ.1046, ఏప్రిల్ 10వ తేదీ శాసనంలో **'కరణము'** అనే గ్రామాధికారి ప్రస్తావన తొలిసారిగ కనిపించింది. ఇప్పటి వరకూ రెండు తెలుగు రాష్ట్రాల్లో లభించిన శాసనాల్లో ఇదే మొదటి శాసనం కావటం విశేషం.

**శాసన పాఠాన్ని పరిశీలిద్దాం :**

2. శ్రీ పృథ్వీ వల్లభ మహారా
3. జాది రాజ పరమేశ్వర పరమ
4. భట్టారక సత్యాశ్రయ కుళ
5. తిళకం చాళుక్యాభరణం
6. శ్రీమత్త్రైలోక్యమల్లదే
7. వర విజయరాజ్యముత్తరో

8. త్తరాభివృద్ధి ప్రవర్ధన్ మానమా
9. చంద్రాక్కన్ తారంబరం సలుత్తమి
10. రె తత్పరమేశ్వర పాద పద్మోప
11. జీవి సమధిగత పంచమహాశబ్ద
12. మహామణ్డళేశ్వర నుదారమహేస్వ
13. రం, సత్యయుధిష్ఠిరం, రిపుబళని (ష్ఠూ)రం
14. శౌయ్యన్ మాత్తన్ణం కదన ప్ర
15. చణ్డం, సోక్కానె గుళ్దం, భువనై
16. కమల్లం, సరస్వతీ ముఖరత్న
17. భూషణం, సమరైక భీషణం
18. మఱు(మగెకావం, కోలూర
19. గోన నామాది సమస్త ప్రశ
20. స్తి సహితం, శ్రీమత్ బి
21. జ్జర సమరె యువరాజం సంక
22. రీను నుంకుమార నాణామ
23. రసనుం దన్నాళెయ ద కోట్యెయ
24. బిడిసిబిట్టప్పయణదీడి
25. నూళ్ సకవష ౯ ౯ నెయవ్య
26. య సంవత్సరద వైసాఖ సు
27 ద్ధ c బుధవారదన్దున సూయ్య ౯
28 గ్రహణ నిమిత్తదింకోడూ
29. రు300 బఱియ తాళ్ళుకుఱుము
30 ద్దెయం మనెవెగ్గ ౯ డకూచిమ
31. య్యం గగ్రహార మానెరడుం
32. భాగము ఱ్చెమం కాల్గఱ్చెధారా
33. పూవ్వ ౯కడిం కొట్టర్ పుత్రా
34. ను లొత్తృక మాచంద్రాక్క ౯తా
35. రం సలుబరెదం పత్థెళక
36. రణం నాగదేవయ్య ॥

ఎన్నెస్ రామచంద్రమూర్తి (సం), **ఇన్స్క్రిప్షన్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్:** మహబూబ్‌నగర్ జిల్లా, వా. 1, ఆం.ప్ర. పురావస్తుశాఖ, హైదరాబాదు, పే.

కోడూరు 300 (మహబూబ్‌నగర్ పక్కనున్న కోడూరు, కందూరు చోళులనే తెలుగు చోడులకు రాజధాని)లోని కురుమిద్దెలో, సమస్త భువనాశ్రయ శ్రీపృథ్వీవల్లభమహా రాజాధిరాజ, రాజపరమేశ్వర, పరమభట్టారక, సత్యాశ్రయ కులతిళకం, చాళుక్యాభరణం, శ్రీమత్ త్రైలోక్య మల్లదేవర పాదపద్మోపజీవి, సమధిగత పంచ మహాశబ్ద,



మహామండలేశ్వర, ఉదారమహేశ్వర, సత్యయుధిష్టర, రిపుబలనిష్టూర, శౌర్యమార్తాండ, కదన ప్రచండ, భువనైక మల్ల, సరస్వతీముఖ రత్నభూషణం, సమరైక భూషణం, కోళూర గోవ, శ్రీమత్ బిజ్జరస, కోడూరు నుంచి పాలిస్తుండగా (అతని కుమారులు యువరాజు శంకరస, అణెమరసలు) శకవర్షం 968 వ్యయ సం॥ వైశాఖ శుద్ధ పాడ్యమి బుధవారం (గురువారం) సూర్యగ్రహణ సందర్భంగా, తాళు కుఱుమిద్దె మనెవెర్గ్గడ కూచిమయ్య ఆ అగ్రహారం మూడింట రెండు వంతులు కాలుగడిగి దానం చేసిన వివరాలున్నాయి. ఈ శాసనాన్ని చెక్కింది **కరణం** నాగదేవయ్య.

శాసన విషయానికొస్తే, భాష కన్నడం, లిపి, తెలుగు – కన్నడ. లిపి క్రీ.శ. 11వ శతాబ్ది నాటి అక్షరాలు పోలికతో, తెలుగు అక్షరాలకు దగ్గరగా ఉంది. భాషాపరంగా చూస్తే కుళతిళకం =కులతిలకం, రిపుబళ= రిపుబల, శౌర్య మార్తండం = శౌర్య మార్తాండం, కోళూరగోన= కోడూరగోవ, ప్రసస్తి=ప్రశస్తి, సకవర్ష = శకవర్ష, వైసాఖ = వైశాఖ, సుద్ధ = శుద్ధ, తాళ్లుకురుమద్దె = తాళ్ల కురుమిద్ద అని పదాలను సరిచేసు కోవచ్చు.

ఈ కురుమిద్ది శాసనంలో మహా మండలేశ్వర బిజ్జరస అనే సామంతున్ని అతని కొడుకులైన యువరాజ శంకరస, ఆణెమరసలు తొలిసారిగ ప్రస్తావించ బడినారు. ఈ శాసనాన్ని చెక్కినది (పత్థెళె) కరణం నాగమయ్య. శాసనాన్ని చెక్కాడు గాబట్టి ఇతడు విశ్వకర్మ కులానికి చెందినవాడై ఉంటాడు. అలాగే క్రీ.శ.1046 నాటి ఈ శాసనం తొలిసారిగ కరణం అన్న పదాన్ని మనకు అందించింది. ఈ మూడు విషయాలవల్ల కురుమిద్ది శాసనం, అలనాటి మేటి తెలంగాణ శాసనాల్లో ఒకటి.


"కాకతీయ గణపతిదేవ చక్రవర్తి కొలువులో విశ్వకర్మలు కరణాలుగా ఉండేవారని వరంగల్ కైఫీయతులో, నోరి నరసింహశాస్త్రి 'రుద్రమదేవి' నవలలో ప్రస్తావించారనీ, ఈ శాసనంలో ప్రస్తావించిన నాగదేవయ్య (ఎక్కువసార్లు జైన శాసనాలలో కనిపించే పేరు) విశ్వకర్మే"నని అభిప్రాయపడిన శ్రీరామోజు హరగోపాల్ గారికి ధన్యవాదాలు.

–ఈమని శివనాగిరెడ్డి–స్థపతి
m : 9848598446
e : nagireddy@malaxmi.in

# తెలంగాణా–శిలాజ సంపద

కొత్తతెలంగాణ చరిత్రబృందం 8వనెల వెబినార్‌లో చకిలం వేణుగోపాల్ రావు గారి ప్రసంగ పాఠం

ప్రస్తుతం తెలంగాణ పేరుతో ఉన్న భౌగోళికప్రాంతంలో అతి ప్రాచీనమైనశిలల నుండి క్వాటెర్నరీ మహాయుగపుశిలలదాకా దాదాపు అన్ని భౌమకాలాలకు చెందిన శిలలు విస్తరించి ఉన్నాయి. ప్రాక్ కేంబ్రియన్ కాలానికి చెంది అవక్షేపశిలలు శిలాజాలను కలిగి ఉన్నాయి. ఈ యుగానికి చెందిన శిలావిన్యాసాలు దక్కన్ భూభాగంలో కడప హరివాణము, భీమాహరివాణము, పాకాలహరివాణము, Sullavayi స్తరాలు, పెనుగంగస్తరాలుగా విస్తరించి ఉన్నాయి. వీటిలో కడప హరివాణములోని కర్నూల్ గ్రూపుకు చెందిన శిలలు ఉమ్మడి మహబూబు నగర్, ఉమ్మడి నల్లగొండ జిల్లాలలో విస్తరించి ఉన్నాయి. భీమా హరివాణము లోని శిలావిన్యాసాలు, రంగారెడ్డి, మహబూబు నగర్ జిల్లాలలో విస్తరించి ఉన్నాయి.




ఎగువ ప్రికేంబ్రియన్ కాలానికి చెందిన కర్నూల్ సమూహములోని చెందిన స్తరాలలో దిగువ భాగానికి చెందిన బంగనపల్లి ఇసుకరాయి, నాగార్జునసాగర్ ప్రాంతంలో గ్రానైట్ శిలలపైన Unicomformableగా విస్తరించి ఉన్నాయి. ఈ స్తరాలు ఎగువ తొలి జీవమహాయుగానికి చెందినవి. వీటిలో ప్లానోలైటిస్ అనే Trace Fossil దొరికింది. ఇది ఒక సాధారణమైన చిన్న సొరంగం లాంటిది. స్తరాల వయసు నిర్ధారించడానికి అంతగా ఉపయుక్తం కాదు. కాని, జీవపరిణామక్రమంలో పురుగులవంటి ప్రాణుల ఉనికిని తెలియ జేస్తుంది. ఇదే కర్నూలు సమూహానికి చెందిన పాన్యం క్వార్జైట్ కర్నూలు జిల్లాలో ఎత్తైన శిలాకృతులుగా భాగంలో విస్తరించి ఉంటుంది. అది క్రమంగా ఉత్తరదిశగా తక్కువ మందం (కేవలం 1మీ.) కలిగిన పలుచనిపొరవలె కొల్లాపూర్ ప్రాంతంలో పెద్ద దగడ, ఆలంపూర్ మొ.. ప్రాంతాలలో విస్తరించి ఉంటుంది. ఇది అక్కడక్కడ ఇసుకరాయిలా కాకుండా 'ఛెర్ట్' అనే సిలికా సంబంధిత శిలగా కనిపిస్తుంది. ఇది నల్లని ఛెర్టుగా కూడా కనిపిస్తుంది. నందికొట్కూరుకు ఈశాన్యంగా ఈ బ్లాక్ ఛెర్టు విస్తారంగా లభిస్తుంది. కృష్ణానదికి ఆవల తెలంగాణా ప్రాంతంలో ఆలంపూరుకు దగ్గరగా ఇదే బ్లాక్ ఛెర్టు అక్కడక్కడా దొరుకుతుంది. ఈ రాయి పలుచని పొరలలో సయనో బాక్టీరియాకు చెందిన (దీన్ని బ్లూగ్రీన్ ఆల్గే అని అంటారు) ట్యూబినెల్లా రెనాల్ సిస్ బొటరియోకాకస్ మొదలైనవి లభించాయి. వీటివల్ల ఆధారాలు దొరికాయి.

కర్నూలు గ్రూపుకు చెందిన కోయిలకుంట్ల సున్నపురాళ్ళు శిలాజ రహితంగా ఉంటాయి. కాని, పెద్దదగడ ప్రాంతంలో అక్కడక్కడా వీటిలో గోళాకారంగా ఉండే 'డోమ్'వంటి నిర్మాణాలు ఉన్నాయి. ఇవి బహుశః స్ట్రోమాటోలైట్లై ఉంటాయి. కర్నూలు సమూహపు సున్నపురాళ్ళు వాడపల్లి ప్రాంతంలో ఉన్నాయి. ఈ శిలలలో ఇంతవరకు శిలాజాలు కనుగొన బడలేదు.

భీమాహరివాణపు ఈశాన్యభాగంలో గుల్బర్గా జిల్లాను చేరి ఉండే తాండూరు మొ.ప్రదేశాలలో 'శాహబాద్ సున్నపు రాయి'గా ప్రసిద్ధిచెందిన సున్నపురాళ్ళలో చిన్న, చిన్న గోళాకారపు నిర్మాణాలు లభించినా వీటిమీద నిర్ధారిత పరిశీలనలు జరగలేదు. ఇవి కేవలం శిలాజాల ఉనికిని మాత్రం తెలియజేస్తాయి.

ఉత్తరతెలంగాణాలోని ఖమ్మం, వరంగల్, గోదావరి లోయ ప్రాంతాలు, పెన్ గంగ మొ. ప్రదేశాలలో ఈ తొలి జీవ మహాయుగపు శిలలు పాకాలహరివాణంలో కనిపిస్తాయి. వీటిలోని సున్నపురాళ్ళలో స్ట్రోమాటొలైట్ అనే శిలాజాలు కనిపిస్తాయి.

ఖమ్మంపట్టణ శివారుగ్రామం వెంకటాపూర్ ప్రాంతంలో సున్నపురాయితో స్ట్రొమాటోలైట్లు విరివిగా ఉంటాయి. దీన్ని 'శరణువాలా అవుట్ లేయర్'గా వ్యవహరిస్తారు. ఇది రెండు హరివాణాలకు వారధిలెక్క ఉంటుంది. ఈ విన్యాసం ఖమ్మం మీదుగా దక్షిణంవైపు సన్ననిపొరగా చిరునోముల మీదుగా కడప హరివాణం లోనికి కలుస్తుంది. దీనివల్ల కడప, పాకాల హరివాణాలు భౌతికంగా కలిసి ఉండేవని తెలుస్తున్నది.

ప్రీ కేంబ్రియన్ మహాయుగం తరువాత గోదావరీలోయలో పేలియోజోయిక్ మహాయుగం నుంచి మీసోజోయిక్ మహాయుగం వరకు నిక్షిప్తమైన స్తరాలు ఉన్నాయి. వీటిలో ముఖ్యమైనవి గోండ్వానా సమూహపు శిలలు. ఇవి మధ్యభారతదేశంలో ఉన్నందున H.B.Medlicott వీటికి గోండ్వానా శిలలు అని వ్యవహరించినప్పటి నుంచి ఈ మహా సమూహం పేరు గోండ్వానా మహాసమూహంగా పేరుపడ్డది. ఇవి మంచినీటి సరస్సులు, నీటిప్రవాహప్రాంతాలలో ఏర్పడిన ఇసుకరాళ్ళు, షేల్, కంగ్లామరేట్‌లు, అక్కడక్కడ బొగ్గుపొరలు ఉంటాయి. ఇవి కార్బొని ఫెరస్, పెర్మియన్, ట్రయాసిక్, జురాసిక్, లోయర్ క్రెటేషియస్ భౌమకాలానికి చెందినవి. బోట్రియో కాకస్, రెనాల్సిస్, ట్యూబినెల్లా మొదలైనవి.



వీటిలో గోదావరి లోయలో తాల్చీర్ (కార్బొనిఫెరస్), బరాకర్ (పెర్మియన్), బారన్ మెజర్స్ (మధ్య పెర్మియన్), కామితి (ఎగువ పెర్మియన్, దిగువ ట్రయాసిక్), యర్రపల్లి, భీమారం, మలేరి ధర్మారం (ట్రయాసిక్), కోట ఫార్మేషన్ (జురాసిక్), గంగాపూర్ చికియాల (లోయర్ క్రెటేషియస్) స్తరాలు ఉన్నాయి. తాల్చేరు నుంచి కామితి వరకు దిగువ గోండ్వానాగాను, ఎర్రపల్లి నుంచి పైన ఉన్న స్తరాలను ఎగువ గోండ్వానాగాను వ్యవహరిస్తారు. దిగువ గోండ్వానాలో విస్తారంగా బొగ్గునిక్షేపాలు ఉన్నాయి. ఎగువభాగంలో బొగ్గుగనులు లేవు.

ఇందులో వృక్షశిలాజాలు, అకశేరుకాలు, సకశేరుకాలు విస్తారంగా లభిస్తాయి.

**వృక్ష శిలాజాలు:** గ్లోసాప్టెరిస్, గంగమాప్టెరిస్, టిలో ఫిల్లం, ఇలటో క్లాడస్ మొదలయినవి

**అకసేరుకాలు:** ఇస్తరిడ్, ఆస్ట్రకోడా, పెలిసిపోడా

**సకశేరుకాలు:** చేపలు, ఉభయచరాలు, ఆదిమజాతి పాకే జంతువులు, డైనోసార్లు, రింకోసార్, క్షీరదాలు వంటి రెప్టైల్స్, సూక్ష్మక్షీరదాలు.

హైదరాబాద్‌లోని బిర్లా మ్యూజియంలో ఉన్న పూర్తి కోటాసారస్ యామనపల్లెన్సిస్ అనే డైనోసార్, కోట ఫార్మేషన్ లోనిదే.

గోండ్వానా విన్యాసాలకు పైన క్రెటేషియస్ మహాయుగపు చివరి భాగానికి చెందిన మియాస్ట్రికియన్ కాలపు అగ్నిశిలలు దక్కన్ భూభాగాన్ని అలుముకొని ఉన్నాయి. దీన్ని దక్కన్ ట్రాప్‌లు అని అంటారు. ఈ శిలలు మెట్లవలె కనిపిస్తాయి. ఇవి ముఖ్యంగా మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, తెలంగాణాలలో విస్తరించిఉన్నాయి. ఈ లావా పొరలు భూమిలోపలి నుంచి చిన్న, చిన్న ఛిద్రాల ద్వారా ప్రవహించి ఒకదానిపై ఇంకొకటి దొంతరలుగా ఏర్పడ్డాయి. ఈ లావా ప్రవాహపు పొరలు థూలైట్ అనే బసాల్ట్ రూపాంతరం.. ఇందులో అక్కడక్కడ లావాపొరల మధ్యలో ఉన్న విరామకాలంలో లావాపొర పైన నదులు, సరస్సులు ఏర్పడి కాలక్రమంలో మళ్ళీ లావా పొరలచేత కప్పబడ్డాయి. ఇలా ఏర్పడిన మంచినీటి అవక్షేపాలు గట్టిపడి ఇసుకరాయి, బంకమన్ను, ఛెర్ట్ మొదలైన శిలలుగా మారుతుంది. వీటిలో రెండు లావాపొరల మధ్యగల అవక్షేపశిలను అంతర ట్రాపియన్ అని లావాపొరకు గ్రానైట్ కు లేదా పూర్వశిలలపై ఏర్పడ్డ అవక్షేపశిలలను 'పరట్రాపియన్స్' అంటారు. వీటికి సమాన వయసు కలిగిన అవక్షేప శిలలను లామెటాలు (జబల్పూర్ లామెటా కొండలు) అంటారు.

వీటిలో తెలంగాణ ప్రాంతంలో దక్షిణ, తూర్పు దక్కన్ ట్రాప్ యొక్క చివరిభాగాలు ఉన్నాయి. ఇవి హైదరాబాదుకు పడమటగా శంకరపల్లి, వికారాబాద్ మొదలైన చోట్ల మెదక్, మహబూబ్ నగర్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలలో అక్కడక్కడ అంతరట్రాపియన్, పరట్రాపియన్ అవక్షేపాలున్నాయి. వీటిలో చాలా పరిమితంగా శిలాజాలు మృత్తిక, చెర్ట్ వంటివాటిలో ఉన్నాయి.

వీటిలో

వృక్షశిలాజాలు Palms, Charophytes, Silisified wood

అకశేరుకాలు Ostracoda, ఫైజా ప్రిన్స్ పి, ఫైజా తెర్పొ లెన్సిస్, లిమ్నియా, వీవిపెరస్, యూనియో.

సకశేరుకాలు గోండ్వానోథీరియం, కప్పలు, చేపలు, డైనోసార్ గుడ్డుపెంకులు, తాబేలు, సూక్ష్మక్షీరదాలు

వీటివలన ఈ దక్కను లావా మియాస్టికియన్ (ఎగువ క్రేటేషియస్) 65 నుంచి 67 మి.ల సంవత్సరాలకు పూర్వం మొదలైనదని తెలుస్తోంది. శిలాజపరంగా అంతరట్రాపియన్లకు పరట్రాపియన్లు ఒకే విధమైనవి.

భౌమకాలంలో చిట్టచివరిదైన క్వాటర్నరీ యుగపు అవక్షేపాలు తెలంగాణాలో ఉన్నాయి. ఇవి ఒండ్రుమట్టి ఇసుక తదితర రూపాలలో ఉంటాయి. ఇవి ఇంకా శిలలుగా గట్టిపడలేదు. అక్కడక్కడా ఈ మట్టిలో పురాతన మానవుడు వాడిన రాతియుగపు పనిముట్లు ఎముకలు మొ. లభిస్తాయి.

ఆదిమానవుల ఆవాసాలుగా ఉన్న గుహలు రాతి ఆవాసాలు పడిగరాళ్ళు మొ. దగ్గర రాతిపనిముట్లు, గుహాచిత్రాలు ఇతర అవశేషాలు ఉంటాయి.

– చకిలం వేణుగోపాల్ రావు,
డిప్యూటీ డైరెక్టర్ జనరల్(రి.),
జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా,
m : 9866449348,
e : venugopal.cakilam1@gmail.com

# భవన నిర్మాణంలో కీలకం
# డే లైటింగ్ డిజైన్

*(ఫోరమ్ ఫర్ ఎ బెటర్ హైదరాబాద్ 21వ వార్షికోత్సవం, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 'ఎకో సిస్టమ్ రిస్టొరేషన్ - హైదరాబాద్ సిటీ - అర్బన్ ప్లానింగ్, ఎన్విరాన్ మెంట్' అనే అంశంపై నిర్వహించిన ఆన్ లైన్ సమావేశంలో JBR Architecture College Prof. ESTHER CLIFFORD 'డే లైట్ స్ట్రాటజీస్ ఫర్ సస్టెయినబిలిటీ' పై చేసిన ప్రసంగ సారాంశం. ఫోరమ్ ఫర్ ఎ బెటర్ హైదరాబాద్ ఛైర్మన్ యం.వేదకుమార్, ప్రొఫెసర్ కేటీ రవీంద్రన్, ఎస్.కె పటేల్, డాక్టర్ సంఘమిత్ర బసు, ఐఏఎస్ అధికారి అథర్ సిన్హా తదితర ప్రముఖులు, నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.)*

ఈ రోజు ఇక్కడ నేను 'డే లైట్ స్ట్రాటజీస్ ఫర్ సస్టెయినబిలిటీ' అంశం పై మాట్లాడదలిచాను. డే లైటింగ్ ప్రాధాన్యం, డే లైటింగ్ డిజైన్ ను ప్రభావితం చేసే అంశాలు, డే లైటింగ్ లో సుస్థిరదాయక అంశాలు ఇందులో ప్రధానం. బిల్ట్ ఎ న్విరాన్ మెంట్ అనేది మనిషికి అత్యంత అవసరమైన మూడు అంశాల్లో (ఆహారం, దుస్తులు, నివాసం) ఒకటి. ఏదైనా బిల్ట్ ఎన్విరాన్ మెంట్ సామర్థ్యపూర్వకంగా, ప్రభావపూరిత లైటింగ్‌తో ఉండాలంటే, ఒక భవనంలో ఉపయోగించే శక్తిలో సుమారు 30% వినియోగం సహజంగా పొందేదై ఉండాలి. నిజంగా అది ఆయా నివాసాలను ఆరోగ్యవంతం, ప్రకాశవంతం, సంతోషదాయకం చేస్తుంది. ఆర్కిటెక్చర్ పరంగా చూసుకుంటే, పగటి కాంతి అనేది శక్తి వినియోగాన్ని తగ్గిస్తుంది. తద్వారా కార్బన్ ఫుట్ ప్రింట్‌ను తగ్గిస్తుంది. మొత్తం మీద ఆ భవనం సుస్థిరదాయకతను అధికం చేస్తుంది.




### ఎనర్జీ స్ట్రాటజీ

పగటి కాంతిని గనుక సరిగా వినియోగించుకుంటే, అది సరైన ఎనర్జీ స్ట్రాటజీ అవుతుంది. ఈ వ్యూహం అటు వివి ధ సాంకేతికతలను, ఇటు వివిధ డిజైన్ తాత్వికతలను కలిగిఉండేలా చూసుకోవాలి. స్థూలంగా చూస్తే డే లైటింగ్ ఇంటర్వెన్షన్‌ను పాసివ్ డిజైన్ తో, సరళమైన విధానాలతో సాధించవచ్చు. అది వ్యక్తిగత స్థాయిలో ప్రారంభం కావాలి. సాంకేతిక వినూత్నతలను కూడా ఇందుకు వాడుకోవచ్చు. పగటి కాంతిని వినియోగించుకునేందుకు ఎందుకింత ప్రాధాన్యం అనే అంశం గురించి కూడా మనం ఆలోచించాలి. 1980ల నుంచి జరిగిన ఎన్నో పరిశోధనలు అన్నీ కూడా పగటి కాంతి అనేది ఆరోగ్యానికి ఎంతో మేలు అని రుజువు చేశాయి. మానసిక ఆరోగ్యం సరి గా ఉండేందుకు కూడా అది తోడ్పడుతుంది. నైతిక ప్రవర్తనను మెరుగుపరుస్తుంది. అంతేగాకుండా, కంటి చూపు కోల్పోవడాన్ని కూడా తగ్గిస్తుంది. ఇవన్నీ కూడా మనిషిపరంగా చూసినప్పుడు కలిగే ప్రయోజనాలు.

ఇక భవనం విషయానికి వస్తే, సహజ పగటి కాంతి అనేది శక్తి వినియోగాన్ని తగ్గించడానికి తోడ్పడుతుంది. ఆర్కిటెక్చర్ పరంగా మాట్లాడితే, పగటి కాంతి అనేది ఆఫీస్ స్పేస్ స్పేషియల్ క్వాలిటీని మెరుగు పరిచేందుకు సాయపడుతుంది. అక్కడ పని చేసే వ్యక్తులు మరింత ఉత్పాదకతతో పని చేసేందుకు కూడా తోడ్పడుతుంది. అందుకే పగటి కాంతి వినియో గానికి ఇంతటి ప్రాధాన్యం ఏర్పడింది.

### డే లైటింగ్‌ను ప్రభావితం చేసే అంశాలు

లైటింగ్ డిజైన్‌ను ఏ విధంగా అమలు చేయాలి, డే లైటింగ్ డిజైన్ స్ట్రాటజీల ద్వారా డే లైటింగ్‌ను ప్రభావితం చేసే వివిధ అంశాలు, పరామితులు గురించి మొదట మాట్లాడుకుందాం. అన్నిటి కంటే ముఖ్యమైంది క్లైమేట్. అందుకే శీతోష్ణస్థితిపై ఆధారపడి డిజైన్‌ను రూపొందించాలి. గరిష్ఠ ప్రయోజనం పొందేలా దాన్ని తీర్చిదిద్దాలి. మనం హైదరాబాద్ నే గనుక ఉదాహరణగా తీసుకుంటే, ఇక్కడ ముఖ్యమైన అంశం సౌరశక్తికి సంబంధించింది. సోలార్ హీట్ గెయిన్ ను అధికం చేయడం. భవనంలో ఓపెనింగ్స్ ఉంటే స్పేసెస్ బాగా వేడి అవుతాయి. అందుకే డే లైటింగ్ స్ట్రాటజీని డిజైన్ చేసేటప్పుడు మనం శీతోష్ణస్థితిని కూడా దృష్టిలో ఉంచుకోవాలి. భవనం పొందే వేడిని తగ్గించడంపై కూడా మనం దృష్టి పెట్టాల్సి ఉంటుంది.

ఇక రెండో అంశం. నిర్దిష్ట భవనం లొకేషన్. భూమి సూర్యుడి చుట్టూ ఎలా తిరుగుతుందో మనకు తెలుసు. రుతువులను బట్టి సూర్యుడి కోణం మారుతూ ఉంటుంది. ఈ అంశా లను ఆధారంగా







చేసుకొని మనం ఓపెనింగ్ సైజులను ఆప్టిమైజ్ చేసుకోవాలి. వాటికి తగినట్లుగా షేడింగ్ డిజైన్‌లను ఉపయోగించాలి. వాటి పరామితులు కూడా ఇక్కడ కీలకంగా ఉంటాయి. ఇక మూడో అంశం సైట్ కాంటెక్స్ట్. ఇక్కడ మనం పరిసరాల్లో కొనసాగుతున్న పరిస్థితుల గురించి మాట్లాడుకుంటాం. అక్కడ బ్లాకేజెస్ (నిరోధకాలు) ఉండవచ్చు. లేదా ఎంతో ప్రకాశవంతమైన ఉపరితలాలు ఉండవచ్చు. కాంతిని బాగా ప్రతిఫలించవచ్చు. అందుకే మనం డే లైటింగ్ స్ట్రాటజీలను డిజైన్ చేసేటప్పుడు ఇలాంటి బహిర్గత అంశాలను కూడా పరిగణనలోకి తీసుకున్నామో లేదో సరి చూసుకోవాలి.

ముఖ్యమైన అంశం మరొకటి కూడా ఉంది. మనం వర్కవుట్ చేసేటప్పుడు వ్యయాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలి. పెట్టుబడులపై ప్రతిఫలాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. అది కూడా ముఖ్యమైనదే. అదే సమయంలో ఆ డిజైన్ స్ట్రాటజీలో ఉండే పర్యావరణ అంశాలను కూడా చూడాలి. ఆ తరువాత చూడాల్సింది భవనం టైపోలజీ. బిల్డింగ్ టైపాలజీ అనేది కార్యకలాపాలు, వినియోగించుకునే వారిని బట్టి మారుతూ ఉంటుందనే విషయం మనకు తెలిసిందే. ఉదాహరణకు ఒక లైబ్రరీ కోసం డే లైటింగ్ డిజైన్ అనేది చాలా వరకు చదివే ప్రక్రియల కు సంబంధించినదై ఉంటుంది. పాఠకులు కూర్చునే చోట కాంతి ఎలా పడుతుంది, దానితో పాఠకులు ఎలా సౌకర్యంగా ఉండగలుగుతారు లాంటి అంశాలపై అది ఆధారపడి ఉంటుంది. ఆ తరువాత మనం స్టాండర్డ్స్, కోడ్స్ గురించి కూడా చూడాలి. డే లైట్ డిజైనర్లకు నిర్దిష్ట ప్రమాణాలు ఉంటాయి. దాంతో పాటుగా మనం ఫెన స్ట్రేషన్ (కిటికీల అమర్పు), ఓపెనింగ్స్ సైజెస్ వంటివి కూడా చూడాలి. ఉదాహరణకు మనం ఈసీబీసీ 2017 (ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్) ను తీసుకుందాం. ఒక నిర్దిష్ట సైజులోని ఫెనస్ట్రేషన్ కు సంబంధించి ప్రమాణాలు, కోడ్స్, విభిన్న క్లైమేట్ జోన్లు, ఓపెనింగ్ ఏ దిశలో ఉంది లాంటివాటిని అర్థం చేసుకోవడంలో అది తోడ్పడుతుంది.

### స్ట్రాటజీల వర్గీకరణ

లైటింగ్ డిజైన్ స్ట్రాటజీలను అర్థం చేసుకోవడానికి గాను సాధారణ స్థాయి నుంచి సంక్లిష్టస్థాయి దాకా వాటిని నేను పాసివ్ స్ట్రాటజీలు, ఆర్కిటెక్చరల్ ఇంటర్వెన్షన్స్, టెక్నలాజికల్ ఇన్నోవేషన్స్ గా వర్గీకరించాను. పాసివ్ స్ట్రాటజీలు ఎంతో సరళమైనవిగా ఉంటాయి. చాలా వరకు అవి డిజైన్‌కు, ప్రాక్టీస్ కు సంబంధించినవే






అయి ఉంటాయి. ఆ ర్కిటెక్చురల్ ఇంటర్వెన్షన్స్ అనే వాటిని భవన నిర్మాణ సమయంలో ఉపయోగిస్తాం. టెక్నలాజికల్ ఇన్నోవేషన్స్ అనే వి అధునాతన సాంకేతికతలు. ఇవి సామర్థ్యపూర్వక డే లైటింగ్‌కు తోడ్పడుతాయి. పాసివ్ టెక్నిక్ అనేది నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా డిజైన్ లెవల్. బేసిక్ లెవల్‌లో మనం సైట్‌ను విశ్లేషించినప్పుడు రెండు ప్రధాన అంశాలు కీలక పాత్ర పోషిస్తాయి. మన ఓరియెంటేషన్, సూర్యుడి కోణం. ఈ రెండు అంశాలనూ ఒక్కచోటికి చేర్చి చూస్తే, ఆ భవనాన్ని మనం ఎలా తీర్చిదిద్దవచ్చో, ఓపెనింగ్స్ ను ఎలా రూపొందించవచ్చో అర్థం చేసుకోగలుగుతాం.

హైదరాబాద్ నే ఉదా హరణగా తీసుకుంటే, శీతోష్ణస్థితిపరంగా చూస్తే, మనం పెద్ద పెద్ద కిటికీలను ఉత్తరం వైపు పెట్టాల్సి ఉంటుంది. అదే విధంగా సోలార్ హీట్ గెయిన్ కారణంగా, దక్షిణం వైపు, నైరుతి వైపు ఉండే కిటికీలను తగ్గించాలి. భవనం దక్షిణం, నైరుతి వైపు వేడి అధికంగా ఉంటుంది. దక్షిణం, నైరుతి వైపుతో పోలిస్తే, ఉత్తర భాగం చల్లగా ఉంటుంది. రుతువులను దృష్టిలో ఉంచుకొని, సూర్యుడి కాంతి ఎలా వస్తుందో చూసుకుంటూ, లైటింగ్ డిజైన్ స్ట్రాటజీని ఎంచుకోవాల్సి ఉంటుంది. దీన్ని ఎంచుకోవడం చాలా సులభం. రంగులు ఉపయోగించడం ద్వారా వ్యక్తిగత స్థాయిలోనూ మనం ఎంతో సులభంగా చేయవచ్చు. పెయింట్ లేదా వాల్ పేపర్స్ లేదా మరే రకమైన ప్యానెల్ ను ఉపయోగించడం ద్వారా మనం ఒక గదిలోకి వచ్చే కాంతి నాణ్యతను హెచ్చుతగ్గులు చేయవచ్చు. ఉదాహరణకు తెలుపు లేదా లేత రంగులు ఉపయోగిస్తే కాంతి ప్రతిఫలిస్తుంది. కాంతి బాగా అవసరముండి, కాంతి రాలేని పక్షంలో మనం ఇలాంటి రంగులను ఎంచుకోవచ్చు. అవి భవనంలో కాంతిని ప్రతిఫలిస్తూ, కాంతిని అధికం చేస్తాయి.

ఇక ఆర్కిటెక్చరల్ ఇంటర్వెన్సన్ గురించి... కిటికీల గుండా సహజ కాంతిని పొందడం అత్యంత సరళమైన మార్గం. ఎన్నో రకాల కిటికీలు ఉంటాయి. ఫిక్స్ డ్ విండోస్ ఉంటాయి, సెగ్మెంటెడ్ విండోస్ ఉంటాయి... మరెన్నో రకాల కిటికీలు ఉంటాయి. వర్టికల్ సర్ఫేస్ లకు విండోస్ ఉన్నట్లుగానే హారిజాంటల్ ఉపరితలాలకు పైభాగంలో స్కైలైట్స్ ఉంటాయి. ఇలాంటి వాటి ద్వారా మనం తగినంత వెలుతురును పొందవచ్చు. ఇక మరో ముఖ్యమైన అంశం...దక్షిణ భారత రాష్ట్రాల్లో చాలా చోట్ల పెరడు ఉండడం మనం చూస్తుంటాం. అవి సుస్థిరదాయకతకు దోహదం చేస్తాయి. అవి సహజ కాంతిని అందించడం మాత్రమే గాకుండా, సోలార్ హీటింగ్‌ను కూడా తగ్గిస్తాయి. వేడి గాలిని బయటకు పంపేందుకు కూడా ఇవి తోడ్పడుతాయి. ఒకే సమయంలో రెండు పనులు జరుగుతాయి. అందుకే ఇది ఒక ముఖ్య మైన డిజైన్ స్ట్రాటజీగా ఉంది.

### కొంత సంక్లిష్టంగా...

ఇక తదుపరి మూడు సెట్ల ఆర్కిటెక్చరల్ ఇంటర్వెన్షన్లు కాస్తంత సంక్లిష్టమైనవి. ఇందులో మొదటిది లైట్ షెల్వ్స్. ఇది ఇంటీరియర్ లేదా ఎక్స్ టీరియర్‌గా ఉండవచ్చు. దీనికి ఫెనెస్ట్రేషన్ తో సంబంధం లేదు. విండో డిజైన్ మాత్రమే. ఇక్కడ ఏం జరుగుతుందంటే, సూర్య కాంతి దానిపై పడి, లోపలికి కొంత ప్రతిఫలిస్తుంది. మనకు ఎంత



కాంతి అవసరం అనే దాన్ని బట్టి మనం లైట్ షెల్ఫ్వ్ డిజైన్ ను ఎంచుకోవచ్చు. ఇలా లోపలికి వచ్చే కాంతి వేడిగా ఉండదు. వీ టితో వివిధ రకాల సమయాల్లో వివిధ రకాల కాంతిని పొందవచ్చు. సహజ కాంతిని హ్యాండిల్ చేయడంలో ఇదొక విధానంగా ఉంది.

ఇక తదుపరి ఉదాహరణ లోవర్స్ లేదా ఫిల్మ్‌ని ఉపయోగించడం. లోవర్ లేదా ఫిల్మ్ ఒక ఆర్కిటెక్చరల్ కాంపోనెంట్. అది కాంతి చొరబాటును తగ్గిస్తుంది. సుస్థిరదాయక పగటికాంతికి సంబంధించిన ఇంటర్వెన్షన్ ఇది. మరొకటి అక్రియం. వీటిని ప్రధానంగా మాల్స్ లాంటివాటిలో చూస్తాం. ఇవి ఒక ఫ్లోర్ కు అని గాకుండా అనేక ఫ్లోర్ లకు అవసర మైన గాలి, వెలుతురు అందిస్తాయి.

ఇక టెక్నలాజికల్ ఇన్నోవేషన్స్ విషయానికి వస్తే...ఇందులో మూడు రకాలున్నాయి. తగినంత వెలుతురు లేని పక్షంలో ఆటోమేషన్, బిల్డింగ్ మేనేజ్ మెంట్ సిస్టమ్స్, స్మార్ట్ సొల్యూషన్స్ అనేవి మనకు తోడ్పడుతాయి. వీటిలో మొదటిది ఆపెరబుల్ డివైజెస్. ఇది ఆసక్తిదాయకంగా ఉంటుంది. ఎందుకంటే వీటిని మనం ఆటోమేట్ చేయాల్సి ఉంటుంది. ఓపెనింగ్స్ ఎలా వర్క్ చేస్తాయనే విషయంలో మనం జాగ్రత్త వహించాలి. వాతావరణ పరిస్థితులకు, సూర్యుడి కోణానికి తగినట్లుగా వెలుతురు లోపలికి వస్తుంది. ఈ ఉపకరణాలు మూసుకుంటాయి, తెరుచుకుంటాయి. వీటిని స్కైలైట్స్‌తో కలిపి ఉపయోగించవచ్చు. లోవర్స్‌తో ఉండే కిటీకీల వద్ద కూడా ఉపయోగించవచ్చు. ఇటీవలి కాలంలో వచ్చిన స్మార్ట్ గ్లేజింగ్ మనం చూస్తూనే ఉన్నాం. ఇది ఎంతో సింపుల్ టెక్నిక్. సుస్థిరదాయక డేలైటింగ్ స్ట్రాటజీలకు ఇవన్నీ తోడ్పడుతాయి. ఇక చివరగా ఆక్యుపెన్సీ సెన్సర్స్. ఒక నిర్దిష్ట గదిలో లేదా స్థలంలో ఎంత మంది ఉన్నారనే దాన్ని బట్టి లైటింగ్ ఉంటుంది. ఎలాంటి కాంతి కావాలో కూడా నిర్ణయించుకోవచ్చు. ఇలాంటి వన్నీ కూడా ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ లో భాగమవుతున్నాయి. వీటన్నిటినీ వ్యక్తిగతస్థాయిలో, సామాజిక స్థాయిలో ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉంది.

అనువాదం : యన్.వి.యం ద

JBR
ARCHITECTURE COLLEGE
HYDERABAD
(Approved by Council of Architecture, New Delhi - Affiliated to JNA&FAU Hyderabad)
E-mail : jbrarchitecture@jbgroup.org.in, www.jbrachitecture.com



## 2005లో యునెస్కోచే గుర్తించబడిన


# భారతదేశంలోని మౌంటైన్ రైల్వేలు

ప్రపంచ వారసత్వ ప్రదేశంగా యునెస్కోచే 2005లో గుర్తించబడిన ఈ పర్వత (మౌంటైన్) రైల్వేలల్లో మూడు ప్రాంతాల రైల్వేలు ఉన్నాయి. మూడు రైల్వేలు సమిష్టిగా యునెస్కోచే ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించబడ్డాయి. ప్రత్యేకంగా పర్వతాల గుండా ఈ హెరిటేజ్ మార్గాలు ప్రసిద్ధి చెందాయి. ఈ ప్రయాణంలో స్వచ్ఛమైన కాలుష్యం లేని తాజా గాలిని పీల్చుకోవచ్చు.

భారతదేశంలోని పర్వత రైల్వేలు దేశంలోని ఇతర ప్రాంతాలతో ఎత్తైన ప్రాంతాలను అనుసంధానించడంలో ఉపయోగించే ఆవిష్కరణలకు అత్యుత్తమ ఉదాహరణ. ఇది మూడు రైల్వేలను కలిగి ఉంది. డార్జిలింగ్ హిమాలయన్ రైల్వే, నీలగిరి మౌంటైన్ రైల్వే మరియు కల్కా సిమ్లా రైల్వే. డార్జిలింగ్ హిమాలయన్ రైల్వే పశ్చిమ బెంగాల్‌లో ఉంది. కల్కా సిమ్లా రైల్వే పాక్షికంగా హర్యానాలో మరియు కొంత భాగం హిమాచల్ ప్రదేశ్‌లో ఉండగా నీలగిరి మౌంటైన్ రైల్వే తమిళనాడులో ఉంది.

డార్జిలింగ్ హిమాలయన్ రైల్వే 5.34 హెక్టార్ల విస్తీర్ణంలో పశ్చిమ బెంగాల్ (ఈశాన్య భారతదేశం)లో హిమాలయాల దిగువ భాగంలో ఉంది. నీలగిరి మౌంటైన్ రైల్వే 4.59 హెక్టార్ల విస్తీర్ణంలో తమిళనాడులోని నీలగిరి కొండలలో (దక్షిణ భారతదేశం) కలిగి ఉంది. కల్కా సిమ్లా రైల్వే 79.06 హెక్టార్ల విస్తీర్ణంలో హిమాచల్ ప్రదేశ్ (వాయువ్య భారతదేశం) హిమాలయ పర్వత ప్రాంతాలలో ఉంది. మూడు రైల్వేలు ఇప్పటికీ పూర్తిగా పనిచేస్తున్నాయి.

డార్జిలింగ్ హిమాలయన్ రైల్వేలో 88.48 కిలోమీటర్ల 2 అడుగుల (0.610 మీటర్లు) గేజ్ ట్రాక్ ఉంది. ఇది న్యూ జల్‌పైగురిని డార్జిలింగ్‌తో కలుపుతుంది. ఇది ఘూమ్ గుండా 2,258 మీటర్ల




ఎత్తులో వెళుతుంది. వినూత్న డిజైన్‌లో ఆరు జిగ్‌జాగ్ రివర్స్‌లు 1:31 రూలింగ్ గ్రేడియంట్‌తో మూడు లూప్‌లు ఉన్నాయి.

నిటారుగా ఉన్న గ్రేడియంట్‌ను చర్చించడానికి ప్రత్యేకమైన రాక్, పినియన్ ట్రాక్షన్ అమరికను ఉపయోగిస్తుంది.

కల్కా సిమ్లా రైల్వే, 96.6 కిలోమీటర్ల పొడవు, సింగిల్ ట్రాక్ వర్కింగ్ రైలు లింక్ 19వ శతాబ్దం మధ్య కాలంలో సిమ్లా పర్వతాల జనాభాను దూరం చేయడానికి సాంకేతిక మరియు భౌతిక ప్రయత్నాలకు చిహ్నంగా ఉంది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మల్టీ–ఆర్క్ గ్యాలరీ వంతెన ప్రపంచంలోనే అతి పొడవైన సొరంగం (నిర్మాణ సమయంలో) ఈ కలను సాకారం చేయడానికి ఉపయోగించిన అద్భుతమైన ఇంజనీరింగ్ నైపుణ్యాలకు నిదర్శనం.

ఈ రైల్వేలు కష్టతరమైన భూభాగాల ద్వారా నిర్మించిన వినూత్న రవాణా వ్యవస్థలకు అత్యుత్తమ ఉదాహరణలు. ఇవి ఆయా ప్రాంతాల సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధిపై గొప్ప ప్రభావాన్ని చూపాయి.

భారతదేశంలోని మౌంటైన్ రైల్వేలు రైల్వేలకు అత్యుత్తమ ఉదాహరణలు. 1881 మరియు 1908 మధ్య ప్రారంభింపబడిన గొప్ప అందంతో కూడిన ప్రకృతి వాతావరణంలో పర్వత భూభాగంలో ప్రభావవంతమైన రైలు మార్గం. 19వ శతాబ్దపు చివరి మరియు 20వ శతాబ్దపు ప్రారంభంలో ఇంజనీరింగ్ సంస్థ యొక్క సజీవ ఉదాహరణలుగా అవి ఇప్పటికీ పూర్తిగా పనిచేస్తున్నాయి.

బహుళ సాంస్కృతిక ప్రాంతం యొక్క సామాజిక, ఆర్థిక అభివృద్ధిపై వినూత్న రవాణా వ్యవస్థల ప్రభావానికి ఇది ఒక నమూనాగా ఉపయోగపడుతుంది. భారతదేశంలోని మౌంటైన్ రైల్వేలు దాని నిర్మాణ కాలంలోని వలసరాజ్యాల నేపథ్యంలో ఒక ముఖ్యమైన సాంస్కృతిక, సాంకేతిక బదిలీని ప్రదర్శిస్తాయి. ప్రత్యేకించి టెర్మినస్ స్టేషన్, సిమ్లా యొక్క ప్రముఖ రాజకీయ పనితీరు శాశ్వతమైన మానవ నివాసాన్ని ప్రారంభించింది. ఇది ఇప్పటికీ ప్రధాన వెక్టర్‌గా ఉంది.

19వ శతాబ్దంలో రైల్వేల అభివృద్ధి ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో సామాజిక, ఆర్థిక పరిణామాలపై తీవ్ర ప్రభావం చూపింది. భారతదేశంలోని మౌంటైన్ రైల్వేలు సాంకేతిక సమూహానికి అత్యుత్తమ ఉదాహరణలు. ఎత్తైన పర్వత ప్రాంతాలలో అభివృద్ధి యొక్క వివిధ దశలను సూచిస్తాయి. భారతీయ పర్వతాల మైదానాలు, పీఠభూములకు కనెక్ట్ ఎలా అందించబడిందనేదానికి భారతదేశంలోని మౌంటైన్ రైల్వేలు అత్యుత్తమ ఉదాహరణలు. ఈ కాలంలోని మానవ సమాజాలు పర్వత జనాభాకు సాంకేతిక మరియు భౌతిక ప్రయత్నాలకు చిహ్నంగా ఉన్నాయి. అవి బాగా నిర్వహించ బడుతున్నాయి. ఇవి పూర్తిగా పనిచేసే జీవన మార్గాలు. అవి ఒక స్ఫూర్తితో మరియు వాటి ప్రారంభంలో ఉన్న ప్రయోజనాల కోసం ఉపయోగించబడతాయి.

స్టేషన్‌లతో సహా మూడు రైల్వేల మొత్తం పొడవు ఆస్తి సరిహద్దుల్లో చేర్చబడింది. నిర్మాణ సమగ్రత నిర్వహించబడింది. లైన్ల యొక్క సాధారణ అవస్థాపన ఈ రేఖల లక్షణాలకు వాస్తవానికి దగ్గరగా ఉంది. లైన్లు క్రమపద్ధతిలో మరమ్మత్తులు నిర్వహించబడుతున్నప్పటికీ క్రియాత్మక సమగ్రత భద్రపరచబడింది. మొదటి నుండి లైన్లు పెద్ద స్థాయి మరియు శాశ్వత రవాణా కోసం ఉపయోగించబడ్డాయి. ఈ రోజు వరకు ట్రాఫిక్ సక్రమంగా, నిరంతరంగా ఉంది. ముఖ్యంగా ప్రయాణికులు మరియు పర్యాటకులకు. మౌలిక సదుపాయాలు, సాంకేతిక కార్యకలాపాలు, సామాజిక వినియోగానికి సంబంధించి ఆస్తి సాధారణంగా మంచి స్థితిలో ఉంది. ఇది దాని విలువలను తగినంతగా వ్యక్తీకరించడానికి వీలు కల్పిస్తుంది. ప్రధాన ముప్పులు వాతావరణం మరియు భౌగోళిక ప్రమాదాలు. అయితే ఇవి ఎల్లప్పుడూ మూడు రైల్వేల రోజువారీ ఆపరేషన్‌లో భాగంగా ఉంటాయి. మూడు ప్రాంతాలు సంభావ్య భూకంపాలు సంభవించే ప్రాంతాలుగా పరిగణించబడవచ్చు. అయితే కల్కా సిమ్లా రైల్వేకు సమీపంలో, ముఖ్యంగా బఫర్ జోన్‌లో అనధికార ఆక్రమణలు జరిగే ప్రమాదాలు కూడా ఉన్నాయి.

### ప్రామాణికత

రుతుపవనాల వర్షం, కొండచరియలు విరిగిపడటం మరియు రాతి–పాతాల కారణంగా క్రమం తప్పకుండా చెదిరిపోయే రైల్వే ఆపరేషన్ యొక్క అత్యంత సంఘటనాత్మక చరిత్రలో ట్రాక్‌లు మళ్లీ వేయబడ్డాయి. రిటైనింగ్ గోడలు వివిధ ప్రదేశాలలో పునర్ నిర్మించబడ్డాయి. మూడు రైల్వేలలోని వివిధ స్టేషన్ భవనాలు శతాబ్ద







కాలంలో పునర్నిర్మాణానికి లోనయ్యాయి. ముఖ్యంగా భూకంపం లేదా అగ్నిప్రమాదం వల్ల ధ్వంసమయ్యాయి. ఈ భవనాలు వాటి తాజా రూపంలో పునరుద్ధరించబడి నిర్వహించబడుతున్నాయి. తదుపరి రైల్వే సంబంధిత నిర్మాణాలు వాటి అసలు రూపంలో పునరుద్ధరించ బడ్డాయి. కొత్త రోలింగ్ స్టాక్, ఇంజన్లు ప్రవేశపెట్ట బడినప్పటికీ, మిగిలిన అసలైనవి కూడా నిర్వహించ బడుతున్నాయి. ఇందులో డార్జిలింగ్ హిమాలయన్ రైల్వే యొక్క ప్రసిద్ధ ఆక్లాస్ స్టీమ్ ఇంజన్లు ఉన్నాయి. అసలు 4-చక్రాల క్యారేజీలు, బోగీ-రకం క్యారేజీలు ఇప్పటికీ వాడుకలో ఉన్నాయి. ఈ లక్షణాలు నిరంతరం మరమ్మతులు, భాగాలను మార్చడం అవసరమవుతుంది. అయినప్పటికీ ఈ భాగాలు అసలు రూపకల్పన, నాణ్యతను కలిగి ఉండేలా జాగ్రత్తలు తీసుకోబడ్డాయి.

### రక్షణ మరియు నిర్వహణ అవసరాలు

ఈ మూడు ఆస్తుల యజమాని భారత ప్రభుత్వ రైల్వే మంత్రిత్వ శాఖ. రైల్వేలకు సంబంధించి ఇండియన్ యూనియన్ యొక్క అన్ని చట్టాలు ఆస్తికి వర్తిస్తాయి, ప్రత్యేకించి రైల్వే చట్టం (1989), సాంకేతిక రక్షణ చర్యల కోసం మరియు పబ్లిక్ ప్రాంగణాల చట్టం (1971) ప్రత్యేకించి అనధికార నివాసులను బహిష్కరించే హక్కును అందిస్తుంది. ఈ స్థానంలో ఉన్న చట్టపరమైన రక్షణ సముచితమైనది. సరిహద్దుల ఆస్తులు అలాగే బఫర్ జోన్‌లోని భూమిని అనధికారికంగా ఆక్రమించుకోవడంపై చట్టపరమైన నిబంధనలను వర్తింపజేయడానికి రైల్వే మంత్రిత్వ శాఖ ప్రయత్నాలు చేస్తోంది.

నిర్వహణకు రైల్వే మంత్రిత్వ శాఖ, సంబంధిత శాఖ కార్యాలయాలు హామీ ఇస్తాయి. భూమి, భవనాలు, ట్రాక్, వంతెనలు, సొరంగాల నిర్వహణకు సంబంధించి ఒక మూల నిధి వ్యవస్థ ఆలోచన ఉంది. ఇందులో రెండు మూడు లైన్‌ల (అంటే నీలగిరి మరియు కల్కా సిమ్లా) వాటిని బలోపేతం చేయడానికి సిఫార్సులు చేయబడ్డాయి. ఆస్తి సరిహద్దులపై నిర్మాణ లక్షణాలు, ఆక్రమణలకు సంబంధించి భారతీయ రైల్వే మంత్రిత్వ శాఖ ద్వారా వనరులు అందించబడతాయి. సందర్శకులు, ప్రయాణికుల సౌకర్యాలు కోసం రైలు సేవలు, స్టేషన్ సౌకర్యాలు, ప్లాట్‌ఫారమ్‌లు అందించబడ్డాయి. అదనంగా, ప్రత్యేక పర్యాటక రైళ్లను ఏర్పాటు చేస్తారు. మూడు రైల్వేల ప్రొఫెషనల్ సిబ్బంది, భారతీయ రైల్వే యొక్క సాంకేతిక సహాయ విభాగాలు పూర్తిగా పనిచేస్తున్నాయి. వాతావరణ, భౌగోళిక ప్రమాదాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయి. రైల్వే అధికారులు సాధారణంగా కష్ట సమయంలో జోక్యం చేసుకుంటారు. ఇది ఆస్తి పరిరక్షణ స్థితిని పర్యవేక్షించడానికి దోహదపడుతుంది. మూడు రైల్వేలు ట్రాక్, మౌలిక సదుపాయాలు, రోలింగ్ స్టాక్ మరియు స్టేషన్ల నిర్వహణకు అవసరమైన సాంకేతిక పత్రాలను కలిగి ఉన్నాయి. భారతీయ రైల్వేలు పర్వత మార్గాలపై వాతావరణ, భౌగోళిక ప్రభావాలను పరిగణించే కేంద్ర పరిశోధనా విభాగాన్ని కలిగి ఉంది. ముఖ్యంగా కొండచరియలు విరిగిపడకుండా నిరోధించడానికి రక్షణ చర్యలను ఇది సిఫార్సు చేస్తుంది.


మూడు పర్వత రైల్వేలు వాటి ప్రారంభం నుండి నిరంతరం సేవలో ఉన్నాయి. అవి మంచి సాధారణ పరిరక్షణలో ఉన్నాయి. క్రమమైన, శాశ్వత ప్రాతిపదికన నిర్వహించబడుతున్నాయి. రైల్వే

సిబ్బంది ట్రాక్ నిర్వహణ కోసం సాంప్రదాయ ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయి. ఈ లైన్ యొక్క ప్రస్తుత, భవిష్యత్తు పరిరక్షణను నిర్ధారించడానికి. సిమ్లా రైల్వే లైన్ల నిర్వహణ ప్రణాళికలను కలిగి ఉన్నాయి. ఇవి కొనసాగుతున్న లైన్ల పరిరక్షణ విలువలను నిర్ధారించే ప్రక్రియలు, అభ్యాసాలను వివరిస్తాయి. ఏది ఏమైనప్పటికీ జాబితా చేయబడిన మొదటి లైన్లు అంటే డార్జిలింగ్ రైల్వే ఇప్పటికీ ఆమోదించబడిన పరిరక్షణ నిర్వహణ ప్రణాళికను కలిగి లేదు. అదనంగా, కల్కా సిమ్లా రైల్వే స్టేషన్ భవనాలు, వాటి అనుబంధాల నిర్మాణ నిర్వహణ, ఆస్తి యొక్క అత్యుత్తమ యూనివర్సల్ విలువకు గౌరవాన్ని నిర్ధారించడానికి, తగినంతగా పరిగణనలోకి తీసుకోబడలేదు. ఈ ప్రయోజనం కోసం మధ్యస్థ కాల ప్రాజెక్ట్‌ను రూపొందించాలి. నామినేటెడ్ ప్రాపర్టీ జోన్, బఫర్ జోర్డ్ లోని భూమి ఆక్రమణలపై యాజమాన్యం అధికారులు చర్యలు తీసుకోవాలి.


నీలగిరి, కల్కా సిమ్లా రైల్వేలకు సంబంధించి నిర్వహణ ప్రణాళికలు నిర్మాణ పరిరక్షణ, కండీషన్ మానిటరింగ్ పరంగా గణనీయంగా మెరుగుపరచబడాలి. ప్రాదేశిక అధికారులను ప్రమేయం చేయడం ద్వారా, ప్రత్యేకించి విజిటర్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి అత్యుత్తమ సార్వత్రిక విలువలు రక్షించబడుతున్నాయని నిర్ధారించుకోవాలి.

### డార్జిలింగ్ హిమాలయన్ రైల్వే

- డార్జిలింగ్‌ను న్యూ జల్‌పైగురితో కలుపుతూ 88 కి.మీ పొడవైన నారో-గేజ్ డార్జిలింగ్ హిమాలయన్ రైలును టాయ్ రైలు అని పిలుస్తారు. లోకోమోటివ్‌లు 2 అడుగుల (610 మిమీ) గేజ్ ట్రాక్‌పై అనేక జిగ్‌జాగ్‌లు, లూప్‌లను ప్రయాణిస్తాయి.
- ఇది న్యూ జల్పాయిగురి వద్ద దాదాపు 330 అడుగుల నుండి డార్జిలింగ్‌లో 7,200 అడుగుల వరకు ఆరోహణను ప్రారంభించింది, ఘూమ్ 7,500 అడుగుల ఎత్తైన రైలు స్టేషన్‌గా ఉంది.
- భారతదేశంలోని ప్రశాంతమైన హిల్ స్టేషన్లలో ఒకటైన డార్జిలింగ్, పంతొమ్మిదవ శతాబ్దం ప్రారంభంలో సిక్కిం రాజ్యానికి చెందినది. శానిటోరియం ఏర్పాటు కోసం దీనిని 1835లో బ్రిటిష్ వారు స్వాధీనం చేసుకున్నారు.
- ఏడాది పొడవునా చల్లని వాతావరణం కారణంగా, డార్జిలింగ్ వారికి వేసవి విడిది కేంద్రంగా మారింది. అయినప్పటికీ, డార్జిలింగ్ కొండలు మరియు సిలిగురి మైదానాల మధ్య కనెక్టివిటీ కేవలం గుర్రపు బండి సేవలకు మాత్రమే పరిమితం చేయబడింది.
- 1878లో, తూర్పు బెంగాల్ రైల్వే యొక్క ఏజెంట్, ఫ్రాంక్లిన్ ప్రెస్టేజ్ సిలిగురి, డార్జిలింగ్ మధ్య రైలు మార్గాన్ని రూపొందించడానికి బెంగాల్ ప్రభుత్వానికి ఒక ప్రతిపాదన చేసాడు.
- ఈ ప్రతిపాదనను బెంగాల్ లెఫ్టినెంట్ గవర్నర్ ఆష్లే ఈడెన్ ఆమోదించిన తర్వాత 1879లో నిర్మాణం ప్రారంభమైంది.
- సాంప్రదాయ పద్ధతులను ఉపయోగించి డార్జిలింగ్ కొండ భూభాగంలో రైల్వే ట్రాక్‌ను నిర్మించడం ఒక స్మారక పని. కాబట్టి, వాలులపై నిటారుగా ఉన్న పర్వతాలను ఎక్కడానికి రైళ్లకు లూప్‌లు మరియు జిగ్‌జాగ్‌లు సృష్టించబడ్డాయి.
- మూడు ఫంక్షనల్ లూప్‌లు ఉన్నాయి. బటాసియా లూప్, చునాభట్టి మరియు అగోనీ పాయింట్. బటాసియా లూప్ ఘుమ్ దిగువన ఉంది. డార్జిలింగ్‌లో సందర్శించడానికి ఉత్తమమైన ప్రదేశాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఇది మధ్యలో వార్ మెమోరియల్‌తో అభివృద్ధి చెందుతున్న తోటను కలిగి ఉంది.
- సిలిగురి నుండి కుర్సియోంగ్ మార్గం ఆగస్టు 1880లో ప్రారంభించబడింది. జూలై 1881 నాటికి అది డార్జిలింగ్ వరకు పొడిగించబడింది. డిహెచ్ఆర్ రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో యుద్ధ సామాగ్రి, సైన్యాన్ని రవాణా చేయడానికి కూడా ఉపయోగించబడింది.
- దీనిని 1951లో భారత ప్రభుత్వం కొనుగోలు చేసింది. అప్పటి నుంచి భారతీయ రైల్వేలు దీనిని నిర్వహిస్తోంది.
- 1962లో, ఇది న్యూ జల్పాయిగురితో అనుసంధానం చేయడానికి సిలిగురి దాటి విస్తరించబడింది. భారతదేశంలోని మూడు పర్వత రైల్వేలలో, డార్జిలింగ్ హిమాలయన్ రైల్వే 1999లో ప్రపంచ







వారసత్వ ప్రదేశంగా గుర్తించబడిన మొదటిది.

- పర్యాటక ప్రేమికులు ఎప్పుడైనా ప్రయాణించగలిగే అత్యంత సుందరమైన రైలు ప్రయాణాలలో ఇది ఒకటి. డార్జిలింగ్‌కు వెళ్లే మార్గంలో, రైలు పచ్చని కొండలు, టీ ఎస్టేట్‌లతో నిండిన అందమైన కుగ్రామాల గుండా వెళుతుంది. న్యూ జల్పాయిగురి నుండి డార్జిలింగ్ వరకు, ఇది దాదాపు 7.5 గంటల సుదీర్ఘ ప్రయాణం.
- రైలు నెమ్మదిగా కదులుతున్నప్పుడు, కదులుతున్న రైలు నుండి పరిసరాల యొక్క అద్భుతమైన ఛాయాచిత్రాలను తీయవచ్చు.
- రైలు ముందుకు మరియు వెనుకకు కదలిక ఒక మధురానుభూతి.
- ఇది బటాసియా లూప్ వద్ద 10 నిమిషాల పాటు నిలిచిపోతుంది. మీరు బటాసియా లూప్ నుండి కాంచనజంగా పర్వతం యొక్క మంచుతో నిండిన శిఖరాల యొక్క అద్భుతమైన వీక్షణలను ఆస్వాదించవచ్చు.


### నీలగిరి మౌంటైన్ రైల్వే

- నీలగిరి మౌంటైన్ రైల్వే – భారతదేశంలోని సుందరమైన పర్వత రైల్వేలలో ఒకటి. భారతదేశంలోని ఏకైక ర్యాక్ రైల్వేగా ప్రసిద్ధి చెందిన నీలగిరి మౌంటైన్ రైల్వే మెట్టుపాళయంను తమిళనాడు లోని ఊటీతో కలుపుతుంది. ఇది నిటారుగా ఉన్న పర్వతాలను అధిరోహించడానికి రాక్, పినియన్ అమరికను ఉపయోగిస్తుంది మరియు ఇంజనీరింగ్ యొక్క గొప్ప ఫీట్‌గా పరిగణించ బడుతుంది.
- ఈ 1,000 మి.మీ మీటర్-గేజ్ రైల్వేలో రైళ్లు మెట్టుపాళయంలోని 1,080 అడుగుల నుండి ఊటీలో 7,350 అడుగుల వరకు 46 కి.మీ దూరం ప్రయాణిస్తాయి.
- నీలగిరి మౌంటైన్ రైల్వేను బ్రిటీషర్లు వేసవిలో ఉక్కిరిబిక్కిరి చేసే వేడి నుండి తప్పించుకోవడానికి దిగువ మైదానాలతో ఎత్తైన పట్టణాలను అనుసంధానించడానికి నిర్మించారు.
- ఎన్ఎంఆర్ యొక్క మొదటి రైల్వే లైన్ 1899లో ప్రారంభించ బడింది. ఇది మెట్టుపాళయంను కూనూర్‌తో కలుపుతుంది. ఇది 1908లో ఊటీ (ఉదకమండలం) వరకు విస్తరించబడింది.
- ప్రారంభంలో, మద్రాస్ రైల్వే కంపెనీ ఎన్ఎంఆర్ యొక్క వాణిజ్య కార్యకలాపాలను నిర్వహించింది. తరువాత దానిని దక్షిణ భారత రైల్వే సంస్థ కొనుగోలు చేసింది.
- స్వాతంత్ర్యానంతరం ఇది భారతీయ రైల్వేలో భాగమైంది. దక్షిణ రైల్వే దాని రోజువారీ కార్యకలాపాలు, నిర్వహణకు బాధ్యత వహిస్తుంది.
- మెట్టుపాళయం నుండి ఊటీకి రైలు ప్రయాణం మరపురానిది. మెట్టుపాళయం–కూనూర్ మార్గంలో, ఇది విచిత్రమైన ఆవిరి లోకోమోటివ్‌లను కలిగి ఉంది. దానికి మించి, ఊటీ వరకు డీజిల్ ఇంజిన్‌లు ఉన్నాయి.
- రైలు పట్టాల వెంబడి దూసుకుపోవడం ప్రారంభించినప్పుడు, దట్టమైన అడవులు, మనోహరమైన తేయాకు తోటలు, లోతైన లోయలతో కూడిన విస్మయపరిచే ప్రకృతి అందాలతో పరవశించి పోతారు.
- 250 వంతెనలు, 16 సొరంగాలు, 100 కంటే ఎక్కువ వంపుల గుండా ప్రయాణిస్తూ, మీరు జీవితాంతం ఆదరించే అద్భుతమైన రైడ్‌ను అందిస్తుంది. మెట్టుపాళయం నుండి ఊటీ చేరుకోవడానికి దాదాపు 5 గంటల సమయం పడుతుంది.

### కల్కా సిమ్లా రైల్వే (కెఎస్ఆర్)

- భారతదేశంలోని చిత్రమైన మౌంటైన్ రైల్వేలలో కల్కా సిమ్లా రైల్వే ఒకటి. హిమాలయాల దిగువన ఉన్న సిమ్లా, వలస భారతదేశానికి వేసవి రాజధాని. సిమ్లాను భారతీయ రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానించడానికి కల్కా సిమ్లా రైల్వేను బ్రిటిష్ వారు నిర్మించారు.
- ఇది 2 అడుగుల 6 అంగుళాలు (762 మిమీ) వెడల్పు గల





ట్రాక్ వెడల్పుతో నారో-గేజ్ రైల్వే లైన్. హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లా నుండి హర్యానాలోని కల్కా వరకు రైలు ప్రయాణం దాదాపు 96 కి.మీ.

- 1864లో సిమ్లా (అప్పటి సిమ్లా) భారతదేశానికి వేసవి రాజధానిగా మారడంతో, బ్రిటీష్ అడ్మినిస్ట్రేషన్ అక్టోబర్ నుండి ఏప్రిల్ మధ్య ప్రతి సంవత్సరం సిమ్లాకు తమ మొత్తం అధికార వ్యవస్థను తరలించాల్సిన అవసరం ఉంది.
- ఏది ఏమైనప్పటికీ, సిమ్లాను రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానించే ఆలోచన 1898 వరకు కార్యరూపం దాల్చలేదు. 1898లో బ్రిటీష్ సామ్రాజ్యం ద్వారా కల్కా సిమ్లా రైల్వే లైన్‌ను నిర్మించే కాంట్రాక్టును ఢిల్లీ-అంబాలా-కల్కా రైల్వే కంపెనీకి అందించింది.
- రైల్వే ట్రాక్‌ను నిర్మించడానికి దాదాపు 5 సంవత్సరాలు పట్టింది మరియు రైలు సేవలు 1903లో ప్రారంభమయ్యాయి. కల్కా సిమ్లా రైల్వే లైన్‌లో నడుస్తున్న రైళ్లను ముద్దుగా టాయ్ ట్రైన్ అని పిలుస్తారు.
- కల్కా నుండి సిమ్లాకు వెళ్ళే మార్గంలో ఇది 102 సొరంగాలు, 869 వంతెనలు, 900 కంటే ఎక్కువ పదునైన వంపులను దాటుతుంది. ఆవిరి లోకోమోటివ్‌లు దశలవారీగా నిలిపివేయ బడినందున ఈ మార్గంలో డీజిల్ ఇంజిన్‌లు మాత్రమే ఉన్నాయి.
- ఈ కొండ రైల్వే కల్కా (2,100 అడుగులు) నుండి సిమ్లా (6,800 అడుగులు) వరకు 96 కి.మీ ప్రయాణంలో అత్యంత నిటారుగా ఉంది.
- ఇది సాధారణ రైలు ప్రయాణంలో అరుదుగా ఉండే సొరంగాలు, వయాడక్ట్‌లు, నిటారుగా ఉండే వొంపుల ద్వారా థ్రిల్లింగ్ రైడ్‌ను అందిస్తుంది. ప్రయాణించిన రైలును బట్టి ప్రయాణ సమయం 4 నుండి 6 గంటల మధ్య మారుతూ ఉంటుంది.
- ఈ మార్గంలో రైళ్లు కనో బ్రిడ్జ్ అని పిలువబడే భారతీయ రైల్వేలోని ఎత్తైన ఆర్చ్ గ్యాలరీ వంతెనను దాటుతాయి. 23 మీటర్లు (75 అడుగులు) ఎత్తులో సెట్ చేయబడింది. ఇది 34 ఆర్చ్‌లతో 4-అంచెల గోతిక్-శైలి వంతెన. రైలు ఈ స్ట్రెచ్ గుండా వెళు తున్నప్పుడు ప్రయాణికులు పరిసరాలపై, వంతెనపై అద్భుతమైన దృశ్యాలను చూడవచ్చు.

-సువేగా, m : 9030 6262 88
e: desk.deccan@gmail.com






# తెలంగాణ ఇక అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ కేంద్రం

- నాలుగు నెలల్లోనే అత్యాధునిక, అంతర్జాతీయ సౌకర్యాలు
- సింగపూర్ సెంటర్ కంటే గొప్పగా ఐఏఎంసీ
- ఇక కేసులు విదేశీ సెంటర్లకు వెళ్లడం తగ్గుతుంది
- ఇక్కడికి జాతీయ, అంతర్జాతీయ వినియోగదారులు వస్తారు
- ప్రారంభానికి ముందే లలిత్ మోదీ కేసు సిఫారసు చేశాం
- కుటుంబ వివాదాల పరిష్కారానికి ఐఏఎంసీకి వెళ్లాలని చెప్పాం
- గ్లోబల్ సిటీగా అర్హతలూ ఉండడం వల్లే హైదరాబాద్‌కు ఐఏఎంసీ
- ఐఏఎంసీ హైదరాబాద్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీజేఐ రమణ
- రాష్ట్రంలో జరిగే కాంట్రాక్టులూ ఇక్కడికే.. ఆర్డినెన్స్ జారీ చేస్తాం
- జస్టిస్ రమణ దీవెన ఫలితమే రాజధానికి ఐఏఎంసీ: కేసీఆర్

హైదరాబాద్‌కు అనుకూలంగా నేను ఏ నిర్ణయాలు తీసుకోలేదు. దానికున్న అర్హతల కారణంగానే అన్ని కేంద్రాలు ఇక్కడికి వస్తున్నాయి. ఉత్తర, దక్షిణ భారతానికి హైదరాబాద్ వారధిలా ఉంది. వివిధ భాషలు, సంస్కృతులు, మతాల ప్రజలు ఇక్కడ ఉన్నారు. అన్నింటికన్నా మిన్నగా ఇక్కడి ప్రజలు సాదరంగా ఆహ్వానించే సాటి లేని గొప్ప మనస్తత్వం కలిగిన వారు.

**– సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ**

### ప్రచారం చేసుకోవట్లేదు అంటున్నారు

"అంతర్జాతీయ ప్రమాణాలకు మించి హైదరాబాద్ పురోగమిస్తోంది. ఈ మధ్య విదేశాల్లోని చాలా మంది స్నేహితులు చెప్పారు. మీరు హైదరాబాద్‌లో చాలా చేస్తున్నారు. కానీ, ప్రచారం చేయడం లేదని ఫిర్యాదు చేస్తున్నారు. సింగపూర్ నుంచి వచ్చిన ప్రతినిధులు కూడా హైదరాబాద్‌ను సందర్శించి.. మీరు ప్రమోట్ చేయడం లేదంటున్నారు."

**– ముఖ్యమంత్రి కేసీఆర్**





"హైదరాబాద్ ఐఏఎంసీ ఏర్పాటుతో ఆర్బిట్రేషన్, మీడియేషన్ విషయంలో మన దేశం అంతర్జాతీయ కేంద్రంగా మారుతుంది. ఢిల్లీ, ముంబైల్లో ఆర్బిట్రేషన్ సెంటర్లు ఉన్నా.. జాతీయ, అంతర్జాతీయ పార్టీలు ఇంకా విదేశాల్లోని అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ కేంద్రాలైన లండన్, సింగపూర్‌కే వెళుతున్నాయి. హైదరాబాద్ సెంటర్‌లో అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో విదేశాల్లోని ఆర్బిట్రేషన్ సెంటర్లకు వెళ్లడం తగ్గుతుంది. జాతీయ, అంతర్జాతీయ వినియోగదారులు హైదరాబాద్‌కు వస్తారు. ఈ సెంటర్‌కు వచ్చే కేసులు పెరుగుతాయి" అని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ వ్యాఖ్యానించారు. దేశ, విదేశాలకు చెందినవారు ఆర్బిట్రేషన్ కోసం ఇక నుంచి హైదరాబాద్ ఐఏఎంసీ వైపు చూస్తారని జస్టిస్ ఎన్వీ రమణ ధీమా వ్యక్తం చేశారు. అన్ని రకాల కుటుంబ, వాణిజ్య వివాదాల పరిష్కారానికి ఐఏఎంసీ హైదరాబాద్ గొప్ప కేంద్రంగా నిలుస్తుందని ఆకాంక్షించారు. దేశంలోని గొప్ప నగరాల్లో హైదరాబాద్ ఒకటని, ఇటువంటి నగరంలో ఏర్పాటు చేయడం కూడా ఐఏఎంసీకి మరో ఆకర్షణ అని చెప్పారు. హైదరాబాద్‌లోని నానక్‌రాం గూడలోని ఫీనిక్స్ వీకే టవర్స్‌లోని 21, 22 అంతస్తులలో ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్ (ఐఏఎంసీ)ను ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు.

> హైదరాబాద్ నగరాన్ని ఎంపిక చేయడం పట్ల కొంత వివక్ష చూపానని నన్ను నిందిస్తారేమో! కానీ, నిజాయితీగా చెప్పాలంటే దేశంలోని గొప్ప నగరాల్లో హైదరాబాద్ ఒకటి. వాణిజ్య, వ్యాపారాలకు గొప్ప డెస్టినేషన్‌గా ఉంది. ఇలాంటి గొప్ప నగరమైన హైదరాబాద్ కీర్తిని పెంపొందించే విధంగా నా వంతు కృషి చేయడం నాకు గర్వకారణంగా ఉంది.
>
> **– సీజే ఎన్వీ రమణ**

ఐఏఎంసీ ప్రారంభోత్సవంలో భాగంగా సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన పత్రాలను సీజేఐ ఎన్వీ రమణకు సీఎం కేసీఆర్ అందజేశారు. ఈ సందర్భంగా సీజేఐ మాట్లాడుతూ.. తన సొంత నగరం కాబట్టి హైదరాబాద్‌ను ఎంపిక చేశానని అనుకుంటారేమోనని, గ్లోబల్ సిటీ అయిన హైదరాబాద్‌కు అన్ని అర్హతలూ ఉండడం వల్లే ఐఏఎంసీ ఇక్కడికి వచ్చిందని తెలిపారు. "హైదరాబాద్ నగరాన్ని ఎంపిక చేయడం పట్ల కొంత వివక్ష చూపానని నన్ను నిందిస్తారేమో! కానీ, నిజాయితీగా చెప్పాలంటే దేశంలోని గొప్ప నగరాల్లో హైదరాబాద్ ఒకటి. వాణిజ్య, వ్యాపారాలకు గొప్ప డెస్టినేషన్‌గా ఉంది. ఇలాంటి గొప్ప నగరమైన హైదరాబాద్ కీర్తిని పెంపొందించే విధంగా నా వంతు కృషి చేయడం నాకు గర్వకారణంగా ఉంది. హైదరాబాద్‌కు అనుకూలంగా నేను ఏ నిర్ణయాలు తీసుకోలేదు. దానికున్న అర్హతల కారణంగానే అన్ని కేంద్రాలు ఇక్కడికి వస్తున్నాయి. అన్నింటికన్నా మిన్నగా ఇక్కడి ప్రజలు సాదరంగా ఆహ్వానించే సాటి లేని గొప్ప మనస్తత్వం కలిగిన వారు" అని వివరించారు.

### అనతి కాలంలోనే కల సాకారం

ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవ, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అనతి కాలంలోనే కల సాకారమైంది. ఆగస్టు నాటికి ఎంవోయూ, ట్రస్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ పూర్తికావడం, కేవలం నాలుగు నెలల్లోనే ఐఏఎంసీ హైదరాబాద్‌ను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని సీజేఐ ఎన్వీ రమణ అన్నారు. "ఈ కార్యక్రమంలో సీఎం కేసీఆర్ సైతం పాల్గొనడం సంతోషకరం. నేను సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జూన్ 12న హైదరాబాద్ వచ్చాను. అప్పుడే ఐఏఎంసీ సెంటర్ గురించి చెప్పాను. సీఎం కేసీఆర్ చాలా వేగంగా స్పందించారు. నాలుగు నెలల్లోనే అత్యాధునిక సౌకర్యాలతో కూడిన కేంద్రం అందుబాటులోకి వచ్చింది. సింగపూర్ ఆర్బిట్రేషన్ సెంటర్ కంటే గొప్పగా ఉందని చాలామంది చెబుతున్నారు. తక్కువ సమయంలో ఇంత గొప్ప కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకు రావడం రాష్ట్ర ప్రభుత్వ గొప్పదనం" అని కొనియాడారు. 15 రోజుల కిందటే ఐఏఎంసీ పరిచయ సదస్సు నిర్వహించుకున్నామని గుర్తు చేశారు. ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్‌కు భారత్‌లో చాలా చరిత్ర ఉందన్నారు. 1995లో అప్పటి ప్రధాని పీవీ నర్సింహారావు ఢిల్లీలో అంతర్జాతీయ ఏడీఆర్ సెంటర్‌ను ప్రారంభించారని, తక్కువ ఖర్చుతో ప్రభావశీలమైన వివాద పరిష్కార వ్యవస్థ అందుబాటులో ఉంటేనే ఏ ప్రజాస్వామ్యానికైనా మనుగడ ఉంటుందని అప్పట్లో చెప్పారని గుర్తు చేశారు. ఆర్థిక సరళీకరణ విధానాల కారణంగా ప్రత్యామ్నాయ పరిష్కార వేదిక (ఏడీఆర్) అవసరం ఏర్పడిందని, దానికి అనుగుణంగానే ఆర్బిట్రేషన్ అండ్ కన్సీలియేషన్ యాక్ట్ వచ్చిందని వివరించారు. "ఐఏఎంసీ ఏర్పాటు అందరం కలిసి ఉమ్మడిగా సాధించిన విజయం. ప్రపంచంలో గొప్ప






మీడియేషన్ సెంటర్లలో ఐఏఎంసీ ఒకటిగా ఉంటుంది. ప్రారంభం నుంచీ దీనికి అండగా ఉన్న సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు. ఏదైనా సవాల్‌గా తీసుకుంటే సాధించే వరకూ వదలరనే పేరు కేసీఆర్‌కు ఉంది. ఆయన సంకల్పం వల్లే ఈ కేంద్రాన్ని ఈరోజు ప్రారంభించాం" అని తెలిపారు.

**లలిత్ మోదీ కుటుంబ వివాద పరిష్కారానికి..**

హైదరాబాద్ ఐఏఎంసీ సెంటర్‌ను ప్రారంభించడానికి రెండు రోజుల ముందు జస్టిస్ హిమా కోహ్లి సైతం సభ్యురాలిగా ఉన్న తమ ధర్మాసనం ఎదుటకు లలిత్ మోదీ కుటుంబ వివాదం వచ్చిందని, మీడియేషన్‌కు వెళ్లాలని తాము సూచించామని, దానికి వారు అంగీకరించారని సీజేఐ ఎన్వీ రమణ చెప్పారు. ఐఏఎంసీ హైదరాబాద్ సేవలు సైతం ఉపయోగించుకోవాలని వారికి సూచించామన్నారు. "ప్రారంభానికి ముందే ఒక కేసు వచ్చింది. ఐఏఎంసీకి రావడానికి చాలా కేసులు సిద్ధంగా ఉన్నాయని జస్టిస్ ఎల్.నాగేశ్వర్ రావు చెప్పారు. తెలంగాణ, ఏపీ చీఫ్ జస్టిస్‌లు ఇక్కడే ఉన్నారు. ఏమైనా మధ్యవర్తిత్వం కేసులు ఉంటే ఇక్కడికే సిఫారసు చేయాలని కోరుకుంటున్నాం. తక్కువ ఖర్చు, ప్రభావశీలమైన పరిష్కారం ఉండే ఈ సెంటర్ ఆసియాతోపాటు ప్రపంచంలోనే గొప్ప ఆర్బిట్రేషన్ సెంటర్‌గా ఎదుగుతుంది" అని ఆకాంక్షించారు.

> ఐఏఎంసీ పరిచయ కార్యక్రమంలో సీజేఐ ఎన్వీ రమణ గారు తెలుగులో మాట్లాడారు. ఆయనను చూసి నేను తెలుగులో మాట్లాడుతున్నాను. మనందరం గర్వించే స్థాయిలో భారత న్యాయ వ్యవస్థ శిఖరంగా ఉన్న సీజేఐ ఎన్వీ రమణ ఐఏఎంసీ ఏర్పాటులో ప్రధాన భూమిక పోషించారు. మీరందరూ చప్పట్లతో ఆయన కృషిని అభినందించాలి.
>
> **– సీఎం కేసీఆర్**

**రాష్ట్రంలో జరిగే కాంట్రాక్టులు ఇక్కడికే వచ్చేలా చట్టాలు మారుస్తాం: కేసీఆర్**

రాష్ట్రంలో జరిగే కాంట్రాక్టులు ఐఏఎంసీకే వచ్చేలా చట్టాలను సవరిస్తామని, అందుకనుగుణంగా ఆర్డినెన్స్‌ను జారీ చేస్తామని సీఎం కేసీఆర్ తెలిపారు. "ఐఏఎంసీ పరిచయ కార్యక్రమంలో సీజేఐ ఎన్వీ రమణ గారు తెలుగులో మాట్లాడారు. ఆయనను చూసి నేను తెలుగులో మాట్లాడుతున్నాను. మనందరం గర్వించే స్థాయిలో భారత న్యాయ వ్యవస్థ శిఖరంగా ఉన్న సీజేఐ ఎన్వీ రమణ ఐఏఎంసీ ఏర్పాటులో ప్రధాన భూమిక పోషించారు. మీరందరూ చప్పట్లతో ఆయన కృషిని అభినందించాలి. జస్టిస్ రమణ హైదరాబాద్‌లో ప్రాక్టీస్ చేసి ఇక్కడే ఎదిగారు. తాను ఎదిగిన ప్రాంతానికే ఐఏఎంసీని తీసుకు రావాలని ఆయన కృషి చేశారు. వారి దీవెన ఫలితమే ఐఏఎంసీ" అని వివరించారు. త్వరితగతిన ఐఏఎంసీకి కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిన పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్, సీఎస్, పరిశ్రమల శాఖ కార్యదర్శికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ సెంటర్ అభివృద్ధికి జస్టిస్ హిమా కోహ్లి, జస్టిస్ రవీంద్రన్, జస్టిస్ లావు నాగేశ్వర్ రావు చాలా ఆసక్తి చూపారని గుర్తు చేశారు.

"భవిష్యత్తులో అనేక రంగాల్లో హైదరాబాద్ ప్రపంచస్థాయి డెస్టినేషన్ కాబోతోంది. అనేక కారణాల వల్ల కోర్టుల్లో కేసుల పరిష్కారం ఆలస్యమవుతోంది. ఆర్బిట్రేషన్ అనేది అంతర్జాతీయంగా ఫ్యాషన్‌గా మారింది. అలాంటి సెంటర్ హైదరాబాద్‌లో రావడం.. అందుకు జస్టిస్ రమణ దీవెనలు ఉండడం గర్వకారణం. దీనికి గొప్ప భవిష్యత్తు ఉంది" అని చెప్పారు. సెంటర్ ప్రారంభానికి ముందే చాలా పెద్ద కేసు రావడం సంతోషకరమైన విషయమని, సీజేఐగా ఎన్వీ రమణ ఉన్న కాలంలోనే చాలా కేసులు ఈ సెంటర్ వస్తాయని, తద్వారా ఈ సెంటర్‌కు గొప్ప పేరు వస్తుందని ఆకాంక్షించారు. "రాష్ట్రంలో ప్రభుత్వంతో జరిగే కాంట్రాక్టులు, ప్రైవేటు కాంట్రాక్టులు, పెద్ద పెద్ద పరిశ్రమలతో జరిగే ఒప్పందాలు ఈ సెంటర్‌కే వచ్చేలా రాష్ట్ర చట్టాలను సవరించాల్సి ఉంది. ఈ విషయంలో మా సీఎస్‌కు గైడెన్స్ ఇవ్వాలని జస్టిస్ ఎల్.నాగేశ్వర్ రావుకు విజ్ఞప్తి చేశాం. చట్టాల్లో మార్పుల కోసం వెంటనే ఆర్డినెన్స్ తెస్తాం" అని వివరించారు. చేతులు జోడించి సీజేఐ ఎన్వీ రమణకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని సీఎం కేసీఆర్ అన్నారు.

> **త్వరితగతిన ఐఏఎంసీకి కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిన పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్, సీఎస్, పరిశ్రమల శాఖ కార్యదర్శికి అభినందనలు తెలియజేశారు.**

**ఈ కేంద్రాన్ని ప్రోత్సహించండి : జస్టిస్ నాగేశ్వరరావు**

ఆర్బిట్రేషన్‌తో పరిష్కరించుకోవాలని చెబుతూ హైదరాబాద్ కేంద్రానికి వెళ్లాలని లలిత్ మోడీ కుటుంబానికి చెందిన కేసు విచారణ సందర్భంగా షరతు విధించాం. అలా కేంద్రం ప్రారంభం కాకముందే పెద్ద కేసు వచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రధాన న్యాయ మూర్తులు, న్యాయమూర్తులు ఆర్బిట్రేషన్‌కు పార్టీలను సుదూర ప్రాంతాలకు




### హనుమకొండలో రూ. 23 కోట్లతో నూతన భవన సముదాయం నిర్మాణం

# 10 కోర్టుల సముదాయ భవనం ప్రారంభించిన సీజే

తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అభినందించారు. కోర్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిధులు ఇవ్వకపోయినా రాష్ట్ర ప్రభుత్వం ఈ కోర్టును నిర్మించడం అభినందనీయమని కొనియాడారు. ముందుగా కాళోజీ నారాయణ రావు కవితలను చదివి వినిపిస్తూ సీజేఐ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తెలుగులో మాట్లాడటం గర్వంగా ఉందన్నారు. ఓరుగల్లుతో తనకు ఎంతో విడదీయరాని బంధం ఉందని తెలిపారు. ప్రగతిశీల ఉద్యమాలకు పుట్టినిల్లు ఓరుగల్లు అని అన్నారు. "నా తెలంగాణ కోటి రతనాల వీణ" అంటూ దాశరథి శతకాన్ని ఈ సందర్భంగా సీజేఐ ఎన్వీ రమణ గుర్తు చేశారు.

### హనుమకొండలో కోర్టు భవనాల సముదాయం ప్రారంభం

హనుమకొండ జిల్లాలో కోర్టు భవనాల సముదాయాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ ఆదివారం (18.12.21) ఉదయం ప్రారంభించారు. ఆపై కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హనుమడు, కొండడు శిలను సీజేఐ ఎన్వీ రమణ ఆవిష్కరించారు. కోర్టు భవన సముదాయంతో పాటు ఫ్యామిలీ కోర్టు, ఫోక్సో కోర్టు భవనాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సతీష్ చంద్ర శర్మ, హైకోర్టు న్యాయమూర్తి నవీన్ రావు పాల్గొన్నారు. చారిత్రక వరంగల్ జిల్లా కోర్టు నూతన హంగులను సంతరించుకుంది. కోర్టు ప్రాంగణంలో రూ. 23.30 కోట్ల వ్యయంతో న్యాయ భవన సముదాయాన్ని నిర్మించారు. ఈ నూతన భవనాల నిర్మాణంతో అదనపు సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. రూ.21.65 కోట్లతో సువిశాలమైన భవన సముదాయాన్ని నిర్మించగా రూ. కోటి వ్యయంతో పార్కింగ్, అంతర్గత సీసీ రోడ్లు, లాన్‌ను ఏర్పాటు చేశారు. మరో రూ. 65 లక్షలతో కోర్టు ప్రాంగణంలోనే శిశు సంక్షేమ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు.

సీనియర్ సివిల్ న్యాయస్థాన హాలు పోక్సో కోర్టుగా మార్చారు. లైంగికదాడుల కేసుల్లో విచారణకు వచ్చేవారు కనపడకుండా ఏర్పాట్లు



చేశారు. చిన్నారులు, తల్లిదండ్రులు, కక్షిదారులు కనపడకుండా ప్రత్యేక ద్వారం ఏర్పాటు చేశారు. విచారణ కోసం ప్రత్యేక గదులను అందుబాటులోకి తెచ్చారు. ప్రవేశ మార్గం వద్ద ఆకట్టుకునే రీతిలో కాకతీయ కళాతోరణం, కోర్టులోనికి వెళ్లే మార్గంలో పూల మొక్కలు, సందేశాత్మక చిత్రాలను డిజైన్ చేశారు. చిన్నారులు ఆడుకునేందుకు అనువైన వాతావరణం ఏర్పాటు చేశారు.

కొత్త న్యాయ భవన సముదాయంలో పది కోర్టులను ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, మొదటి అదనపు సివిల్ జడ్జి కోర్టుతో పాటు రెండవ, మూడవ, నాల్గవ, అయిదవ, ఆరవ, ఏడవ అదనపు సివిల్ జడ్జి కోర్టులు వీటిలో ఉన్నాయి. వీటితో పాటు ఇదే భవనంలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కోర్టు, పీసీఆర్ కోర్టును కూడా ఏర్పాటు చేస్తారు. ప్రస్తుతం ఉన్న నిజాం కాలం నాటి పాత భవనంలో ప్రిన్సిపల్ జిల్లా జడ్జి కోర్టుతో పాటు నాలుగు అదనపు జిల్లా కోర్టులను కొనసాగిస్తారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టులను పాత సబ్ కోర్టు భవనంలోనే యథావిధిగా కొనసాగిస్తారు. ఫ్యామిలీ కోర్టును ప్రస్తుతం ఉన్న ప్రత్యేక భవనంలో కొనసాగిస్తారు. ప్రస్తుతం ఉన్న పాత మూడవ అదనపు మున్సిఫ్ కోర్టు (నక్సలైట్ ప్రత్యేక కోర్టు) భవనాన్ని శిశు సంక్షేమ కేంద్రంగా మార్చారు. 1,23,980 చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన భవనాన్ని నిర్మించారు.

### ఐఏఎంసీ గొప్పదనాన్ని విదేశాల్లో ప్రచారం చేస్తాం : కేటీఆర్

**దుర్గం చెరువు సందర్శనకు రావాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సతీష్‌చంద్ర శర్మను మంత్రి కేటీఆర్ ఆహ్వానించారు. దేశంలో అతి పెద్ద అమెజాన్ వ్యాపార కేంద్రం ఇక్కడ ఉందని న్యాయమూర్తులకు వివరించారు. ఐఏఎంసీ గొప్పదనాన్ని విదేశాల్లో ప్రచారం చేస్తామని, త్వరలో దావోస్ వెళ్తున్నామని అక్కడ ఈ కేంద్రం గురించి వివరిస్తామన్నారు.**

పంపకుండా అనుకూలంగా ఉన్న ఈ కేంద్రానికి సిఫారసు చేయాలని కోరుతున్నా. విదేశీ ఆర్బిట్రేషన్లు కూడా ఇక్కడికి వస్తున్నట్లు తెలిపారు. ఈ కేంద్రం ఏర్పాటుకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

– కట్టా ప్రభాకర్, m : 8106721111
e: akumarkatta@gmail.com



# వారసత్వ సంపద పెంబర్తి హస్తకళ

భారతదేశం, సంస్కృతి, నాగరికత యొక్క మూలాధారం, సాంప్రదాయ కళలు, చేతిపనుల యొక్క గొప్ప మూలం. ఇది శతాబ్దాలుగా కొనసాగుతూ, ప్రామాణికమైన, వినూత్నమైన, సృజనాత్మకంగా మిగిలిపోయింది. వారి అద్భుతమైన నైపుణ్యం, విలువైన ప్రాచీనతకు బహుమతిగా ఉంది. కళాత్మక వ్యక్తీకరణల రూపంలో అసాధారణమైన సంపద, వైవిధ్యమైన శైలులతో పాటు, భారతదేశంలోని ప్రతి ప్రాంతం కలప మరియు లోహం వంటి సహజ పదార్థాల లభ్యతపై ఆధారపడి ప్రత్యేకమైన చేతిపనులను కలిగి ఉంటుంది. సాంప్రదాయ హస్తకళలు వాటి స్వాభావిక విలువ, డిజైన్ యొక్క పరిపూర్ణత, ప్రతి నిర్దిష్ట ప్రాంతానికి ప్రత్యేకమైన విలక్షణమైన శైలి కారణంగా సుదీర్ఘ చరిత్రను కలిగి ఉన్నాయి. అటువంటి ప్రాచీన కళలలో ఒకటి తెలంగాణలోని వరంగల్ జిల్లాలో ఉన్న ఒక సుందరమైన గ్రామమైన పెంబర్తి యొక్క మెటల్ ఆర్ట్.



పండితులు మనకు ఇనుము తెలియని పూర్వ యుగం గురించి చెబుతారు మరియు లోహపు పనిముట్లు మరియు రోజువారీ ఉపయోగించే వస్తువులను తయారు చేయడానికి రాగి మరియు మిశ్రమాలను ఉపయోగించారు. ఆ వయస్సులో కొంత భాగం ఇప్పటికీ మనతోనే ఉంది కానీ ఎక్కువగా కళ వస్తువులలో ఉంది.

కొన్ని కారణాల వల్ల ఈ విస్తృతమైన క్రాఫ్ట్ చిన్న గ్రామమైన పెంబర్తిలో మాత్రమే మిగిలి ఉంది.

పెంబర్తి మెటల్ క్రాఫ్ట్ అనేది తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లాలోని పెంబర్తిలో తయారు చేయబడిన ఒక ప్రసిద్ధ మెటల్ హస్తకళ, ఇది సున్నితమైన షీట్ మెటల్ కళాకృతులకు విస్తృతంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ తయారు చేయబడిన క్లిష్టమైన షీట్ మెటల్ ఇత్తడి చెక్కడం మరియు కళాఖండాలు 800 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం నాటివి.

పెంబర్తి హైదరాబాద్ నుండి 80 కి.మీ దూరంలో ఉన్న గ్రామం. 500 సంవత్సరాల పాటు సాగిన కాకతీయ సామ్రాజ్య కాలంలో ఈ ప్రాంతం వైభవాన్ని సంతరించుకుంది. పెంబర్తికి మెటల్ కార్మికులు లేదా 'విశ్వకర్మల' యొక్క అత్యుత్తమ పనితనం యొక్క గొప్ప చరిత్ర ఉంది.

అందువల్ల, అనేక హిందూ దేవాలయాల విగ్రహాలు (విగ్రహాలు) అలాగే వాహనాలు (రథాలు) అలంకరించబడినందున షీట్ మెటల్ పని ప్రక్రియ ప్రజాదరణ పొందింది. కాకతీయ రాజ్యంలో దేవాలయాలకు గొప్ప ఆదరణ లభించడంతో, పెంబర్తి షీట్ మెటల్ పని దేశం నలుమూలల నుండి దృష్టిని ఆకర్షించింది.

తెలంగాణ ప్రాంతంలోని చాలా పురాతన దేవాలయాలు కాకతీయ పాలకుల ఆధ్వర్యంలో నిర్మించబడినందున, ఈ దేవాలయాలు పెంబర్తి కళాకారుల సంతకం శైలిని కలిగి ఉన్నాయి. మాస్టర్ హస్తకళాకారులు ప్రదర్శించిన ఉన్నత స్థాయి నైపుణ్యాలను అనుసరించి మెటల్ క్రాఫ్ట్ పరిపూర్ణత యొక్క పరాకాష్ఠకు చేరుకుంది. ఈ ప్రాంతంలోని విశ్వకర్మలు ఈ రకమైన లోహ శిల్పంలో వారి అరుదైన నైపుణ్యాలకు ప్రసిద్ధి చెందారు. దీనిని పెంబర్తి బ్రాస్‌వేర్ అని కూడా పిలుస్తారు. ప్రతి హస్తకళ ప్రదర్శనలో ఇది ఒక ముఖ్యమైన కళాఖండంగా మారింది మరియు తెలంగాణ కళాత్మక వారసత్వానికి





పర్యాయపదంగా కూడా మారింది.

ముస్లిం పాలన వచ్చిన తర్వాత, పెంబర్తి హస్తకళాకారులు తమ కళా శైలిని అభివృద్ధి చేసుకున్నారు. తమలపాకులు లేదా పాండాన్‌లు, పరిమళ ద్రవ్యాల పాత్రలు లేదా ఇత్తర్ కుండలు, వేలాడే మెటల్ షాండ్లియర్‌లు లేదా జుమ్మర్లు, కుండీలు, ప్రత్యేక ఫలకాలు, మెమెంటోలు వంటి వ్యక్తిగత వస్తువులను అలంకరించారు.

ఈ నైపుణ్యం రాజకీయ పరిస్థితుల ఎదురుదెబ్బల నుండి బయటపడింది, అయితే స్వాతంత్ర్యానంతర యుగం మారిన డిమాండ్ విధానాలకు అనుగుణంగా ఈ కళ యొక్క పునరుజ్జీవనాన్ని చూసింది. అన్యదేశానికి అదనంగా ప్రయోజనాత్మక అంశం మీద ఎక్కువ ప్రాధాన్యత ఉంది. పెంబర్తి బ్రాస్‌వేర్, సంవత్సరాలుగా హిందూ మరియు ముస్లిం ప్రభావాల యొక్క ముఖ్యమైన సూక్ష్మ నైపుణ్యాలను సంగ్రహించింది, ఇది రెండు సంస్కృతులలో సజావుగా మిళితం చేయబడింది. క్రాఫ్ట్ ఫారమ్ ప్రతిష్టాత్మకమైన భౌగోళిక సూచికను పొందింది. ఇది నిజంగా క్రాఫ్ట్‌కు గౌరవం.



**మెటల్ ఆర్ట్‌వేర్- ది ప్రైడ్ ఆఫ్ పెంబర్తి**

మెటల్ క్రాఫ్ట్ అత్యుత్తమమైనది మాత్రమే కాదు, 5,000 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం నాటి భారతీయుల అత్యంత ప్రాచీనమైన చేతిపనులలో ఒకటి. లోహం, కాంస్య - ఇత్తడి వంటి మిశ్రమాలు పురాతన సమాజాలలో నిల్వ చేయడానికి లేదా అలంకరణ కోసం పాత్రలను తయారు చేయడానికి ఉపయోగించబడ్డాయి. ఇవి సాధారణ పాత్రల నుండి ప్రపంచవ్యాప్తంగా ఉన్న కళల వ్యసనపరులు ఇష్టపడే అత్యంత సంక్లిష్టంగా రూపొందించిన కళాఖండాల వరకు మొత్తం శ్రేణి వస్తువులను కవర్ చేస్తాయి. తెలంగాణలోని పెంబర్తి గ్రామం దాని లోహ కార్మికులు లేదా 'విశ్వకర్మల' యొక్క అత్యుత్తమ పనితనం ఒక చరిత్రను కలిగి ఉంది. ఇది కాకతీయ రాజ్యం యొక్క వైభవం, వైభవాన్ని గుర్తించవచ్చు. మాస్టర్ హస్తకళాకారులు ప్రదర్శించిన ఉన్నత స్థాయి నైపుణ్యంలో మెటల్ క్రాఫ్ట్ పరిపూర్ణత యొక్క పరాకాష్టను సాధించింది. పెంబర్తిలోని విశ్వకర్మలు రాతి, లోహ శిల్పాలలో అరుదైన నైపుణ్యానికి ప్రసిద్ధి చెందారు. ఆలయ నిర్మాణం, 'విగ్రహాలు' - దేవతల విగ్రహాలు, 'వాహనాలు' - రథాలు, ఆలయ శిల్పకళకు సంబంధించిన ఇతర కళాత్మక ఉపకరణాలను రూపొందించడంలో పాలకులచే ఆదరణ పొందారు. దక్షిణ భారతదేశంలోని అనేక ప్రసిద్ధ దేవాలయాలను అలంకరించే అచ్చు హస్తకళలు, 'కీర్తి ముఖ', 'ప్రభ' - పినాకిల్స్‌కు ఉదాహరణగా ఉన్న అద్భుతమైన విగ్రహాలలో వారి కళాత్మకత యొక్క ప్రకాశం స్పష్టంగా కనిపిస్తుంది.

**కళాత్మక సృజనాత్మకతకు మరింత విలువను జోడించడం.**

కాకతీయుల కాలం నాటి వైభవం క్రమంగా నిజాం ఆధిపత్యానికి దారితీసింది. పెంబర్తి కళారంగంలో మార్పు వచ్చింది. నిజాం కాలంలోని విశ్వకర్మలు, పాండర్డ్షీ లు, నగర్‌దార్ల్షీ లు, ఇత్తర్ కుండలు, శంగర్ద్దార్ల్షీ లు, వెండి - బంగారంతో తయారు చేసిన గృహోపకరణాలు, గృహ వినియోగానికి సంబంధించిన వస్తువులను రూపొందించారు. ఈ అద్భుతమైన కాలంలో పెంబర్తిలో కళాకారుల కుటుంబాల సంఖ్య 600కు పైగా పెరిగిందని చెబుతారు. హస్తకళాకారులు మెటల్ క్రాఫ్ట్‌లో వారి ప్రతిభావంతులైన పనితనానికి ప్రసిద్ధి చెందారు. మరియు గుర్తింపు పొందారు. స్వాతంత్ర్యానంతర యుగం కళ యొక్క పునరుజ్జీవనానికి సాక్ష్యమిచ్చింది. ఇది అన్యదేశానికి బదులుగా ప్రయోజనాత్మకతను నొక్కిచెప్పిన, మారిన డిమాండ్ నమూనాను



తీర్చడానికి తనను తాను లక్ష్యంగా చేసుకుంది.

**విశ్వకర్మ బ్రాస్, కాపర్ అండ్ సిల్వర్ ఇండస్ట్రియల్ కోఆపరేటివ్ సొసైటీ ఒక యునైటెడ్ అచీవ్‌మెంట్**

ఒకే కో-ఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేయడం, ఒక ఉమ్మడి సౌకర్యాల కేంద్రం, అద్భుతమైన పెంబర్తి కళాఖండాల ప్రదర్శన కోసం ఒక అద్భుతమైన షోరూమ్ ఏర్పాటు చేయడం ఒక ముఖ్యమైన మైలురాయి. సహాయం కోసం ప్రభుత్వాన్ని సంప్రదించడంలో శ్రీ అయిలా ఆచారి యొక్క నిజాయితీ ప్రయత్నాలే ఈ కళను ప్రస్తుత వైభవంలో వర్ధిల్లేలా చేసింది. సిల్వర్ - గోల్డ్ నుండి బ్రాస్ మెటల్ వేర్‌కు మారడం ఈ మాస్టర్ క్రాఫ్ట్‌మ్యాన్ ద్వారా ప్రారంభించబడింది. పెంబర్తి ఇత్తడి చేతివనులను అలంకార, గృహ, ప్రయోజనాల కోసం పరిచయం చేయడంలో మార్గదర్శకుడు.



సంఘం యొక్క ఉమ్మడి బలం, సహకార పనితీరు 60 కంటే ఎక్కువ మంది హస్తకళాకారుల కుటుంబాలకు ఆదర్శవంతమైన పని పరిస్థితులను అందించగలిగింది. వారి ఆర్థిక పురోభివృద్ధికి, కళ మరింత అభివృద్ధి చెందడానికి గణనీయంగా దోహదపడింది. నేడు సృజనాత్మక, గొప్ప వినూత్న కళగా అభివృద్ధి చెందుతోంది. ఆధునిక పోకడల ప్రాధాన్యతలకు అనుగుణంగా, విశ్వకర్మ కళాఖండాల యొక్క విస్తారమైన శ్రేణి విస్తృత శ్రేణిని కలిగి ఉంది. వీటిలో వేలాడే దీపపు ఛాయలు, అలంకార మొక్కల కుండలు, దశావతార ప్యానెల్‌లు, నవగ్రహ - అష్టలక్ష్మి ప్యానెల్‌లు, దీర్ఘచతురస్రాకార మరియు గుండ్రని ఆకారాలు, క్లిష్టమైన చెక్కిన ఇలస్ట్రేటెడ్ ప్యానెల్‌లను వర్ణిస్తాయి. మహాభారతం, రామాయణం నుండి దృశ్యాలు, అత్యంత చిత్రించబడిన నక్షి పనితో సృష్టించబడ్డాయి. చిహ్నాలు, ఉత్సవ విగ్రహాలు, వాహనాలు, ఆలయ అలంకరణ వస్తువులు కూడా ఘనమైన ఇత్తడి యొక్క క్లిష్టమైన అచ్చులలో రూపొందించబడ్డాయి.

విశ్వకర్మ మెటల్ హస్తకళలు తెలంగాణలోని గోల్కొండ హస్తకళల ఎంపోరియంలు, దేశ వ్యాప్తంగా హస్తకళల అభివృద్ధి సంస్థ ద్వారా విక్రయించబడుతున్నాయి.

-సువేగా,
m : 9030 6262 88
e: desk.deccan@gmail.com




రకరకాల కారణాలతో తెలంగాణ ప్రముఖుల చరిత్రలు అంతగా వెలుగులోకి రాకుండా పోయాయి. ఆయా ప్రముఖులపై ప్రజలకు ఒక అవగాహన కల్పించేలా వివిధ వ్యాసాల సంకలనంతో **మనిషి** పేరిట తెలంగాణ రిసోర్స్ సెంటర్ కొన్ని పుస్తకాలను ప్రచురించింది.




పై పుస్తకాలు లభించు చిరునామా :

టీఆర్‌సి 3-6-712/2, స్ట్రీట్ నెం.12, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029
ఫోన్ : 9030 6262 88. Email: trchyd@gmail.com

# ప్రజల జీవితంలో సాహిత్యం

సాహిత్యం అనేది హృదయగీతం. అది కథ కావొచ్చు. నవల కావొచ్చు. కవిత్వం కావొచ్చు. రచయిత తన భావాలని వ్యక్తీకరించే సాధనం సాహిత్యం. తన ఆవేశాన్ని, ఉద్దేశాన్ని బహిరంగ పరచుకునే సాధనం సాహిత్యం. రచయిత తన ఉద్దేశాలని, ఆవేశాన్నే కాదు తన తోటి ప్రజల ఆవేశాన్ని, బాధని, అనుభవాలని వ్యక్తీకరిస్తాడు.

సమకాలీన సమస్యలని రచయిత పట్టించుకోవాలి. వీటి మీద సృజన చెయ్యాలి. ఇప్పుడు మన దేశం అనేక సమస్యలతో కొట్టు మిట్టాడుతున్నది. రైతుల ఆత్మహత్యలు, చేనేత కార్మికుల ఆత్మహత్యలు, రాజధానిలో రోజూ జరుగుతున్నాయి. చిన్న పిల్లల మీద మహిళల మీద నేరాలు నిరాటంకంగా జరుగుతున్నాయి. ఇవే కాకుండా అవినీతి, నిరుద్యోగం ఫ్యాక్టరీల మూసివేతలు, కరెంటు కోత, నీటికొరత ఇలా ఎన్నో సమస్యలు... వీటి గురించి గొంతు విప్పకుండా తన వ్యక్తిగత సమస్యల మీద అనుసృజన చేస్తే ఆ రచయితని సమాజం పట్టించుకోదు.

గతంలో జరిగిన విషయాల గురించి చాలా మంది రాస్తూ వుంటారు. అది బాగానే వుంటుంది. సమకాలీన సమస్యల మీద రాస్తే వాటిని ఆసక్తికరంగా చదువుతారు. గత కాల విషయాలని వర్తమాన విషయాలతో పోల్చి చెప్పినప్పుడు కూడా ఎక్కువ చదువుతారు.


కళ కళ కోసమా? కళ ప్రజల కోసమా. వీటి గురించి చాలా మంది చాలా కాలంగా చర్చించారు. కళ ప్రజల కోసమే. ప్రజల కోసం చెప్పే కళలో కళ వుండాలి. కళలేనపుడు అది కాంతి విహీనం అవుతుంది. భారతదేశం లాంటి దేశానికి ఆ మాటకొస్తే పేద దేశాలన్నింటిలో కళకళకోసం వుండకూడదు. కళ ప్రజల కోసం వుండాలి. మనదేశం ఎదుర్కొంటున్నటువంటి సవాల్లు ఏ దేశమూ ఎదుర్కోవడం లేదు. పేదరికం, నిరుద్యోగం, అమాయకత్వం, కులం, ప్రాంతం లాంటి సమస్యలని, సవాళ్లని ఎన్నో మన దేశం ఎదుర్కొంటుంది.

రచయితలు, కవులు కలలు కంటారు. అందరూ మంచిగా వుండే కాలం రావాలని కోరుకుంటారు. అందుకని రచనల్లో సమాజం ప్రతిబింబించాలి. సమస్యలపైన గొంతెత్తాలి.

గతంలో వచ్చిన మంచి సాహిత్యాన్ని గుర్తించాలి. వర్తమానంలో వస్తున్న మంచి సాహిత్యాన్ని కందీలు పెట్టి ప్రజలకి చూపించాలి. ప్రతిదీ వ్యాపారం అయిన ఈ కాలంలో సాహిత్యం వ్యాపారం కాలేదు. అందుకు అందరూ సంతోషించాలి. కవిత్వం, కథలు ఎవరూ చదవడం లేదని చాలా మంది అంటూ వుంటారు. అది పాక్షిక సత్యమే. చదువుతున్నారు, పుస్తకాలని కొంటున్నారు.

ప్రభుత్వం రచయితలని, కవులని పట్టించుకోరు. సాహిత్యాన్ని ప్రోత్సహించరు. రచయిత పుస్తకాలని గ్రంథాలయాలు కొనవు. కొన్నా వాటిలో ఎన్నో సమస్యలు. వీటి గురించి ఆలోచించే వాళ్లు లేరు. కానీ ఇదే ప్రభుత్వం క్రీడాకారులకి, సినిమా తారలకి ఇస్తున్న ఆదరణ ప్రోత్సాహం అధికం. ఎన్నో అవార్డులు, ఎన్నో కమిటీలు. పద్మశ్రీలు, పద్మవిభూషణ్‌లు అన్నీ వాళ్ళకీ దానికి కారణం ఏమిటి?

కవులు, రచయితలు తమ రచనల్లో ప్రశ్నిస్తారు. ఇది సమాజం గురించి పట్టించుకున్న రచయితల గురించి చెబుతున్న మాట. కవిత్వంలో వ్యాపారం లేదు. కథలో కూడా లేదు. నవలల్లో కొంత



వ్యాపారం వుండేది. ఇప్పుడు అది లేదు. ఏమైనా వుంటే జీవిత చిత్రణ వుంటుంది. ఇవి జోల పాటలు పాడవు. పాడక పోగా ఆలోచింప చేస్తాయి. ఆందోళన కలిగిస్తాయి. ప్రభుత్వం కోరుకుంటున్న వేవీ ఇవి అందించవు.

రోమన్ చక్రవర్తులు ఈ విధంగా చెప్పేవాళ్ళు “ప్రజలకి అన్నం పెట్టక పోయినా పర్వాలేదు. కానీ కొంత సర్కస్ లాంటి వినోదాన్ని వాళ్లకి అందించాలి” ఈ మాటని మన దేశంలోని అన్ని ప్రభుత్వాలు పాటిస్తున్నాయని అన్పిస్తుది. ఒక దేశంలో క్రికెట్ ఆ తరువాత మరో దేశంలో క్రికెట్. ఒక కప్పు తరువాత మరోకప్పు. సంవత్సరం పొడుగునా ఏదో ఒక క్రికెట్ నిరంతరాయంగా కొనసాగు తూనే

వుంటుంది. ప్రజలు ఆటల్లో తలమునకలవుతూ వుంటారు. వారికి తమ ఆర్థిక అవసరాలు, కష్టాలు, కన్నీళ్లు మర్చిపోయ్యేలా ఈ ఆటలు దోహదపడతాయి. పెరిగిన ధరలు, గుర్తుకు రావు. కరెంటు కోతలు గుర్తుకు రావు. ప్రజలు తమ సమస్యల్ని మర్చిపోయేలా ఈ క్రికెట్ ఉపయోగపడుతుంది.

ఇదే పరిస్థితి సినిమాల్లో వుంది. ఊహాలోకాల్లో తిరిగే పరిస్థితి. బుల్లితెర సంగతి చెప్పాల్సిన పనేలేదు. అత్త మీద కోడలు, కోడలు మీద అత్త, హత్యలు, అహంకారాలు, కక్షలు, కారిన్యాలూ ఇలా ఎన్నో మనకు రోజూ దర్శన మిస్తూనే వున్నాయి.



ఇలాంటి పరిస్థితుల్లో సాహిత్యం ఎవరికి కావాలి అన్న మాట విన్పిస్తుంది. కానీ ఇది నిజం కాదు. ఒక జీవితాన్ని ప్రతిబింబించిన కథనో కవిత్వమో, వ్యాసమో రాసినప్పుడు ప్రజల నుంచి ఎంతో స్పందన లభిస్తుంది. ఈ మధ్య పత్రికల్లో రచయిత రచన క్రింద అతని మొబైల్ నెంబరుని, అతని ఈ మెయిల్‌ని ప్రచురిస్తున్నాయి. మొబైల్ ఫోన్ లేని ప్రజలు మన దేశంలో లేరంటే అతిశయోక్తి కాదు. చాలామంది మంచి రచనను, చదివి నిశబ్దంగా వుండటం లేదు. రచయితలకి ఫోన్ చేసి అభినందిస్తున్నారు. చిన్న మెసేజ్‌ల ద్వారా, సాంఘిక మాధ్యమాల ద్వారా తమ అభిప్రాయాలని పంచుకుంటున్నారు. మెయిలు ద్వారా కూడా అభినందిస్తున్నారు. ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం అవార్డులు లేవు కానీ ప్రజల నుంచి రచయితలకి అభినందనలు అందుతూనే వున్నాయి.

ప్రజలు మంచి సాహిత్యాన్ని కోరుకుంటున్నారు. మంచి సాహిత్యం అంటే ప్రజల సమస్యలని ప్రతిబింబించే సాహిత్యం ప్రజల బాధల పట్ల ఓ సహానుభూతి అవసరం. అలాంటి రచయితలని గతంలోనే కాదు. ఇప్పుడు గుండెలకు హత్తుకుంటూనే వున్నారు.

రచయితలు చేయాల్సింది ఒక్కటే. ప్రజలకి అర్థం అయ్యే విధంగా రాయాలి. వారి సమస్యలు గురించి, వారి బాధల గురించి వారికి అర్థం అయ్యే విధంగా రాయాలి. ప్రపంచంలోని గొప్ప సాహిత్యమంతా సులభంగా వున్నదే. ప్రేంచంద్ రచనలు కావొచ్చు శరత్ చంద్ర రచనలు కావొచ్చు అన్నీ సులభశైలిలో వున్నవే.


రచయిత మంచి రచనలు చేయడమే కాదు. మంచి రచనల గురించి చెప్పగలగాలి. ఇది మంచి రచన అని ప్రజలకి చెప్పాలి. కొంతమంది రచయితలు వ్యాసాలు రాసి ఈ పని చేస్తున్నారు.

టీవీ చానళ్ళు కొత్తదనం చూపించడం కోసం రచయితలకు కొంత సమయాన్ని కేటాయిస్తున్నాయి. వీటిని సద్వినియోగం చేసుకోవాలి. రచయితలని గుర్తించే విధంగా పాలకుల మీద ఒత్తిడి కూడా తీసుకొని రావాలి. ఆ తరువాత అవార్డులు అవే వస్తాయి.

మానవత్వం వున్న కథలని, హృదయాన్ని తాకే కథలని నవలలని, కవిత్వాన్ని ప్రజలు స్వీకరిస్తున్నారు. ఆయా రచయితలని రచయితలు అభినందిస్తున్నారు. అదే విధంగా రాజ్యహింసని వ్యతిరేకిస్తున్నారు. ఇటీవల వచ్చిన 'జైభీమ్' సినిమానే అందుకు ఉదాహరణ. ఈ విషయాన్ని రచయితలు గుర్తించుకోవాలి.

**-మంగారి రాజేందర్ (జింబో)**
m : 9440483001
e : rajenderzimbo@gmail.com

## పర్యావరణంపై ప్రత్యేక వ్యాసాలు




**మన దక్కన్‌ల్యాండ్** మాసపత్రికలో పర్యావరణం, వారసత్వం, విపత్తుల నివారణ, గ్రామీణ పట్టణ ప్రణాళిక, వ్యవసాయ రంగం, వైద్య, విద్య, సహజ వనరుల పరిరక్షణ మరియు సద్వినియోగం, జీవ వైవిధ్యం, జీవన విధానంపై కథనాలు, వ్యాసాలు, ఇంటర్వ్యూల పట్ల దృష్టి సారించాలని దక్కన్‌ల్యాండ్ ఎడిటోరియల్ బోర్డు భావిస్తున్నది. ఇందుకు మీ అందరి సహాయ సహకారాలు కోరుతున్నాం. పర్యావరణ, జీవ వైవిధ్య పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం చాలా అవసరం.

**రచయితలు పై అంశాల మీద లోతైన విశ్లేషణలు, విషయాలతో తమ కథనాలను పంపగలరు.**

**చిరునామా :**

TELANGANA RESOURCE CENTRE

**DECCAN LAND : "CHANDRAM"** 3-6-712/2, St.No. 12, Himayatnagar, Hyderabad - 500 029. Telangana
**Fax: 040-27635644 Mobile: 9030626288**
E-mail:desk.deccan@gmail.com www.deccanland.com

# ఆదివాసీ దృశ్యం

## పర్యావరణ విజ్ఞానాన్ని వీడియోల్లో భద్రపరుస్తున్న అర్చన!

"మన కంటి ముందే కనుమరుగైపోతున్న గిరిజన, గ్రామీణ పద్ధతులను కాపాడుకుంటేనే... సురక్షితమైన భవిష్యత్తును భావితరాలకు అందించగలం" అంటారు అర్చన సోరంగ్.

ఒడిశా రాష్ట్రంలోని మారుమూల గ్రామానికి చెందిన ఈ ఇరవై ఆరేళ్ళ యువతి దేశీయ విజ్ఞానాన్ని వీడియోల్లో భద్రపరుస్తున్నారు. వాతావరణ మార్పులపై ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి యువ సలహా బృందం సభ్యురాలిగా ఎంపికైన ఆమె... ఇటీవల ఇంగ్లండ్‌లో నిర్వహించిన 'సిఓపి-26'లో తన వాణిని గట్టిగా వినిపించారు.

అర్చన సోరంగ్ స్వగ్రామం ఒడిశాలోని సుందర్‌గఢ్. ఆమె తండ్రి, తాత ఖడియా తెగకు చెందిన గిరిజన నాయకులు. తమ తెగ గురించి, పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాల గురించీ వారు చెప్పే విషయాలు వింటూ ఆమె పెరిగారు. "పర్యావరణాన్ని పరిరక్షించేపద్ధతులెన్నో దేశీయమైన జీవన విధానంలో కనిపిస్తాయి. దురదృష్టవశాత్తూ ఆధునికత పేరుతో వాటిని మనం పట్టించుకోవడం లేదు. గ్రామీణులు కూడా ఈ పద్ధతులకు క్రమంగా దూరమవుతున్నారు. కొన్ని కనుమరుగై పోతున్నాయి. అందుకే... ఆరోగ్య సంరక్షణ, పర్యావరణాన్ని, అడవులను పరిరక్షించడం, వ్యవసాయం, సరళమైన జీవన విధానం... ఇలా వివిధ అంశాల్లో స్థానికులు తరతరాలుగా అనుసరిస్తున్న పద్ధతులను నమోదు చేయాలనుకున్నాను. అవన్నీ భిన్నమైన రూపాల్లో ఉంటాయి. ప్రజలందరికీ అవి అందుబాటులోకి వస్తే... రోజువారీ జీవితాల్లో వాటిని ఉపయోగించుకోవడానికి వీలవుతుంది. అందుకోసమే 'ఆదివాసీ దృశ్యం' అనే సంస్థను ఏర్పాటు చేశాను. గిరిజన సంఘాలను, అడవుల్లో నివసించే వారిని దానిలో భాగస్వాములుగా చేశాను. ఆ దేశీయ విజ్ఞానంపై వీడియోలు తీయడం మొదలుపెట్టాను" అని వివరించారు అర్చన. అంతేకాదు, ఈ పద్ధతులను పరిరక్షించాల్సిన అవశ్యకతపై గిరిజనులకు అవగాహన కల్పిస్తున్నారు.

### బాధితులు కాదు... నాయకులు కావాలి

"వాతావరణ మార్పుల ప్రభావం ఎక్కువగా ఉండేది నగరాలు, పట్టణాలపైనేననే అపోహ ఉంది. నిజానికి గ్రామీణ, గిరిజన ప్రజల జీవన విధానం నిలకడగా ఉన్నా, ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పుల వల్ల వారికే ఎక్కువ హాని కలుగుతోంది. ఎందుకంటే వాళ్ళు పూర్తిగా పర్యావరణం పైనే ఆధారపడి ఉన్నారు. వాతావరణ మార్పులను నిరోధించే చర్యల్లో... వారు బాధితులు కాకూడదు. నాయకులు కావాలి. కాలుష్యరహితమైన జీవనం, వర్షపు నీటి పరిరక్షణ, సేంద్రియ సేద్యం, జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడం లాంటి ఎన్నో పద్ధతులను మన గ్రామీణులు అనాదిగా అనుసరిస్తున్నారు. అలాగే గిరిజనుల పద్ధతులు, వారు వాడే ఉపకరణాలు కూడా ప్రకృతికి దగ్గరగా ఉంటాయి. వీటిని ఇతర ప్రజలు కూడా అనుసరిస్తే, పర్యావరణ పరిరక్షణకు, వాతావరణ మార్పులపై పోరాటానికీ దోహదం చేస్తుంది" అని చెప్పారామె.

### ప్లాస్టిక్‌కు అదే ప్రత్యామ్నాయం...



ప్రపంచాన్ని పీడిస్తున్న ప్లాస్టిక్ సమస్య పరిష్కారంలో కూడా గిరిజన సమాజాలు ప్రత్యామ్నాయాలను చూపించగలవని అర్చన అంటున్నారు. "వాళ్ళు అడవుల నుంచి ఆకులను సేకరిస్తారు. వాటితో ప్లేట్లు తయారు చేస్తారు. గడ్డి ఉపయోగించి కుర్చీ ల్లాంటివి అల్లుతారు. కొబ్బరి పీచుతో దృఢమైన తాళ్ళు పేనుతారు. నవార్లు తయారు చేస్తారు. పొద్దున్నే దంతాలు శుభ్రం చేసుకోవడం మొదలు... రాత్రి నిద్రించేదాకా వారు ఉపయోగించేవన్నీ బయోడీగ్రేడబుల్. అవి ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయం. కానీ, పర్యావరణ పరిరక్షణలో తమ భాగస్వామ్యానికి తగిన గుర్తింపును గిరిజనులు పొందలేకపోతున్నారు. అంతేకాదు, వారు సేకరించే, తయారు చేసే ఉత్పత్తులకు అందే ప్రతిఫలం కూడా చాలా తక్కువ. ఈ పరిస్థితి మారాలి" అంటారు అర్చన.

### ఆ త్యాగాలవల్లే సాధ్యమయింది...

ఆమె టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిఐఎస్ఎస్) నుంచి రెగ్యులేటరీ గవర్నెన్స్‌లో మాస్టర్స్ డిగ్రీ చేశారు. ప్రస్తుతం

ఒడిశాలో 'టిఐఎస్ఎస్ అటవీ హక్కులు, పరిపాలన ప్రాజెక్ట్'లో పరిశోధన అధికారిగా పని చేస్తున్నారు. బాలలు, యువతతో ఐక్యరాజ్య సమితి ఏర్పాటు చేసిన 'వైఓయుఎన్‌జిఓ'లో క్రియాశీలక సభ్యురాలు. అలాగే వాతావరణ మార్పులపై ఐక్యరాజ్యసమితి ప్రధానకార్యదర్శికి సలహాలిచ్చే యువసలహా బృందం సభ్యులు ఏడుగురిలో ఒకరుగా ఆమె ఎంపికయ్యారు. ఈ ఏడాది అక్టోబర్ చివరి నుంచి నవంబర్ పన్నెండు వరకూ ఇంగ్లండ్‌లోని గ్లాస్గోలో నిర్వహించిన 'వాతావరణ మార్పుల సదస్సు'లో (సిఓపి-26) భారతదేశం తరపున పాల్గొని... దేశీయ పద్ధతుల విశిష్టతను, స్థానిక ప్రజల భాగస్వామ్యం ఆవశ్యకతను అర్చన గట్టిగా వివరించారు. "వాతావరణ మార్పుల సమస్య పరిష్కారానికి గ్రామీణ, గిరిజన ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి. అటవీ సంపదకు వారే పరిరక్షకులు" అనే ఆమె అభిప్రాయంతో సదస్సు ఏకీభవించింది. ఆ మేరకు తీర్మానం చేసింది. "ఆ సదస్సులో పాల్గొనడం, నా ఆలోచనలను పంచుకోవడం చాలా సంతోషంగా ఉంది" అంటున్న అర్చన మరిన్ని ప్రాంతాల గ్రామీణ, గిరిజన పద్ధతులను దృశ్యబద్ధం చేసే ఆలోచనలో ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణలో తమ భాగస్వామ్యానికి తగిన గుర్తింపును గిరిజనులు పొందలేకపోతున్నారు. అంతేకాదు, వారు



సేకరించే, తయారు చేసే ఉత్పత్తులకు అందే ప్రతిఫలం కూడా చాలా తక్కువ. ఈ పరిస్థితి మారాలి.

– సేకరణ : దక్కన్‌న్యూస్
m : 9030 6262 88
e: desk.deccan@gmail.com

## చందాదారులుగా చేరండి... చేర్పించండి...

***పాఠకులకు, రచయితలకు, పరిశోధకులకు... నమస్సులు.***

తెలంగాణ ఉద్యమ సందర్భంలో పుట్టిన తెలుగు మాసపత్రిక దక్కన్‌లాండ్ తొమ్మిదేళ్ళు పూర్తి చేసుకొని పదవ సంవత్సరం లోనికి అడుగు పెట్టింది. తెలంగాణ సాధన ఉద్యమ సమయంలో ఉద్యమానికి దిశా నిర్దేశం చేసేలా ఎందరో ప్రముఖుల వ్యాసాలను అందించింది. టిఆర్‌సి 'చర్చ' సారాంశాలను ప్రజల్లోకి తీసుకెళ్ళింది. తెలంగాణ భావజాలాన్ని బలోపేతం చేసింది.

స్వరాష్ట్ర ఆవిర్భావం తర్వాత దక్కన్‌లాండ్ తెలంగాణ పునర్ నిర్మాణంతో తనదైన పాత్రను పోషిస్తున్నది. తెలంగాణ తనదైన అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి, మరింత పరిపుష్టం చేసుకునేదానికి దోహదం చేస్తున్నది.

ఈ నేపథ్యంలో సామాజిక అంశాలతోపాటు, పర్యావరణం, చరిత్ర, వివిధ చేతివృత్తుల కళారూపాలు, నైపుణ్యాలు, వారసత్వం, పర్యాటకం లాంటి అంశాలపై కథనాలను వెలువరిస్తున్నది. ప్రజా సంక్షేమం కోసం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లుతుంది. 2012 సెప్టెంబర్‌లో ప్రారంభమైన పత్రిక ఇప్పటి వరకూ మీ అందరి సహకారాలతో కొనసాగుతూ వస్తుంది. ఇప్పటికే ఎంతో మంది మిత్రులు, శ్రేయోభిలాషులు, తమ చందాలతో పాటు, చందాదారులను చేర్పించడంలో తమ సహకారాన్ని అందిస్తున్నారు. వారికి ధన్యవాదాలు.

అయినప్పటికీ పత్రిక నిర్వహణ కష్టసాధ్యంగా ఉంది. దక్కన్‌లాండ్ మనందరిది. పదికాలాల పాటు పత్రిక సజావుగా వెలువడే బాధ్యత మన అందరిదీ.

చందా పూర్తయిన వారు తమ చందాలను రెన్యూవల్ చేసుకుని కాంప్లిమెంటరీ కాపీలు అందుతున్న వారు కూడా చందాదారులుగా చేరి, మిత్రులను చేర్పించి సహకరిస్తారని ఆశిస్తూ...

ధన్యవాదాలతో... మీ
***– మణికొండ వేదకుమార్***
సంపాదకులు

**చందా వివరాలు:**

| | | |
|---|---|---|
| వార్షిక చందా | : | రూ. 300 |
| 2 సం॥లకు | : | రూ. 600 |

*'దక్కన్ ల్యాండ్' పేరిట ఎం.ఓ, మనీయార్డర్, చెక్ లేదా నగదు రూపంలో చందామొత్తం చెల్లించవచ్చు.*

**చిరునామా :**

**DECCAN LAND :**
**"CHANDRAM"** 3-6-712/2, St.No. 12, Himayatnagar,
Hyderabad - 500 029. Telangana
**Fax: 040-27635644 Mobile: 9030626288**
E-mail:desk.deccan@gmail.com ww.deccanland.com

**దక్కన్‌ల్యాండ్ బ్యాంకు ఖాతా వివరములు:**

| | |
|---|---|
| Name | : DECCAN LAND |
| Bank | : KOTAK MAHINDRA BANK |
| A/c No | : 7111218829 |
| IFSC Code | : KKBK0007463 |
| Branch Code | : 007463 |

# రాతిచిత్రాలలో 'జమిలి ఎద్దుబొమ్మ'

**మా**నవపురాచరిత్రలో రాతియుగాల అధ్యయనం మానవజీవన వికాసానికి మౌలికమైంది. పురామానవుడు ఆకలిని తీర్చుకోవడానికి చేసిన ప్రయత్నాలలో రాతిపనిముట్ల తయారీ ఒక ముందడుగు. నిరంతరం ఆహారాన్ని వెతుక్కుంటు నేటిఖండాలు, దేశాలు దాటిన మానవులు తమజీవనయాత్రాచరిత్రను తెలుపడానికి చేసిన ప్రయత్నంలో ఒకానొక సమాచారవ్యక్తీకరణ రూపమే రాతిచిత్రం. ఒక రకంగా చెప్పాలంటే పురామానవుని బొమ్మలలిపి అది. అద్భుతమైన రాతిచిత్రాలతో చరిత్రపూర్వయుగపు సంస్కృతి, నాగరికతలను మనకందించారు మన పూర్వీకులు.

చారిత్రకయుగం మానవులు పురాతనకాలం నుంచి మధ్యయుగాలనాటి దేవాలయాలదాక ఆంత్రోపోమార్ఫిక్ శిల్పాలను, ఊహాత్మక, భావనాత్మక శిల్పాలనెన్నింటినో అద్భుతంగా రాతిబొమ్మలుగా చెక్కి భవిష్యత్తరాలకు కానుకలుగా ఇచ్చారు.


దేవాలయ శిల్పాలలో యాళీశిల్పాలు ప్రత్యేకం. ఏనుగు, ఎద్దు, సింహం, గుర్రం, మొసలి, పాము, కోతి ఇట్లా అనేక జంతు రూపాలను కలగలిపి కొత్త, వింత జంతురూపాన్ని సృష్టిస్తుంటారు శిల్పులు. కొన్ని గుడుల గోడలమీద ఒకేతలతో రెండు జంతువులు, ఐదు జంతువులు, ఒకేతలతో ఐదారు శరీరాల మనిషిని చెక్కారు. రామప్పవంటి దేవాలయాలలో నృత్యకారుల కాళ్ళను కలిపేసి 3గురికి 4కాళ్ళే కనిపించేటట్టు చెక్కిన శిల్పాలున్నాయి. ఇవన్నీ శిల్పకారుల ప్రతిభా, వ్యుత్పత్తులకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. కాని, ఇటువంటి ప్రతిభాత్మకమైన కళ రాతిచిత్రాలలో కనిపించడం అరుదు. అద్భుతం. మా చారిత్రక యాత్రలో, పరిశీలనలో తెలంగాణరాష్ట్రం మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి గ్రామం బయటి అడివిలో ఒక రాతినెలవులోని రాతిచిత్రాల నడుమ రెండుదేహాలు ఒకేమూపురం ఉన్న ఎద్దుల ఎరుపురంగు రాతిచిత్రం కనిపించింది.

### గుండ్లపోచంపల్లి రాక్ షెల్టర్స్ వివరాలు:

హైదరాబాదుకు 30 కి.మీ.ల దూరంలో కొంపెల్లి గ్రామానికి చేరువలో ఉన్న గుండ్ల పోచంపల్లికి 2కి.మీ.ల దూరంలో ప్రభుత్వ అటవీభూముల అంచున 3శిలాశ్రయాలు (Rock Shelters) భౌగోళికంగా 17.5820 డిగ్రీల ఉత్తర అక్షాంశాలు, 78.4617 డిగ్రీల తూర్పు రేఖాంశాల పైన, సముద్రమట్టానికి 545 మీ.ల ఎత్తున ఉన్నాయి. వీటిని తొలుత గుండ్ల పోచంపల్లికి చెందిన డా. సాయికృష్ణ, ఏఎస్పై, నాగార్జునకొండ మ్యూజియం అధికారి గుర్తించాడు. మా చరిత్రబృంద సభ్యులు శ్రీరామోజు హరగోపాల్, వేముగంటి మురళీకృష్ణ, కట్టా శ్రీనివాస్, కట్టా జ్ఞానేశ్వర్, బెల్లంకొండ సంపత్ కుమార్, చంటి ఈ రాతిచిత్రాల తావులను సందర్శించారు.

### గుండ్లపోచంపల్లి రాతిచిత్రాల ప్రత్యేకతలు:


ఇక్కడి రాతిచిత్రాలలో 3 తావులలో ఎరుపురంగు గీతలతో అందంగా చిత్రించిన అడవిదున్నలు, ఇఱ్ఱులు, దుప్పిబొమ్మ, సన్నని గీతల ఏనుగుబొమ్మ, ఈటెలు, తాళ్ళవలలతో వేటగాళ్ళ బృందాలు అగుపించాయి. మరొకచోట 3గురు పురామానవులు సామూహికనృత్యం చేస్తున్నట్లున్న చిత్రం ఉంది. వేర్వేరు కాలాలలో గీసిన చిత్రాలు కొన్నిచోట్ల ఒకదానిపై ఒకటి గీసిన (అధ్యారోపణం, Super imposed) చిత్రాలున్నాయి.



గుండ్లపోచంపల్లి రాతిచిత్రాలలో 'జమిలి ఎద్దు'

### జమిలిఎద్దు బొమ్మ ప్రత్యేకత:

గుండ్ల పోచంపల్లిలోని రాతిచిత్రాల తావులలో మూడవ తావులోని ఎరుపురంగు రాతిచిత్రాలలో ఒకేబొమ్మగా గీసిన ఈ రెండెద్దుల రాతి చిత్రంలో ఎద్దులు ఎదురెదురుగా ఒకఎద్దు మూపురం మరొక ఎద్దుమూపురం కలిసిపోయేంత దాక కలిపిగీసిన తీరు అనన్య సాధ్యం. రెండు మూపురాలు కలిసి ఒకే మూపురంలెక్క, లింగాకారంలో కనిపిస్తాయి. ఎద్దుల తలలు రెండు వైపుల ఏకరీతిని గీయబడ్డాయి. ఎద్దుల కాళ్ళు కలిపిపోలేదు. రెండెద్దులు ఒకే ఎత్తు, ఒకేరూపు దేహాలతో చిత్రించబడ్డాయి. రెండెద్దులు కలిసున్న బొమ్మ పొడవు 70 సెం.మీ., ఎత్తు 55 సెం.మీ., బొమ్మలో ఎడమవైపున్న ఎద్దు కొంచెం పొడవుగా, కుడివైపునున్నది చిన్నగా ఉన్నాయి. కొమ్ముల ఎత్తే 20 సెం.మీ.లున్నది. రెండెద్దుల కొమ్ములు $130^0$ డిగ్రీల కోణంతో రెండువైపుల అగుపిస్తున్నాయి.



శ్రీశైలం దేవాలయ ప్రాకారం మీద వృషభకుంజరం



ఒకే దేహంతో రెండు ఏనుగులు - సాంచీ స్తూపం



మకరవ్యాళీ-హొయసల, కర్ణాటక

ఈ రాతిచిత్రాలలో మధ్యయుగాల నాటి దేవాలయాల యాళీ శిల్పాలకు ఆదర్శమైన 'ద్వయాద్వైత వృషభచిత్రం' అపూర్వమైనది. ఎక్కడా ఇంతకు ముందు కనిపించని రాతిచిత్రం. ఒక ఎద్దుకు ఎదురుగా మరొక ఎద్దు మూపురాల వరకు ఒకదానిలో ఒకటి ఇమిడిపోయి ఒక్కటిగా కనిపించే ఈ రాతిచిత్రం నభూతో నభవిష్యతి. రాతిచిత్రాలలో పట్టం కట్టదగిన బొమ్మ. సాధారణంగా ఏనుగు, ఎద్దు జమిలిగా తల వరకు కలిసిపోయి (ఇంటర్ లాకింగ్), అటు ఎద్దు, ఇటు ఏనుగు తలలతో పట్టడకల్లులో, వాంకిడిలో, శ్రీశైలంగుడి ఉత్తరప్రాకారం గోడమీద, కనిపించే 'వృషభకుంజరం' కల్పనాశిల్పాలలో ప్రఖ్యాతమైనది. కాని, ఇక్కడ రెండెద్దులు ఒకదానిలో ఒకటిచేరి ఒకే చిత్రంగా చిత్రించిన ఆ పురామానవుని చేతులకు మొక్కాలి. అద్భుతమైన నైపుణ్యం, నవ్యమైన ఆలోచనల సృష్టి ఈ 'జమిలి ఎద్దు బొమ్మ' రాతిచిత్రం. ఈ చిత్రం గీతలశైలినిబట్టి కొత్తరాతియుగపు పశు పోషణ కాలానికి చెందిందని చెప్పవచ్చు.



సంగనకల్లు - 5 ఎద్దుల పెట్రోగ్లైఫ్

**రాతిచిత్రాలతో పోలికలు, భేదాలు**

కర్ణాటక రాష్ట్రం 'సంగనకల్లు'లోని చెక్కుడుచిత్రాల (Petroglyphs)లో 5 ఎద్దుల కాళ్ళను మాత్రమే సవ్యదిశలో ముగ్గువలె కలిపి చెక్కిన అపూర్వమైన రాతిబొమ్మకు గుండ్ల పోచంపల్లి రాతిచిత్రానికి విశేషమైన సంభావ్యత ఉంది. అక్కడ కూడా కనిపించే మరో రెండెద్దులు గుండ్లపోచంపల్లి జమిలిఎద్దువలె ఒక్కటిగా కాక విడిగానే కనిపించాయి.

**రాతిచిత్రాల కాలం:**

మొదటి, రెండవ రాతిచిత్రాలతావులలో చిత్రించబడిన అడవిదున్నల బొమ్మలు ఇఱ్ఱుల(మగజింకల) రాతిచిత్రాల చిత్రణశైలి, చిత్రాలలోని వస్తువు ఆధారంగా మధ్యరాతియుగాల నాటివి అనిపిస్తుంది.

మూడవ తావులో కనిపించే వైవిధ్యభరితమైన రాతిచిత్రాలు ఒకే కాలానికి చెందినవి కావు. ఈ తావులో అగుపించే రాతిచిత్రాలలో డిజైన్లు, రేఖాగణితాకృతులు, వేట దృశ్యాలు, సామూహిక నృత్యాలు, నెమలి, ఏనుగు, ఎద్దులు కనిపించడంవల్ల ఈ రాతిచిత్రాలు మధ్యరాతి యుగం నుంచి పెదరాతియుగం దాక చిత్రించినవనిపిస్తున్నది.

ఇక్కడ పెచ్చురాతి పనిముట్లు, కొత్తరాతియుగం రాతిగొడ్డలి, పరిసరాల్లో సూక్ష్మరాతి పనిముట్లు లభించాయి. దొరికిన రాతిపనిముట్లు కూడా రాతిచిత్రాల కాలనిర్ణయానికి దోహదపడ్డాయి.

**రాతిచిత్రాలమీద రామన్ స్పెక్ట్రోగ్రఫీ పరిశోధన:**

కొత్తతెలంగాణ చరిత్రబృందం రాతిచిత్రాలను గీయడానికి పురామానవులు రంగుల కొరకు వాడిన పదార్థాలను గుర్తించడానికి సైంటిస్టు, మా సభ్యుడు కట్టా జ్ఞానేశ్వర్ 'రామన్ స్పెక్ట్రా' ద్వారా రాతిచిత్రాల సాంపిల్స్ తీయకుండానే వర్ణవిశ్లేషణలను పరిశోధించి, రాతిచిత్రాలకు ఎరుపురంగు రావడానికి పురామానవులు హెమటైట్ వంటి ఇనుపఖనిజపు రాళ్ళచూర్ణాన్ని వాడినట్టు కనుగొనడం జరిగింది. ఇది ఆధునికపరికరాల టెక్నాలజీతో శాస్త్రీయంగా నిరూపించబడిన పద్ధతి. పూనాలో జరిగిన Rasi వారి సెమినార్ లో ఈ పరిశోధనా ఫలితాలను మా బృందం ప్రజెంటు చేసింది.

**ముగింపు:** గుండ్లపోచంపల్లి రాతిచిత్రాలు పరిశోధన చేయతగిన ప్రత్యేకతలు కలిగి ఉన్నాయి. గతంలో తెలంగాణ రాతిచిత్రాలలో నెమళ్ళు అనే పత్రరచన చేసినపుడు కూడా ఇక్కడి రాతిచిత్రాలలోని నెమలిని పరిగణించడం జరిగింది. మునుముందు రాతిచిత్రాల పరిశోధకులు తెలంగాణ రాతిచిత్రాల మీద కొత్త విశేషాల గురించి రాస్తారని ఆశ.

*(నేనీ వ్యాసం రాయడానికి ప్రోత్సాహమందించిన రాతిచిత్ర నిపుణులు, నాణకవేత్త మా చరిత్రబృందానికి గైడ్, అడ్వైజర్ బండి మురళీధర్ రెడ్డిగారికి, సంగనకల్ పెట్రోగ్లైఫ్ ఫోటో పంపిన మిత్రుడు కె.లింగనస్వామి, సంగనకల్లుగారికి ధన్యవాదాలతో.)*

- శ్రీరామోజు హరగోపాల్, m : 99494 98698
e: akshara25@gmail.com

ప్రకృతే నియంత్రిస్తుంది! **13** ప్రకృతే శాసిస్తుంది!!

# అంటార్కిటికా చెపుతున్న భూతాప గోస?

గత కథనాల్లో డార్వినిజంకు దారితీసిన పరిస్థితుల్ని చూసాం. ఈ సిద్ధాంతం అనగానే కేవలం జీవుల పరిణామం గూర్చే అనుకుంటాం! నిజానికి డార్విన్, భూగర్భ విషయాలు తెలుసుకోవడానికై కెప్టెన్ ఫిట్జ్రాయ్‌కు తోడుగా వెళ్ళడం జరిగింది. కాని, సునిశిత ఆలోచన అనేక కొత్త ఆవిష్కరణలకు దారులు వేస్తుందన్నట్లుగా, డార్విన్ బీగల్‌యాత్ర జీవరాశి పుట్టిన తర్వాత ఎలా మార్పు చెందిందని నిశితంగా పరిశీలించి ఓ శాస్త్రీయ సిద్ధాంతానికి పునాదులు వేసింది. అయితే, డార్విన్ ముందే అనుకున్నట్లుగా రకరకాల శిలజాలను, ఖనిజాలను కూడా సేకరించి, పరిశీలించి భూగర్భ శాస్త్ర సంబంధిత అంశాలపై కూడా కథనాలను రాయడం జరిగింది. అందులో నాలుగు పుస్తకాలు ప్రధానమైనవి.

1. The Structure and Distribution of Coral Reefs-1842
2. Geological Observations - 1844
3. Geological Observations on South America - 1846
4. Geological Observations on the Volcanic Islands


ఈ రచనలు తర్వాతి కాలంలో మరిన్ని పరిశోధనలకు దోహద పడ్డాయి. ఇందులో అంటార్కిటికా ఖండంపై చేపట్టిన ప్రయోగాలు చాలా ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి.

### రంధ్రాన్వేషణ:

ఓ పరికల్పనకు శాస్త్రీయతను జోడించి ఓ అంచనాకు రావడమే శాస్త్రీయ పరిశోధనగా చెప్పుకున్నాం. భూగోళానికి సంబంధించిన విషయంగా చూసినప్పుడు అనేక పరిశోధనలు వివిధ పద్ధతుల్లో జరిగాయి. జరుగుతూనే వున్నాయి. శిలజాలు ఏర్పడిన కాలంపై కొన్ని అంచనాలు జరగ్గా, కొన్ని పరిశోధనలు భూసంబంధంగా, భూలోపలి పొరలతో సంబంధంగా వున్నాయి. ఇందులో బాగా ప్రచారంలోకి వచ్చిన పరిశోధన ఫ్రాన్స్‌కు చెందిన **క్లాడ్ లోరియస్** (Claude Lorius-1932) అనే భూరసాయన శాస్త్రవేత్తది. రష్యా, అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, తదితర దేశాల శాస్త్రజ్ఞులతో అంటార్కిటికాలోని **వొస్టాక్** (Vostok) అనే ప్రాంతంలో మంచుపొరల్లోకి 2,083 మీటర్ల లోతు రంధ్రంవేసి వివిధ పొరల మధ్యనగల విభిన్న ఉష్ణోగ్రతల్ని రికార్డు చేశారు. ఈ ఫలితాలలో 4,20,000 సంవత్సరాల భూలోపలి వాతావరణాన్ని, జరిగిన, జరుగుతున్న మార్పుల్ని లెక్కలు కట్టారు. ఈ వేడిమికి గ్రీన్‌హౌస్ వాయువులకు గల సంబంధాన్ని విశ్లేషించారు.

### ఒంటరితనం భరించే ధైర్యంగల యువకులు కావాలి!

ఫ్రాన్స్‌లో పేరెన్నికగల బేసన్కన్ (Besancon) విశ్వవిద్యాలయం తరపున తలపెట్టిన అంటార్కిటికా యాత్ర నిమిత్తం ఒంటరి తనాన్ని భరించే ధైర్యంగల నవయువకులు కావాలనే కళాశాల బులిటెన్ బోర్డ్ ప్రకటన చూసిన క్లాడ్ లోరియస్ వెంటనే 'తానంటూ' దరఖాస్తు చేసుకున్నాడు. అప్పటికి ఆయన వయస్సు కేవలం 23 సం॥లు మాత్రమే! అదే విశ్వవిద్యాలయం నుంచి భౌతిక శాస్త్రంలో బాచిలర్, మాస్టర్ డిగ్రీలను పొందడమేకాక, పిహెచ్‌డికి కూడా రిజిస్టర్ చేసుకున్నాడు. 1955లో ప్రకటించబడిన **అంతర్జాతీయ జియోఫిజికల్** (Geophysical) సంవత్సరం సందర్భంగా వెలువడిన ప్రకటనకు స్పందించిన క్లాడ్ అనుకున్నట్లుగానే అంటార్కిటికా ఖండం గూర్చిన పరిశోధనలు చేయడానికి మార్గదర్శకం వహించే అవకాశాన్ని చేజిక్కించుకున్నాడు.





క్లాడ్ లోరియస్‌పై పుస్తకం

డార్విన్ లాగానే వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న క్లాడ్ ఆ మంచు ఖండం గూర్చిన సమాచారాన్ని, వాతావరణాన్ని, వాతావరణ పరిస్థితుల్ని, వాయువేగాన్ని, ఉష్ణోగ్రత స్థితిగతుల్ని, ఆవాసయోగ్యాన్ని, పరిశోధనకై అనుకూల ప్రాంతాల్ని ముందుగా తన బృందంతో సర్వే చేసి గుర్తించాడు. దీంతో ఏ ప్రాంతంలో మంచు ఎంత మందంగా వుంటుందో, అవి ఎలా కదులుతాయో అంచనాకు రాగలిగాడు. తన పరిశోధన (Ph.D) సిద్ధాంతమైన మంచులో ఉండే ఆక్సిజన్, హైడ్రోజన్‌ల ఐసోటోపుల (isotopes) కు మంచుకు సంబంధించిన గత ఉష్ణోగ్రతలకు గల సంబంధాన్ని క్షేత్రస్థాయిలో పరీక్షించాలని నిశ్చయించాడు. (Past temperature can be reconstructed using measurments of oxygen and hydrogen isotopes in ice). నేటికి కూడా ఈ విధానంతోనే గతంలోని భూతాపాన్ని శాస్త్రజ్ఞులు అంచనా వేస్తున్నారు.

ఇలా తాను పరికల్పిన (Hypothesis) చేసిన సిద్ధాంతాన్ని మొట్టమొదటసారి 1963లో ప్రయోగపూర్వకంగా పరిశీలించడానికి

అంటార్కిటికాను ప్రయోగశాలంగా మార్చుకున్నాడు. అనుకున్నట్లుగానే సంవత్సరం తర్వాత మంచులోని గాలి బుడగలు వాతావరణంలోని వాయువుల గత స్మృతుల్ని, ఉష్ణోగ్రతల్ని తెలుపుతాయని టూకీగా గుర్తించాడు. దీని లోతుపాతుల్ని మరింతగా శోధించడానికై అదే సంవత్సరం **ఫ్రెంచ్ సెంటర్ ఫర్ సైంటిఫిక్ రీసెర్చ్** (NRS) లోని గ్లాసియాలోజి (Glaciology) మరియు **జియోఫిజిక్స్ ఆఫ్ ది ఎన్విరాన్‌మెంట్** (Geophysics of the Environment) పరిశోధనా శాఖలలో చేరాడు. తర్వాత అదే సంస్థకు అధిపతిగా ఎదిగిన క్లాడ్ తన జీవితాన్ని ఆ సంస్థకే అంకితం చేసాడు.



ఎనబయ్యేండ్ల వయస్సులో అంటార్కిటికాలో క్లాడ్ లోరియస్

### ఉష్ణ శీతల చక్రం (ICE - Temp. Cycle)

మంచులోని గాలి బుడగలకు, గత వాతావరణానికి సంబంధం వుంటుందనే పరికల్పనకు అనుగుణంగా, అంటార్కిటికాలోని విభిన్న ప్రాంతాల నుంచి మంచును సేకరించడం ప్రారంభించారు. 1970–నాటికి సేకరించిన మంచు నమూనాలతో, వేలాది సంవత్సరాల వాతావరణ పరిస్థితులు, ఎల్ల కాలాల్లో ఒకేలాగా కాకుండా, జలచక్రంలా ఉష్ణ, శీతల మార్పులకు గురౌతాయనే నిర్ధారణకు వచ్చాడు. మొదట **చార్‌కోట్** (Charcot) అనే ప్రదేశంలో మరో ఇద్దరితో కలిసి రెండు సంవత్సరాలు గడిపాడు. దాదాపు 2,400 మీటర్ల ఎత్తులో గల ఈ ప్రాంతంలో గాలిమర (Wind Mill) ద్వారా విద్యుత్తును పొందేవారు. అయినా, శీతాకాలంలో వీచే తుఫానులకు వారు ఉపయోగించే పరికరాలన్నీ ధ్వంసమయ్యాయి. చలినుంచి తట్టుకోవడానికై **విస్కీలో** ఆ మంచునే కలుపుకునేవారు. అలా ఓసారి గ్లాసులో వేసిన మంచులో గాలిబుడగల్ని చూసి, ఆ బుడగలకు, వాతావరణానికి సంబంధం వుంటుందన్న తన సిద్ధాంతానికి ఆధారం దొరికినట్టుగా భావించి, తన ప్రయోగాన్ని మరింతగా అభివృద్ధి చేశాడు. 1959లో మొదలైన పరిశోధన 1974 నాటికి దక్షిణ ధృవం దగ్గర ఓ పరిశోధనా కేంద్రాన్ని నెలకొల్పేలా చేసింది. ఈ ప్రాంతంలోనే చరిత్రపూర్వపు మంచును సేకరించి గతించిన కాలపు భూతాపాన్ని లెక్కగట్టారు. దాదాపు 20,000 సం॥ల క్రితం మంచులో కార్బన్ డయాక్సైడ్ చాలా తక్కువగా ఉన్నట్లుగా గుర్తించారు. అలాగే హైడ్రోజన్ గాఢతను బట్టి భూ వేడిని తెలుసుకోవచ్చని కూడా నిర్ధారించాడు.

### 22 సాహసయాత్రలు – మూడు టన్నుల మంచు నమూనాలు:

దాదాపు మూడు దశాబ్దాల పాటుగా సాగిన ఈ సాహస పరిశోధనకై క్లాడ్ బృందం అంటార్కిటికాను 22 సార్లు సందర్శించి, మూడు టన్నులకు పైగా మంచు నమూనాలను విభిన్న ప్రాంతాల నుంచి సేకరించారు. గాలిమర దెబ్బ తినడంతో ఓ సంవత్సరం పాటు విద్యుత్తు లేకుండా గడిపారు. దీంతో తమ తమ కుటుంబాలతో సంబంధాలు కూడా తెగిపోయాయి. సూర్యుడి వెలుతురు వస్తే మహాదానంద పడే పరిస్థితి. నెలల తరబడి సూర్యకిరణాలు లేకపోవడంతో అనేక మానసిక సమస్యలు ఉత్పన్నమయ్యాయి. పాదాలు కొంకర్లుపోగా నడవలేని స్థితి ఏర్పడింది.

ఈ మొత్తం యాత్రలో 1982లో జరిపిన యాత్రకు చాలా ప్రాముఖ్యత సంతరించుకుంది. తీరప్రాంతం నుంచి సుమారు 1400 కి.మీ. లోతట్టులో గల అతిశీతల ప్రాంతమైన (సాధారణ ఉష్ణోగ్రత కన్నా 89.3$^{0}$సె) వొస్టాక్ (Vostok)లో కొత్త పరిశోధనకు నాంది పలికారు. **దర్‌మౌంట్ డి ఉర్విల్లే** (Durmount d Urville) అనే పేరుతో పిలిచిన ఈ స్టేషన్ చుట్టూ పెంగ్విన్‌ల సంచారం వుండేది.



క్లాడ్ లోరియస్ బృందం మంచులోకి రంధ్రం వేస్తున్న దృశ్యం. (11 మంది ఏకధాటిగా 63 గం॥ వేసారు)

### మంచుపొరల్లోకి రంధ్రం :

దాదాపు 1820 నుంచి అంటార్కిటికాకు సాహసయాత్రలు ప్రారంభమైనా, పరిశోధనలన్నీ ఉపరితలానికే పరిమితంగా వుండేవి. క్లాడ్ కూడా మొదట్లో ఈ పరిమితులతోనే పరిశోధనల్ని చేపట్టాడు. కాని ఈ సారి రష్యా, అమెరికా, ఫ్రాన్స్ నిపుణుల బృందంతో చేపట్టిన పరిశోధన భూమికి సంబంధించిన సరికొత్త విషయాల్ని తెలుసుకునేలా చేసింది. పై నుంచి మంచు పొరలలోనికి 2,083 మీటర్ల రంధ్రాన్ని తొలిచి వివిధ మంచు పొరలలో దాగిన గాలిబుడగల్ని, ఉష్ణోగ్రతల్ని తెలుసుకున్నారు. దీంతో దాదాపుగా 1,40,000 సం॥ నుంచి అడుగు భాగపు మంచు పొరలు పొరలుగా రూపొందిందని గుర్తించి, సుమారు 4,20,000 సంవత్సరాల భూ

## అంటార్కిటికా – మానవుడి దేగ కంటికి చిక్కిన విధం!

- అంటార్కిటికా పేరు ఉత్తరధృవం పేరైన ఆర్కిటిక్‌కు వ్యతిరేకమైన అర్థం. దీన్ని క్రీ.శ. రెండో శతాబ్దంలో మారినస్ ఆఫ్ టైర్ (Marinus of Tyre) అనే వ్యక్తి కని పెట్టినట్లు కథనం!
- మొట్టమొదటిసారి 1973లో జేమ్స్ కుక్ (James Cook) బృందం ఈ ప్రాంతాన్ని దాదాపు 240 కి.మీ. దూరం నుంచి చూడడం జరిగింది. దక్షిణ ధృవం చుట్టూ ఏదో తెల్లని ముద్దలాంటి భూభాగం ఉన్నట్లు దూరదర్శినిలో చూసారు. ఈ భాగాన్ని చుట్టివచ్చారు.
- మొట్టమొదట జనవరి 27, 1820న రష్యాకు చెందిన ఫాబియన్ గోటిలిబ్ వాన్ బెల్లింగ్ షావ్‌సెన్ (Fabian Gottlieb von Belling Shausen), మైఖేల్ లాజరెవ్(Mikhail Lazarev)తో కలిసి అంటార్కిటికాకు వెళ్ళారు.
- మూడు రోజుల తర్వాత జనవరి 30, 1820న ఐరిష్ దేశస్థుడైన ఎడ్వర్డ్ బ్రాన్స్ ఫీల్డ్ (Edwand Bransfied) ట్రినిటి ద్వీపకల్పం (Trinity Peninsula)ను చూసాడు.
- పదినెలలు తర్వాత అమెరికాకు చెందిన నతానియల్ పాల్‌మర్ (Nathaniel Palmer) మరో యాత్రను చేసాడు. తర్వాత సంవత్సరానికి అమెరికాకు చెందిన జాన్‌డేవిస్(Cap Johon Davis) మొదటిసారి అంటార్కిటికా మంచుపై కాలుపెట్టాడు.
- 20వ శతాబ్దపు మొదటిభాగంలో బ్రిటన్‌కు చెందిన రాబర్ట్ ఫాల్కన్ స్కాట్ (Robert Falcon Scott) డిసెంబర్ 13, 1911న మొదటిసారి దక్షిణ ధృవాన్ని చేరుకున్నాడు.
- అంటార్కిటికా వీరోచిత సాహసయాత్రకు 1914–17లో నాయకత్వం వహించిన ఎర్నెస్ట్ షాక్‌లెటన్ (Sir Ernest Shackleton) మొదటిసారి అంటార్కిటికా ఖండాన్ని దాటాడు. ఇంగ్లాండ్ నుంచి బయలుదేరిన ఎండ్యూరెన్స్(Endurance) పేరుగల నౌక, తర్వాత మంచులో కూరుక పోగా ఎర్నెస్ట్ మొత్తం 27 మంది సిబ్బందిని రక్షించాడు. తర్వాత జరిగిన సాహసయాత్రలో ఈయన అంటార్కిటికాలో దుర్మరణం చెందాడు.
- తర్వాత జరిగిన సాహసయాత్రలన్నీ పరిశోధనకై జరిగినవి.
- ఎందరో తమ ప్రాణాల్ని పోగొట్టుకున్నారు.
- ఎవరెస్టు శిఖరాన్ని ఆవిష్కరించిన వారికి వచ్చిన గుర్తింపు అంటార్కికా సాహసయాత్రలకు రాలేకపోవడం గమనార్హం!

సంబంధిత ఉష్ణోగ్రతల్ని లెక్కించవచ్చని తేల్చుకున్నారు. తర్వాత 1999 మరింత లోతుగా 3,623 మీటర్ల రంధ్రాన్ని వేసి మంచు యుగానికి నాలుగు దశలున్నట్లు లెక్కించారు. మంచులోని గాలిబుడగల్లోని ఉష్ణోగ్రతలతో భూతాపాన్ని, మంచు వయస్సును వరుసగా 18,000 సం॥లు, 1,35,000 సం॥లు, 2,45,000 సం॥లు 3,35,000సం॥లు అని తేల్చుకున్నారు. ఈ రూపాంతరానికి భూకక్ష్యలకు, సూర్యుడి యొక్క వికిరణంకు (irradiation) సంబంధం వున్నట్లుగా గుర్తించాడు. ఈ విధానమే విభిన్న వాతావరణ మార్పులకు దారి తీసిందని నిర్ధారించాడు.

ఇలా సేకరించిన గణాంకాల్ని నేటి వాతావరణానికి అన్వయించి భూతాపానికి ఆధునిక మానవుడే కారణమని నిర్ధారించాడు. అలాగే భూతాపానికి హరిత వాయువులకు చాలా దగ్గరి సంబంధం వున్నట్లుగా మంచులో దాగిన గాలి బుడగల ద్వారా గుర్తించాడు.



వివిధ దేశాల పరిశోధక క్యాంపులు

### గత స్మృతుల చిరునామా అంటార్కిటికా! (Past temperature)

భూగోళానికి సంబంధించిన గత కాలపు వాతావరణ పరిస్థితులు క్లాడ్ బృందం పరిశోధనలతో బయటి ప్రపంచానికి తెలిసాయి. మంచు పొరల్లో దాగిన విభిన్న భాగాలను పరిశీలించగా, లక్షల సంవత్సరాల క్రితం హరిత వాయువుల ప్రభావం అంతంత మాత్రమేనని తేల్చారు. మానవ మనుగడ, విధ్వంసక చర్యలతో హరితవాయువుల ఉద్గారం బాగా పెరిగిందని, దీంతో భూతాపం రోజు రోజుకు పెరుగుతుందని గుర్తించిన క్లాడ్ ఈ కింది నిర్ధారణలకు వచ్చాడు.

- మంచు పొరలు అవపాతాన్ని, భూచరిత్రను చెపుతాయి. (about precipitation)
- భూగోళ గత ఉష్ణోగ్రతను సాక్షాత్కరిస్తాయి. (temperature)
- వాతావరణంలోని విభిన్న సమ్మేళనాలు, ఎప్పుడు, ఎలా ఏర్పాడ్డాయో తెలుపుతాయి. (atmospheric c omposition)

## పెంగ్విన్‌ల మంచు ఖండం - అంటార్కిటికా!

భూగోళంపై గుర్తించబడిన ఏడు ఖండాల్లో జనవాసం లేని ఖండం అంటార్కిటికా! అంటార్కిటికా అనగానే పెంగ్విన్‌లు మన ముందు కదలాడుతాయి. పెంగ్విన్‌లతో పాటుగా సముద్రపు సీల్లు (seals), పీతలు (carbs) తదితర సముద్రజీవుల ఆవాస ప్రాంతమే దక్షిణ ధృవపు మహా మంచుఖండం! దక్షిణ మహాసముద్రంచే చుట్టబడిన ఈ ఖండంలో జనావాసం ఏర్పడలేదు. కారణం ఇక్కడ దాదాపు సంవత్సరంలో సరాసరి ఉష్ణోగ్రత $-60^0$ - $10^0$ మధ్యన వుండడమే. కాని, గత సంవత్సర (2012)లో జులై2న అత్యధిక ఉష్ణోగ్రత $18.3^0$ ఉష్ణోగ్రత నమోదైంది. భూగోళంకు పట్టుకున్న మానవ వైరల్ జ్వరానికి ఇది నిదర్శనం!


- **వైశాల్యం :** 14.2 మిలియన్ చ.కి.మీ. (5వ పెద్ద ఖండం)
- **జనాభా :** సుమారు 5,000 (అంతా పరిశోధక, సహాయక బృందాలే!)
- 98% మంచుతో ప్రపంచ మంచులో 90% ఇక్కడే వుంది.
- భూగోళంపై గల స్వచ్ఛ జలంలో 70% జలం ఈ ఖండాలలోనే వుంది.
- సరాసరి మంచు పలుకలు మందం : 2,160 మీటర్లు. కాని ఫిబ్రవరి 28, 2013న పశ్చిమ భాగంలోని ఆస్ట్రోలాబ్ సబ్ గ్లాసియర్ ప్రాంతంలో అత్యధికంగా 4,497 మీటర్ల మందం రికార్డు అయింది.
- దాదాపు భారత్‌తో సహా 30 దేశాలు ఈ ఖండంపై పరిశోధనల్ని చేస్తున్నాయి. భారత్ పరిశోధనా కేంద్రాలు: దక్షిణ గంగోత్రి/మైత్రి/ భారతి
- ఇందులో 7 దేశాలు ఈ ఖండం తమదంటూ ప్రచారం సాగిస్తున్నాయి. అవి. అర్జెంటినా/ ఆస్ట్రేలియా/ చిలీ/ ఫ్రాన్స్/ నార్వే/ న్యూజిలాండ్/ బ్రిటన్.

భవిష్యత్‌లో ఈ ఖండంపై ఆధిపత్యం కోసం వివిధ దేశాల మధ్య యుద్ధం జరిగే అవకాశం లేకపోలేదు.

- వాయువుల గమనాన్ని, వేగాన్ని, జరిగిన, జరుగుతున్న మార్పుల్ని చెవిటి వారైన మానవులకు హోరెత్తిస్తాయి. (present wind pattern)
- అగ్ని పర్వతాల ఉనికిని, కదలికల్ని మన కళ్ళకు జిగేల్ మనిపిస్తాయి. (status of volcanic activity)

### నిరంతర పరిశోధనా! నిగ్గుతేల్చిన నిజాలు!?

ఓ ప్రాంత పరిశీలనకై జీవితాంతం సాధన చేసిన ఘనత కేవలం క్లాడ్ లోరియస్‌దే! అలాగే పరిపూర్ణ జీవితాన్ని ఆస్వాదిస్తున్న అసామాన్యుడు కూడా ఈయనే! ప్రత్యక్షంగా, పరోక్షంగా భూ అంతర్గత, బాహ్య ఆరోగ్య స్థితిగతుల్ని తులనాత్మకంగా పరిశీలించడమే కాక, మిలియన్ సంవత్సరాల క్రితం నాటి భూ ఉష్ణోగ్రతల్ని, వాతావరణ పరిస్థితుల్ని ఇరవయొకటవ శతాబ్దానికి చాటింపు వేసి, యావత్ ప్రపంచాన్ని అప్రమత్తం చేసిన క్లాడ్ నిజంగా ఆధునిక ప్రపంచానికి ఓ ఆరాధ్యుడే! ఈ హెచ్చరికలే నేటి పెట్టుబడి దేశాలు, కార్పొరేట్ శక్తులను కదలించి, పర్యావరణ, వాతావరణ, భూపరిరక్షణ దిశగా ఆలోచించేలా చేస్తున్నాయి. దోపిడి వర్గాలకు ప్రాతినిథ్యం వహిస్తున్న అగ్రదేశాల, ఎల్లకాలం అభివృద్ధి చెందుతున్న దేశాంగానే మిగిలిపోతున్న భారత్ పాలకులను కూడా ఈ దిశగా ఆలోచించేలా చేసాయి. 2015 నాటి **ప్యారిస్** ఒప్పందానికి **కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్** (COP) లను ముందుకు నెట్టుతున్నది. మొన్నటి **గ్లాస్గో** ($COP_{26}$) లో జరిగిన చర్చలు కూడా ఈ కోవలోనివే!



మొదటి దశ యాత్ర - యుక్తవయస్సులో క్లాడ్ లోరియస్

తన ఆరు దశాబ్దాల (1859 నుంచి) అంటార్కిటికా పరిశోధనలపై 2015లో **మంచు, ఆకాశము** (Ice & Sky) అనే సినిమా నిర్మించబడగా, అందులో స్వయంగా క్లాడ్ లోరియస్ నటించి పాల్గొనడం, అదే సంవత్సరం భౌగోళిక పర్యావరణ పరిరక్షణకై ప్యారిస్‌లో ప్రపంచస్థాయి ఒప్పందం (Paris accord) జరగడం యాదృచ్ఛికమే! ఇలాంటి అరుదైన అనుభూతులు ఇప్పటి వరకు ప్రపంచస్థాయి శాస్త్రజ్ఞులకు ఎవరికి దక్కలేదు. అందుకే ఆయనకు ప్రపంచస్థాయిలోని పర్యావరణ సంబంధ అత్యుత్తమ అవార్డులన్నీ దక్కాయి. ఒక్క నోబెల్ బహుమతి తప్ప!

ఆయన విరచిత పుస్తకం, The White Planet: The Evolution and Future of our Frozen Worldను రేపటి భవిష్యత్ విధాతలైన యువత, విద్యార్థులు విధిగా చదవాలి! చదివేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులది, ఆలోచనాపరులైన తల్లిదండ్రులదే!!

ఇదో అత్యాశ కాదని... భావిస్తూ...

(వచ్చే సంచికలో అంటార్కిటికాపై జరిగిన మరికొన్ని పరిశోధనల్ని చూద్దాం!)

- డా।। లచ్చయ్య గాండ్ల, m : 9440116162
e : drglachaiah@gmail.com

# అసఫ్‌జాహీల పాలనలో విద్యాభివృద్ధి

కుతుబ్‌షాహీల పతనం తర్వాత గోల్కొండ రాజ్యము మొఘలుల ఆధీనంలోకి వెళ్ళింది. అది మొఘల్ రాజ్యంలో ఒక సుబుగా మారింది. దీనిపై కమురుద్దిన్ చింక్‌లిచ్ ఖాన్ సుబేదారుగా నియమింపబడ్డారు. ఔరంగజేబు మరణం తర్వాత చింక్‌లిచ్‌ఖాన్ స్వతంత్రంగా పరిపాలన చేశాడు. కానీ స్వతంత్రతను మాత్రం ప్రకటించుకోలేదు. మొఘలు చక్రవర్తిలచే నిజాం అనే బిరుదు పొందాడు. ఇతని వారసులు నిజాం బిరుదుతోనే స్వతంత్రను ప్రకటించుకొని రాజ్య పరిపాలన చేశారు. అసఫ్‌జాహీ వంశస్థులైన వీరు హైదరాబాద్ సుబాను 1721 నుండి 1948 వరకు పరిపాలించారు. వీరి పరిపాలనలో పూర్తి తెలంగాణ, కర్నాటక మరియు మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలు ఉండేవి.

అసఫ్‌జాహీ వంశ తొలినాళ్ళలో విద్యపూర్తిగా నిర్లక్ష్యానికి గురి అయ్యింది. దీనికి అనేక కారణాలున్నాయి. రాజ్యంలో అనిశ్చితి, గందరగోళ పరిస్థితులు కుట్రలు, మరాఠులతో శత్రుత్వం, ఫ్రెంచి, బ్రిటిష్ ఆధిపత్య పోరాటాలలో వీరిని పావులుగా వాడటం, రాజులకు విద్యాభివృద్ధికి సరైన సమయము లేకపోవడం, శ్రద్ధలేకపోవడం, ప్రజలలో కూడా విద్యపట్ల ఉత్సాహం లేకపోవడం, విద్య ఒక ప్రాథమిక అవసరమని అటు పాలకులు ఇటు ప్రజలు గుర్తించకపోవడం. ఫలితంగా విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడలేదు.




రాజ్యంలో కొన్ని ప్రభుత్వ మదరసాలు ఉండేవి. ఉలేమాలు, సూఫీలు ప్రాథమిక విద్యను అందించేవారు. అయితే ఉలేమాలు బాగా చదువుకున్నారు. ఎక్కువ ప్రమాణాలతో విద్యనించేవారు. దాతో సామాన్యులు అంత జ్ఞానాన్ని, వీరి బోధనను అర్థం చేసుకోలేకపోయేవారు. ఇక ఖానుగీ పాఠశాలలు అనగా ప్రైవేటు పాఠశాలలు తెలుగు విద్యను నేర్పించేవి. అయితే ఇవి కూడా కేవలం ప్రాథమిక విద్యను నేర్పించే వరకే ఉండేవి. ఈ పరిస్థితి 19వ శతాబ్దం మధ్యకాలం వరకు నడిచింది. మొదటి సాలార్జంగ్ దివాన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పరిస్థితిలో మార్పు వచ్చింది. విద్యాభివృద్ధికి బాధ్యతలు చేపట్టారు. అయితే అవి హైదరాబాద్‌కు మాత్రమే పరిమితమైనాయి. సాలార్జంగ్ సంస్కరణలతో నిజాం రాజ్యంలో ఆధునికీకరణ యుగం ప్రారంభమైంది. అది మహబూబ్ అలీఖాన్ కాలం నాటికి పరుగులు పెట్టింది. మీర్ ఉస్మాన్ అలీఖాన్ కాలం నాటికి చాలా అభివృద్ధి సాధించింది.

1853లో సాలార్జంగ్ దివాను అయినపుడు విద్యావ్యవస్థ క్షీణదశలో ఉంది. ఈ కాలంలో విద్యా ప్రోత్సాహానికి మదరసాలకు దానాలు, విద్యార్థులకు వసతులు, తిండి, బట్ట ప్రభుత్వమే చూసుకునేది. ఉపాధ్యాయులను కూడా ఉత్తర భారతం నుండి, ఇరాక్, బుఖారా నుండి పిలిపించేవారు. కొందరు ఉన్నత, ధనిక కుటుంబాలకు చెందిన వారు స్వంతంగా ఉపాధ్యాయులను నియమించుకొని తమ పిల్లలకు చదువులు చెప్పించుకునేవారు.

**తొలుత పాఠశాలలు :** 1834లో ఇంగ్లాండు చర్చికి చెందిన క్లెర్జిమెన్ ఇంగ్లీషు పబ్లిక్ స్కూలును ప్రారంభించింది. ఇందులో ఆంగ్లో ఇండియనులకు ప్రవేశముండేది. 1853-54లో సాలార్జంగ్1 దారుల్-ఉల్-ఉలుమ్ (ఓరియంటల్ కాలేజి)ను హైదరాబాద్‌లో ప్రారంభించాడు. ఈ పాఠశాలలో 160 మంది విద్యార్థులుండేవారు. 185లో సిటీ ఇంగ్లీషు పాఠశాల ప్రారంభించబడింది. ఇందులో ఇంగ్లీషు, అరాబిక్, పర్షియన్, హిందుస్థానీ, తెలుగు, కన్నడ మరాఠీ భాషలలో బోధన ఉండేది. అందులో అరబిక్, పర్షియన్, ఇంగ్లీషు భాషలలో బోధన జరిగేది. 1860లో తెలుగు, మరాఠీ భాషలు కూడా బోధనలో చేర్చబడ్డాయి. గణితం, భౌతిక, రసాయనిక, ఖగోళ శాస్త్రాలు విషయాలుగా ఉండేవి. ఇదే సంవత్సరం సాలార్జంగ్ ప్రతి జిల్లా కేంద్రంలో, తాలూకా కేంద్రాలలో ఒక్కొ పాఠశాలలు తెరువబడింది. 1868లో సాదరుల్ మహం డిపార్ట్‌మెంటల్ మినిస్టర్‌గా నియమించబడిన తర్వాత విద్యను మిస్లేనియస్ మినిస్టర్ క్రిందకి చేర్చారు. 1869లో డబ్ల్యూ.హెచ్. విల్కిన్‌సన్ ఎడ్యుకేషన్ సెక్రటరీగా మరియు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్పెక్టర్ అధికారిగా నియమింపబడ్డాడు. అతని కాలంలో విద్యావ్యవస్థ పునర్వవస్థీకరింపబడింది. విద్యా వ్యవస్థలో నూతన ప్రణాళికలను ప్రవేశపెట్టడం జరిగింది. విద్యాబోధనలో నూతన పద్ధతులు ప్రవేశపెట్టడం జరిగింది. అతని అనంతరం వచ్చిన అతని వారసుడు ఇనాయత్ ఉర్ రహమాన్ విద్యను ఇంకా అభివృద్ధి చెందించాడు. ఈ విధంగా హైదరాబాద్‌లో నూతన విద్యావిధానానికి సాలార్జంగ్ దారులు వేశాడు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను, వైద్య, సాంకేతిక కళాశాలలను ప్రారంభించాడు. వీటి పర్యవేక్షణకు అధికారులను నియమించాడు. ఈ చర్యలతో హైదరాబాద్ రాజ్యంలో విద్య కొత్త పుంతలు తొక్కింది.

**క్రిస్టియన్ మిషనరీలు :**

క్రిస్టియన్ మిషనరీలు కూడా ఈ కాలంలో విద్యా వ్యాప్తికి

కృషి చేశాయి. 1834లో సెంట్ జార్జి గ్రామర్ స్కూలు, 1855లో ఆల్ సెయింట్స్ హై స్కూలు ప్రారంభించబడ్డాయి. సెయింట్ గ్రామర్ స్కూలు బ్రిటిష్ వారి పిల్లల కోసం, ఆల్ సెయింట్ హైస్కూలు నిజాం ఆర్మీ స్టాఫ్ కోసం (బ్రిటిష్ సైన్యం పిల్లల కోసం) ఏర్పాటు చేయడం జరిగింది. అనంతర కాలంలో ఇది అందరికోసం ద్వారాలు తెరిచాయి. 1865లో మిషనరీలు ఒక అనాథాశ్రమాన్ని ప్రారంభించాయి. వారి విద్యకోసం ప్రభుత్వం గ్రాంటును ఇచ్చింది. 1881లో వరంగల్లులో మరొక అనాథాశ్రమం స్థాపించారు. విద్యాశాఖ దీని బాగోగులు చూసుకునేది.

1860లో సివిల్ ఇంజనీరింగు కాలేజి ప్రారంభించబడింది. దాని క్రింద ఆంగ్ల మాధ్యమంలో ఒక పాఠశాల ప్రవేశపెట్టబడింది. అనంతరం ఆ పాఠశాల దాని నుండి వేరు చేయబడి చాదర్ఘాట్ ఆంగ్లో వెర్నాక్యులర్ పాఠశాలగా మార్చారు. అనంతరం అదే హైదరాబాద్ కాలేజీగా మారింది. అది బి.ఎ. ప్రమాణాతో 1884లో మద్రాసు విశ్వవిద్యాలయం కిందికి వెళ్ళింది. 1878లో సాలార్జంగ్ చాదర్ఘాట్లో ఒక పాఠశాల ప్రారంభించాడు. దానికి మదరసా – ఇ – ఆలియా గా పేరు మార్చారు. ఇది తన కుమారుల కోసం, ఉన్నత కుటుంబాల కుమారుల కోసం ఏర్పాటు చేయబడింది. సాలార్జంగ్ మేనల్లుడు ముకరం – ఉద్ – దౌలా మదర్సా–ఇ–ఐజాను ఉన్నత కుటుంబాల కోసం ప్రారంభించాడు. 1884 కాలం నాటికి దివానీలో 162 పాఠశాలలు ప్రారంభమైనాయి. అందులో 13 హైదరాబాద్లో ఉండేవి. అందులో 105 పర్షిక్మీన్, 35 మరాఠీ, 19 తెలుగు, 3 ఇంగ్లీషు మీడియం పాఠశాలలు ఉండేవి. వీటిలో ప్రైవేటు స్కూళ్ళు, చర్చి పాఠశాలలు ఉండేవి. ఈ స్కూళ్ళపైన 5గురు డివిజనల్ ఇన్స్పెక్టర్లు మరియు బోధనా సిబ్బంది నియమింపడ్డారు. 1883లో టీచర్లకు శిక్షణ ఇచ్చే సంస్థను కూడా ప్రారంభించారు.



విద్యకు 2 లక్షల రూపాయలు కేటాయిచంబడింది. దారుల్–ఉల్–ఉలుమ్ లేదా ఒరియంటల్ కాలేజి విభజింపబడి 5 శాఖలుగా మారింది. 1. ఖురాను పాఠశాల 2. అంబిక్ హైస్కూలు 3. పర్షియన్ హైస్కూలు 4. రెండు ప్రాంతీయ భాషల్లో పాఠశాలలు 5. ఆంగ్లో వెర్నాక్యులర్ పాఠశాల. అయితే ఇందులో బోధించడానికి ఉపాధ్యాయులు కరువయ్యారు. దాంతో ఉపాధ్యాయుల నియామకం వారికి శిక్షణ తప్పనిసరి అయ్యింది. దానికోసం 1889లో వెస్లియన్ మిషన్ వాళ్లు తెలుగు నార్మల్ స్కూలును టీచర్ల శిక్షణ కోసం ఏర్పాటు చేశారు. ఫలితంగా ఉపాధ్యాయులందరూ శిక్షణ పొందగలిగారు. అయితే స్త్రీ ఉపాధ్యాయుల సంఖ్య తక్కువగా ఉండేది. వారికోసం ఇదే శిక్షణ సంస్థ రెండు స్త్రీ ఉపాధ్యాయ శిక్షణ సంస్థలను అనుసంధానంగా ప్రారంభించింది. ఆ రెండింట్లో ఒక సంస్థ సికిందరాబాద్ వెస్లీ మిషన్కు, రెండవది ఎలిజబెత్ స్లాన్లీ గర్ల్స్ హై స్కూలుకు అనుసంధానం చెయ్యబడ్డాయి. ఇక్కడ శిక్షణ పొందిన టీచర్లను ఎక్కడ అవసరమైతే అక్కడ నియమించారు. 1871-1880ల మధ్య విద్యా వ్యవస్థలో త్వరిత, అధిక పురోగతి కన్పించింది. ఈ మధ్య కాలంలో ప్రైవేటు పాఠశాలలు, ఖాన్లీ పాఠశాలలు ఏర్పాటు చేయబడ్డాయి. మదరస–ఇ–ఆలియాలో ఫీజులు అధికంగా ఉండేవి. మదరస–ఇ–ఐజాలో తక్కువగా ఉండేవి. అందుకే చాలా మంది ఇందులో చేరేవారు. ఇందులో పర్షియన్, అరబిక్, ఉర్దూ, ఇంగ్లీషు బోధింపబడేవి. వీటితో బాటు అర్థమెటిక్, చరిత్ర, ఖగోళశాస్త్రం, భూగోళశాస్త్రం బోధింపబడేవి. పిల్లలను ప్రోత్సహించడానికి ఉపకారవేతనాలు, స్టైఫండ్లు ఇచ్చేవారు. వారి రవాణాకోసం ఎడ్లబండ్లు, బగ్గీలను ఏర్పాటు చేశారు. వీటి వలన ప్రజలకు కూడా నెమ్మదిగా విద్య యొక్క విలువ తెలిసింది. దాంతో సమాజంలో విద్య యొక్క, విద్యా సంస్థల యొక్క గుర్తింపు, విలువ పెరిగింది. నెమ్మదిగా అనేక రకాల విద్యా సంస్థలు పుట్టుకు రావడం మొదలయ్యింది.

### మతపరమైన విద్యాసంస్థలు :

ఫజేలాత్ జంగ్ బహదూర్ మతపరమైన విద్యను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో 1876లో జమా–ఇ–నిజామియా అనే ఇస్లామిక్ లెర్నింగ్ సెంటర్ను ప్రారంభించాడు. ఇందులో ఈజిప్టులో ఉన్న అల్–హాజర్ విశ్వవిద్యాలయంలో ఉన్న విద్యావిధానాన్ని శాఖలను ప్రవేశపెట్టారు. 1882లో ఇదే ఉద్దేశ్యంతో మదరస–ఇ–దీనియా అనే మరొక సంస్థ స్థాపించబడింది. 1946 నాటికి హైదరాబాద్లో 31 మత సంస్థలు ఏర్పడ్డాయి.

### హిందూ మత విద్యా సంస్థలు :

ఇస్లాం బోధనకు పాఠశాలలు ఏర్పాటుకావడాన్ని స్ఫూర్తిగా తీసుకొని శివరామశాస్త్రి సంస్కృతంలో వేదిక ధర్మప్రకాశిక అనే హిందుమత సంస్థను స్థాపించాడు. దీనిని నడపడానికి హిందువులు చాలా మంది విరాళాలిచ్చారు. కొంత ధనం విద్యాశాఖ కూడా ఇచ్చేది. ఇందులో సంస్కృతంతో పాటు మరాఠి, పర్షియన్, ఇంగ్లీషు భాషలు కూడా నేర్పబడేవి. 1899లో మరొక సంస్కృత కళాశాల మతపరమైనది తెరువబడింది.

### ప్రైవేటు పాఠశాలలు :

మొదటగా ప్రారంభించబడిన ప్రైవేటు స్కూళ్ళు ఇంగ్లీషు విద్యను బోధనా మాధ్యమంగా ఎంచుకున్నాయి. 1880లో రెండు ప్రైవేటు పాఠశాలలు ఇంగ్లీషు మాధ్యమంలో బోధించడానికి ఏర్పడ్డాయి. అవి ధర్మవంత్ హైస్కూలు మరియు ముఫీదుల్–ఆనం–హైస్కూలు అయితే 1883 నుండి వీటికి ప్రభుత్వం నుండి ఎయిడ్ (సహాయం) లభించింది. కులమత ప్రాతిపదికతో పని లేకుండా ఇందులో ప్రవేశం

లభించేది.

1877లో సిటీ హైస్కూలు, మరియు చాదర్‌ఘాట్ హైస్కూలు (దీనికి గ్లోరియా హైస్కూలు అని కూడా అనేవారు) ను అఘోరనాథ ఛటోపాధ్యాయ ప్రారంభించాడు. అనంతరం ఇవి రెండు కలిసిపోయి చాదర్‌ఘాట్ హైస్కూలుగా మద్రాసు యూనివర్శిటీ ఆధ్వర్యంలో సెకండరీ గ్రేడ్ కళాశాలగా నడిచింది. 1881లో ఇది మొదటి గ్రేడ్ కాలేజీగా మారి నిజాం కాలేజి పేరుతో నడిచింది. ఈ సమయానికి పెద్ద కళాశాలలు ఏర్పడ్డాయి. 1. నిజాం కాలేజీ హైదరాబాద్‌లో 2. దారుల్-ఉల్-ఉలుమ్ ఓరియంటల్ కాలేజీ హైదరాబాద్‌లో 3. ఔరంగాబాద్ కాలేజీ ఔరంగాబాద్‌లో. మహబూబ్ అలీఖాన్ రాజ్య సంస్థాపనా సమయంలో ఆయన పేరుమీద మహబూబ్ కళాశాల కట్టబడింది. 1895లో అసిఫియా హైస్కూలు అనే రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూలు ప్రారంభించబడింది. ఇది రాజ్య సైనిక అధికారుల పిల్లల కోసం ఏర్పాటు చేసినది.

**ప్రాంతీయ భాషలలో పాఠశాలలు :**

మరాఠీ మాతృభాషలో ఒక పాఠశాలను ఏర్పాటు చేయాలని ఉద్దేశ్యంతో సర్ డింగ్రే మరియు శ్రీకర్మాకర్ 1901లో మొదటి మరాఠీ ప్రైవేటు పాఠశాలను స్థాపించాడు. ఈ పాఠశాలనే వివేక వర్ధినీ పాఠశాలగా మారింది. అదే విధంగా తెలుగు పాఠశాలలుండాలని 1904లో రంగారావు కాళోజీ, రాధాబాయి కాళోజీ జ్ఞాపకార్థం చాదర్‌ఘాట్‌లో ఒక పాఠశాల స్థాపించాడు. ఉర్దూ బోధన మాధ్యమంగా మౌల్విమహమ్మద్ అబ్దుల్ రజాక్ అన్వరులూమా కళాశాలను స్థాపించాడు.

**ప్రభుత్వ పాఠశాలలు :**

1859లో దారుల్-ఉల్-ఉలూమ్ ప్రారంభించిన తర్వాత ప్రతి తాలూకాలో రెండు పాఠశాలలు ఒకటి పర్షియన్ ఒకటి స్థానిక భాషల్లో ఏర్పాటు చేయాలని ఆజ్ఞలు విడుదల చేయబడ్డాయి. వాటిలో గణితం, వ్యాకరణం, భూగోళం చరిత్ర బోధింపబడేవి. 1893లో పదివేలు జనాభా ఉన్న ప్రతి టౌన్‌లో ఆంగ్లో వెర్నాక్యులర్ మిడిల్ స్కూళ్లు ప్రారంభించబడ్డాయి. స్థానిక సంస్థలలోని పాఠశాలలో ఇద్దరు పటేళ్ళు ఇద్దరు పట్వారీలు ఒక తహసిల్దారు ప్రెసిడెంట్‌గా ఉన్న తాలుకలో ఒక పటేల్ ఒక పట్వారీ తహసిల్దార్ ప్రెసిడెంట్‌గా వారి ఆధ్వర్యంలో ఈ స్కూళ్లు నడిచేవి. తాలుక్‌దారు విద్యా ఇన్‌స్పెక్టరుగా వ్యవహరించేవాడు. అతను స్కూళ్ళను పర్యవేక్షణ చేసేవాడు. 1868 నాటికి ఈ బాధ్యతలు రెవెన్యూ అధికారులకు బదిలీ చేయడం జరిగింది. 1870లో పబ్లిక్ ఇన్స్‌పెక్టర్ పైన పర్యవేక్షణ, అదుపును వరంగల్ ఇంజనీరింగు కళాశాల ప్రిన్సిపల్‌కు ఇవ్వడం జరిగింది.

1871లో ప్రాంతీయ పర్యవేక్షణకు ఒక డైరెక్టర్ నియమింపబడ్డాడు. అతను జిల్లాలోని అన్ని స్కూళ్ళ అభివృద్ధిని పర్యవేక్షించేవాడు. విద్యకోసం కేటాయించిన పద్దును 2.29 లక్షలకు పెంచబడింది. 1906లో ఇమామల్ ముల్క్ సిరాజుల్ హసన్ పబ్లిక్ ఇన్స్‌ట్రక్షన్ శాఖకు డైరెక్టర్‌గా నియమించబడ్డాడు. ఈయన కాలంలో బాలికల విద్యకు అధిక ప్రోత్సాహం లభించింది. 1910లో ఎం.ఏ.టి. మాథ్యూ విద్యా సలహాదారుగా నియమితుడయ్యారు. ఈయన విద్యావిషయంలో అనేక కీలకమైన సూచనలు చేశాడు. ఫలితంగా ప్రాథమిక విద్య, పాఠశాలలపై తనిఖీ, ఉపాధ్యాయుల నియామకం, పాఠ్య ప్రణాళిక, మూల్యాంకనం, గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇవన్నీ ప్రారంభించబడ్డాయి. 1884లో బ్లంట్ హైదరాబాద్‌లో ఉన్నప్పుడు ఇక్కడ ఒక మహమ్మదీయ యూనివర్శిటీ ఉంటే బాగుంటుదని అప్పటి దివాను రెండవ సాలార్జంగ్‌తో చర్చించారు. ఆయన దానికి ఆరవ నిజాం మహబూబ్ అలీ ఖాన్‌కు చెప్పడం ఆయన దానిని ఆమోదించడం జరిగింది. కానీ అది ఆయన కుమారుని కాలంలో ఫలవంతమైంది.

మీర్ ఉస్మాన్ అలీఖాన్ కాలం నాటికి విద్య చాలా అభివృద్ధిని సాధించింది. 1911లో మీర్ ఉస్మాన్ అలీఖాన్ తండ్రి మరణానంతరం సింహాసన మధిష్ఠించాడు. ఆయన కాలంలో హైదరాబాద్ రాజ్యం అన్ని రంగాలలో అభివృద్ధిగాంచింది. ఆ సమయంలో విద్యా సలహాదారు అయిన ఎం.ఎ.టి మాథ్యు రాజ్యంలోని విద్యావ్యవస్థపై కూలంకష సర్వే నిర్వహించి ఒక రిపోర్టు తయారు చేశాడు. అందులో విద్యాభివృద్ధికి కొన్ని సంస్కరణలను సూచించాడు. అవి 1. ప్రైమరీ



విద్యను బాగా విస్తరింపచేయాలని 2. ప్రాథమిక విద్యలో మాతృభాషనే వాడాలి 3. వెనుకబడిన తరగతుల వారికి ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు 4. విద్యా సంస్థలను తనిఖీ చేయడానికి ఇన్‌స్పెక్టర్ ఉండాలి. 5. మహిళా ఇన్‌స్పెక్టర్లను నియమించాలి 6. దారుల్-ఉల్-ఉలుమ్‌ను ఓరియంటల్ విద్యా సంస్థగా గుర్తించాలి 7. ఇంగ్లీషు హైస్కూళ్ళలో సిబ్బందిని బలోపేతం చెయ్యాలి 8. ముఖ్యమైన హైస్కూళ్ళపైన అర్హతగల బ్రిటీష్ అధికారులను నియమించాలి 9. ముఖ్య కేంద్రాలలో ఉన్న నార్మల్ స్కూళ్ళను మార్చాలి. 10. జిల్లాల్లో శిక్షణ కేంద్రాలను ప్రారంభించాలి. 11. ప్రైమరీ, సెకండరీ పాఠశాలలు మరియు పారిశ్రామిక పాఠశాలలో పాఠ్యప్రణాళికను పునర్విమర్శ చేయాలి. 12. పాఠ్యపుస్తకాల కమిటీని ఏర్పాటు చేయాలి. 13. గ్రాంట్ ఇన్ ఎయిడ్ కోడ్‌ను ఏర్పాటు చేయాలి. 14. హైదరాబాద్‌లో ప్రత్యేక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలి. ఈ సంస్కరణలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం మొదట ప్రైమరీ విద్యను విస్తరింపజేసి అనంతరం సెకండరీ విద్యను బలోపేతం చేసే ప్రయత్నం చేసింది. ప్రైమరీ

విద్యను పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందింపజేసే ఉద్దేశ్యంతో డా॥ అల్మలతీఫ్‌ను డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్టర్‌గా నియమించారు. అతను విద్యా వ్యవస్థలో నూతన సంస్కరణలను ప్రవేశపెట్టాడు. అతని సంస్కరణలలోనే భాగంగా బాలికల పాఠశాలలపై మహిళా ఇన్‌స్పెక్టర్‌లను నియమించడం జరిగింది. ప్రాథమిక విద్యా విధానంలో పరీక్షలు విధివిధానాలు మార్చబడ్డాయి. ప్రాంతీయ భాషలలో అధికారులకు పరీక్షలు నిర్వహించి వారిపేర్లను డిపార్ట్‌మెంట్‌లో నమోదు చేశారు. మాథ్యూ ప్రతిపాదనల ప్రకారం ప్రాథమిక విద్యావ్యవస్థ మొదలయ్యింది. ఫలితంగా సరైన భవనాలు వసతులతో సరిపోయినంత సిబ్బందితో సాహి పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక నిధులతో నడిచే పాత పాఠశాలలను అవసరమున్న చోటుకు మార్చడం జరిగింది. ఈ కాలంలోనే 243 పరిశోధనాత్మక పాఠశాలలను స్థాపించడం జరిగింది. 77 స్కూళ్లకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇవ్వడం జరిగింది. అందులో 46 పాఠశాలలు అమ్మాయిల కోసం ఏర్పాటు చేయబడ్డాయి. ఈ దశాబ్దంలోనే ప్రాథమిక అభివృద్ధికి పంచవర్ష ప్రణాళిక ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పథకం క్రింద 12.5 లక్షల నిధులను ప్రైమరీ విద్యకు అదనంగా మంజూరు చేసింది ప్రభుత్వం. నూతనంగా ప్రారంభించిన పాఠశాలలకు 8 సం॥ వరకు ప్రతి సం॥ రూ. లక్ష ఇస్తామని చెప్పింది. రెండు భాషలలో బోధన చేసే పాఠశాలలో సిబ్బందిని పెంచింది. ఉర్దూనే గాక స్థానిక భాషలను బోధించే విధంగా పాఠ్యప్రణాళికను మార్చడం జరిగింది. ప్రాథమిక పాఠ్యప్రణాళిక మార్పు చేయడం జరిగింది. 1938 నుండి నూతన పాఠ్యప్రణాళికను ప్రారంభించాలని నిర్ణయం జరింది. అంతేగాక జాతీయ ప్రాంతాలు, సంస్థానాలు, పైగా ప్రాంతాలలో ఓపెన్ స్కూల్‌లను ఏర్పాటు చేసారు. 1989లో ప్రాథమిక విద్య బాధ్యతను పునరావృత ఖర్చు భత్యాల నుండి వాడాలని నిర్ణయించడం జరిగింది. 1948 వరకు విద్యలోని అన్ని దశలలో బోధనా భాషప ఉర్దు మరియు ఇంగ్లీషుగా ఉండాలి. ప్రాథమిక విద్య మాతృభాషలో ఉండాలి అనుకున్న దానికి తగిన ప్రత్యామ్నాయము చేయలేదు. 1948లో ప్రైమరీ పాఠశాలలో తెలుగులో బోధనను ప్రారంభించారు.

**ప్రతి రెండు సంవత్సరాలకు విద్యాభివృద్ధిపై సర్వేలు జరిపి ప్రజాభిప్రాయాలు తెల్సుకునేవారు. ప్రాథమిక మరియు సాంఘిక విద్యను ఏర్పాటు చేశారు. వీరు విద్యార్థులకు తరగతులకు తగిన పుస్తకాలను ప్రచురించారు.**

అనంతరం సెకండరీ పాఠశాలలో కూడా ప్రారంభించారు. మూడవ తరగతి నుండి హిందీని అదనపు భాషగా ప్రవేశపెట్టారు. హైయ్యర్ సెకండరీ స్కూళ్ళలో ఇంగ్లీషు మీడియాన్ని ప్రవేశపెట్టారు. అంతేగాక అన్ని పాఠశాలలో 5వ తరగతి నుండి ఇంగ్లీషు తప్పనిసరి విషయంగా ప్రవేశపెట్టారు. ప్రైమరీ సెకండరీ స్కూళ్ళలో అన్ని విషయాలను చూసుకోవడానికి దానికి ఒక సలహా సంఘాన్ని నియమించారు. వీరు ప్రతి రెండు సంవత్సరాలకు విద్యాభివృద్ధిపై సర్వేలు జరిపి ప్రజాభిప్రాయాలు తెల్సుకునేవారు. ప్రాథమిక మరియు సాంఘిక విద్యను ఏర్పాటు చేశారు. వీరు విద్యార్థులకు తరగతులకు తగిన పుస్తకాలను ప్రచురించారు. జిల్లాలలో ప్రాథమిక విద్యాభివృద్ధికి మరొక సలహా సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో అధికార, అనధికార సభ్యులు ఉండేవారు. జిల్లాలలో విద్యాభివృద్ధి ఈ కమిటీ ముఖ్యలక్ష్యం. ప్రభుత్వ, ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలలను ఈ కమిటీ సమీక్షిస్తుంది. గ్రామాలల విద్యాభివృద్ధికి మరొక కమిటి ఏర్పాటు చేయడం జరిగింది. 1949లో ఎన్నిక చేసిన 10 ప్రాంతాలలో నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టారు. ఇందులో భాగంగా 6–8 సం॥ వయస్సున్న దాదాపు 98% మంది పిల్లలను విద్య చక్రంలోకి తీసుకురావడం జరిగింది. ప్రైమరీ విద్యపై తీసుకున్నంత శ్రద్ధ సెకండరీ విద్యపై తీసుకోలేదు. ఫలితంగా ప్రాథమిక విద్యలో ఉన్నంత అభివృద్ధి సెకండరీ విద్యలో కన్పించలేదు.

### సెకండరీ విద్య:

20వ శతాబ్దంలో సెకండరీ విద్యపై శ్రద్ధ తీసుకున్నారు. ఇది రెండు శాఖలుగా విభజింపబడింది. ఆంగ్లో వెర్నిక్యులర్ మరియు ఎర్నాక్యులర్. 1920–21లో సెకండరీ విద్య విద్య ప్రణాళికలను మార్చడం జరిగింది. ఈ పాఠశాలలన్న ఉస్మానియా విశ్వవిద్యాలయం కిందికి తీసుకొని వచ్చారు. ముందు ఇవన్నీ మద్రాసు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉండేవి. ప్రాథమిక విద్య అభివృద్ధి జరగడం, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఏర్పాటు తర్వాత సెకండరీ విద్య బాగా అభివృద్ధి చెందింది. ప్రతి తాలూకాలో ఒక మిడిల్ స్కూలు ఏర్పాటు చేశారు. దాదాపు 49 సెకండరీ స్కూళ్ళను ప్రారంభించారు. ఇందులో పట్టా పొందిన, శిక్షణ పొందిన ఉపాధ్యాయులను నియమించారు. ఉపాధ్యాయులంతా శిక్షణ తప్పనిసరి చేశారు. వారి జీతాలను పెంచారు. ఫలితంగా సెకండరీ విద్య పరుగులు తీసింది. నిజాం రాజ్యంలో ఈ కాలంనాటి మూడు రకాల పాఠశాలలు ఉండేవి.

1. విద్యార్థులను హెచ్.ఎస్.ఎల్.సి పబ్లిక్ పరీక్షలు లేదా లోకల్ కేంబ్రిడ్జ్ సర్టిఫికెట్ పరీక్షను చదివించే పాఠశాలలు. ఇవి ఇంగ్లీషు మీడియం పాఠశాలలు.
2. ఉస్మానియా విశ్వవిద్యాలయం కింద మెట్రిక్యులేషన్ పరీక్షకు సిద్ధం చేయించే స్కూళ్ళు
3. పై రెండు కలిపి విద్యార్థులను తయారు చేసే స్కూళ్ళు, మొత్తం మీద రాజ్యమంతటా 940 నాటికి ఇంగ్లీషు హైస్కూళ్ళకీ, ఉస్మానియా హైస్కూళ్ళు 33 ఉండేవి. ఇంకా 196 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉండేవి. 1943 నాటికి సెకండరీ స్కూళ్ళలో కంబైన్ విధానాన్ని రద్దు చేశారు. బోర్డు పూర్తిగా సెకండరీ విద్యపై ఆధిపత్యం తీసుకుంది.

– డా॥ బొల్లేపల్లి సుదక్షణ
m : 98495 20572
e : sudhakshanabollepally@gmail.com

# కషాయం కాచుకునేదెలా?

పశువుల పాలు, తేయాకుతో టీ, కాఫీ కాచుకొని తాగడం కన్నా.. ఔషధ మొక్కల ఆకులతో కషాయం తయారు చేసుకొని తాగటం ఆరోగ్యదాయకం.

కషాయాలను మొక్కల ఆకులతో తయారు చేసుకుంటుంటాం. గుప్పెడు ఆకులను లేదా నాలుగైదు ఆకులను తీసుకోవాలి. వాటిని 150-200 ఎం.ఎల్. నీటిలో వేసి 3-4 నిమిషాలపాటు మరగబెట్టాలి. ఆ కషాయాన్ని వడకట్టి తాగాలి. వేడిగా తాగొచ్చు లేదా చల్లారినాక తాగొచ్చు. అయితే, విధిగా పరగడుపున, సాయంత్రం వేళల్లో కడుపు ఖాళీగా ఉన్నప్పుడు తాగాలి! అంతేకాదు.. రాగి పాత్రలోని లేదా రాగి రేకు ఉంచి శుద్ధి చేసిన నీటిని మాత్రమే కషాయం కాయడానికి వాడాలి!

లెమన్ గ్రాస్తో ఒక వారం, పుదీన ఆకులతో ఒకవారం, తులసి ఆకులతో ఒక వారం, అరికల పొట్టుతో ఒక వారం హెర్బల్ టీ తయారు చేసుకొని తాగటం ఆరోగ్యదాయకం. గోంగూర ఆకులతో కషాయం మహిళల ఆరోగ్య సమస్యలకు దివ్యౌషధంలా పనిచేస్తుంది.

కొత్తిమీరతో ఒక వారం ఇంట్లోనే హెర్బల్ టీ తయారు చేసుకొని.. వడకట్టుకొని తాటి బెల్లం పానకం కలుపుకొని తాగటం మేలు.

ఇలా తయారు చేసుకున్న హెర్బల్ టీలో.. పాలు, పంచదార, బెల్లం, తేనె కలపకుండా... తాటి బెల్లం పానకం కలుపుకొని తాగడం ఆరోగ్యదాయకం.

అరిక (Kodo_Millet)ల పొట్టుతో మిల్లెట్ టీ తయారు చేసుకొని తాగడం ఎంతో ఆరోగ్యదాయకం. అరిక ధాన్యాన్ని మిక్సీ / మర పట్టి అరిక బియ్యం తయాలు చేసిన తర్వాత వచ్చే పొట్టులోనూ ఆరోగ్యదాయకమైన పోషకాలున్నాయి. ఈ పొట్టును తేయాకు మాదిరిగా నీటిలో మరిగించి.. వడకట్టుకొని.. తాటి బెల్లం పానకాన్ని తగుమాత్రంగా కలుపుకొని తేనీరు / కాఫీకి బదులుగా వాడుకోవడం ఉత్తమం.

**రోగనిరోధక శక్తికి 28 రోజులు సప్త పత్ర కషాయాలు**

1. గరిక, 2. తులసి, 3. తిప్పతీగ, 4. మారేడు, 5. కానుగ, 6. వేప, 7. రావి. ఈ 7 ఆకుల కషాయాలను ఇదే వరుసలో ఒక్కొక్కటి 4 రోజుల చొప్పున 28 రోజులు తాగితే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

ఏడాది వరకు చీటికి మాటికి జలుబులు, జ్వరాలు రావు.

**దేశీ ఆహారం.. సంపూర్ణ ఆరోగ్యం**
**సిరిధాన్యాలు కషాయాలు**

నిజమైన, సరైన ఆహారం తింటూ, కషాయాలు తాగుతూ, నడుస్తూ ఉంటే మనుషులు రోగగ్రస్తులు కారు. సరైన ఆహారం తినటం ప్రారంభిస్తే ఉన్న రోగాలూ కొద్ది వారాల్లోనే ఉపశమించి, 6 నెలల నుంచి రెండేళ్లలోపు పూర్తిగా తగ్గిపోతాయి, అవి ఎంతటి మొండి / భయానక రోగాలైనా సరే.

ఆహారం సరైనది కాకపోతే ఏ ఔషధమూ పనిచేయదు. ఆహారం సరైనదైతే ఏ ఔషధమూ అవసరం లేదు, రాదు. ఎంతటి భీకర రోగం ఉన్న వారికైనా సిరిధాన్యాలు, కషాయాలే సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించే అపురూపమైన దేశీ ఆహారం. సిరిధాన్యాలు, కషాయాలు, నడకతోపాటు హోమియో లేదా ఆయుర్వేద ఔషధాలు సంపూర్ణ ఆరోగ్యానికి సోపానాలు.

ఇవి ఎవరికైనా ఆరోగ్యదాయకమైనవి, ఆచరణయోగ్యమైనవి



మాత్రమే కాదు, అన్నిటికీ మించి పర్యావరణ హితమైనవి కూడా.

ఏ రోజైనా ఒకే రకం సిరిధాన్యం తినాలి. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి అదే రకాన్ని తినాలి. కొన్ని రకాలను కలిపి గానీ, ఉదయం ఒక రకం, సాయంత్రం ఒక రకం గానీ తినకూడదు.

కషాయాలను ఉదయం పరగడుపున, సాయంత్రం వేళల్లో తాగాలి. తాగాలనిపిస్తే మధ్యలోనూ తాగవచ్చు. వారానికి మించి ఏ కషాయాన్నీ తాగవద్దు. ఒకే రకం కషాయం వారాల తరబడి తాగకూడదు. అలా చేస్తే ఆ కషాయం కూడా కాఫీ / టీ / మద్యం / గుట్కా మాదిరిగా చెడు అలవాటుగా మారుతుంది.

రోజుకు గంట గంటన్నర సేపు నడవటం తప్పనిసరి. నెమ్మదిగానైనా నడవండి. వేగం ముఖ్యం కాదు. ఎంత సేపు నడిచామన్నది ముఖ్యం. ఉదయం కొంత సేపు, సాయంత్రం కొంత

సేపు నడవండి. సూర్యాస్తమయం, సూర్యోదయం వేళల్లో నడిస్తే మంచిది. అప్పుడు వీలుకాకపోతే మీకు ఎప్పుడు వీలైతే అప్పుడే నడవండి. వయసు పెరుగుతున్నకొద్దీ మరింత ఎక్కువ సమయం నడకకు కేటాయించడం ఆరోగ్యదాయకం.

ఆకలైతేనే తినండి. మూడు పూటలూ తినాల్సిందేనని ఆకలి లేకపోయినా తినొద్దు.

దాహాన్ని బట్టి నీరు తాగండి. ఇన్ని లీటర్లు తాగాల్సిందే అనుకోకండి. అన్నం తిన్న కొద్ది సేపటికైనా, ముందైనా దాహం వేస్తే దాహం తీరే వరకు తాగండి. పనిగట్టుకొని ఎక్కువ, తక్కువ తాగకండి.

పాలు తాగటం పిల్లలు / పెద్దలు / వృద్ధులు అందరూ మానెయ్యాలి. వారానికి ఒక నువ్వుల లడ్డు తింటే చాలు.. కాల్షియం లోపం రానేరాదు. మధుమేహం ఉన్నవారైతే.. నువ్వులను దోరగా వేయించి పెట్టుకొని వారానికి ఒకసారి రెండు, మూడు చెంచాలు తినండి. అంతకన్నా ఎక్కువ తినాల్సిన అవసరం ఎట్టిపరిస్థితుల్లోనూ లేదు.

పశువుల పాల వల్ల ఆడ, మగ, పిల్లలు, పెద్దలు అందరిలోనూ హార్మోన్ అసమతుల్యత వస్తుంది. కేవలం ఈ పాల వల్ల అనేక జబ్బులు వస్తున్నాయి. పశువుల పాలకు బదులు.. నువ్వులు, సజ్జలు, కుసుమలు, పచ్చి కొబ్బరితో పాలు తయారు చేసుకొని తాగండి. పెరుగు, మజ్జిగ చేసుకొని తాగండి. ఈ పాలను నేరుగా గిన్నెలో పోసి పొయ్యి మీద మరగ పెట్టకండి. పశువుల పాలలో మాదిరిగా కొవ్వు ఉండదు కాబట్టి ఇరిగిపోతాయి. ఒక పాత్రలో నీరు పోసి.. ఈ పాలున్న గిన్నెను ఆ నీళ్లలో పెట్టి వేడిచేయండి. గోరు వెచ్చగా తాగండి లేదా తోడెయ్యండి.

**మనం శుద్ధమైన నీటిని, రచనాత్మక (స్ట్రక్చర్) నీటిని తాగుతున్నామా?**

మనలో చాలా మంది ఆర్.ఓ. ఫిల్టర్ నీటిని తాగుతున్నాం, వంటకు వాడుతున్నాం. కానీ, ఈ నీరు శుద్ధమైనదేనా అన్నది ప్రశ్న. డాక్టర్ ఖాదర్ వలి చెబుతున్నదేమంటే... మన ఫిల్టర్లు నీటిలోని బ్యాక్టీరియాను, వైరస్‌ను. ప్లాస్టిక్ నానో కణాలను తొలగించటం లేదు. కాబట్టి ఆర్.ఓ. నీరు సురక్షితమైనవి కావు. ప్లాస్టిక్ నానో కణాలు నీటి ద్వారా కడుపులోకి వెళ్లి చిన్న పేగుల్లో గోడలకు అంటుకుంటున్నాయి. ఇలా అంటుకోవడం ద్వారా ఆహారం ద్వారా మనం తీసుకుంటున్న సూక్ష్మపోషకాలు మన దేహానికి అందుకుండా వృథాగా బయటకు వెళ్లిపోతున్నాయి. కాబట్టి, బాక్టీరియా, వైరస్‌ల దాడి నుంచి... ప్లాస్టికాహార లోపం నుంచి బయటపడాలనుకుంటే మనం తాగే, వంటకు వాడే నీటిని కూడా సరైన పద్ధతిలో శుద్ధి చేసుకోవాలి.




**ఎలా?**

శుద్ధమైన నీటిని పొందడానికి రాగి బిందెలో నీరు లేదా 4 అంగుళాల వెడల్పు, 12 అంగుళాల పొడవు ఉన్న రాగి రేకును ఉంచిన స్టీలు బిందెలో లేదా మట్టి కుండలో నీరు తాగాలి. నీటిలోని ప్లాస్టిక్ కణాలతోపాటు వైరస్, బాక్టీరియాలు రాగి బిందె లేదా రాగి రేకులకు అంటుకుంటాయి. అందువల్లనే, రాగి బిందె అయినా, రాగి రేకు అయినా ప్రతి రోజూ చింతపండు+ఉప్పు లేదా నిమ్మ తొక్క/ రసం+ఉప్పుతో అర నిమిషంలో శుభ్రం చేసుకొని, తిరిగి ఉపయోగించుకోవాలి.



స్టీలు బిందె లేదా మట్టి కుండలోని నీటిలో రాగి రేకును కనీసం 8 గంటలు ఉంచిన తర్వాత ఆ నీటిని వాడుకోవచ్చు. రాత్రి బిందెలో పెట్టిన రాగి రేకును ఉదయం తీసివేసి ఆ నీటిని వాడుకోవచ్చు. ఉదయం రాగి రేకును శుభ్రం చేసి, తిరిగి మరో బిందెలో పెట్టి, సాయంత్రం తీసివేసి ఆ నీటిని వాడుకోవచ్చు.

–డా॥ ఖాదర్ వలి
ప్రఖ్యాత స్వతంత్ర శాస్త్రవేత్త,
ఆరోగ్య, ఆహార నిపుణులు

JBR
ARCHITECTURE COLLEGE
HYDERABAD
(Approved by Council of Architecture, New Delhi - Affiliated to JNA&FAU Hyderabad)
E-mail : jbrarchitecture@jbgroup.org.in, www.jbrachitecture.com


# తురగా ఫౌండేషన్ - బాల చెలిమి

## తురగా జానకీరాణి పిల్లల కథల పోటీలు జులై-సెప్టెంబర్ 2021

## పోటీ ఫలితాల ప్రకటన

తురగా ఫౌండేషన్, బాలచెలిమి పత్రికతో కలిసి, జులై 2021లో తురగా జానకీరాణి పిల్లల కథల పోటీ ప్రకటించింది. చివరి తేదీ అయిన జులై 31కి మాకు 550కి పైగా కథలు అందాయి.

word, pdf, email text, చేతి రాతతో రాసి ఫోటో తీసిన కథలు, పోస్టులో వచ్చినవి... ఇలా 550కి పైగా.... ఒక దఫా ఫిల్టరింగ్ చేయగా, అంటే రిపీట్ లు, నిబంధనలకు సరిపడనవి..అలా రకరకాల కారణాలతో... మొత్తం 315 మంది రచయితులు/రచయిత్రుల నుంచి వచ్చిన 370 కథలు తేలాయి. పోటీకి పంపిన వారిలో చేయి తిరిగిన writers ఉన్నారు. నిన్న మొన్న రాయడం ప్రారంభించి పేరు గడించిన వారు ఉన్నారు. లేత చిన్నారులు ఉన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నగరాలు, పట్టణాలు, పల్లెల నుంచే కాదు, దేశంలో వివిధ ప్రాంతాలు, అమెరికా కెనడా వంటి దేశాల నుంచి కూడా entries వచ్చాయి.




550 కథలు.. మల్లెల వర్షం కురిసినట్లు మేము తడిసి, మురిసిపోయాం... అంత మంచి స్పందన వచ్చినందుకు ధన్యులం అయ్యాము.

తురగా ఫౌండేషన్ టీమ్ ఫిల్టర్ చేసి, కోడ్ చేసిన 370 కథలని మా జడ్జిలకి అందించగా, రెండు నెలలు కనబడకండి, కథలు చదవాలని వాళ్ళు మమ్మల్ని కోప్పడి, ఓపికగా చదివి ఫలితాలు అందచేశారు.

వారి సిఫారసుల మేరకే ఈ ఫలితాలు, ఈ బహుమతుల పంపకాలు.

ఒకటి, రెండు, మూడు బహుమతులను ఇద్దరికి చొప్పున పంచడం వారి సిఫారసుల్లో ఒకటి.

గెలిచిన కథలే కాక, వేరే ఎంపిక చేసిన కథలను కూడా బాలచెలిమి పత్రికలో ప్రచురించడం జరుగుతుంది. వీలుంటే ఒక పుస్తక సంపుటి కూడా.

నగదు బహుమతి, సర్టిఫికెట్ అందచేస్తాం.

ఎంతో కల్పన, ఇంకెంతో భాష, భావ వ్యక్తీకరణ, అన్నింటినీ మించి ఉత్సాహం, మా మీద అభిమానం... కథలు రాసి, మాకు పంపే శ్రమపడ్డ ప్రతి ఒక్కరికీ వెయ్యి నమస్కారాలు. మళ్ళీ మళ్ళీ మేము పోటీలు పెడుతూనే ఉంటాం. మళ్ళీ మళ్ళీ మీరు రాయాలి. ఓపికగా ప్రతి కథ చదివి ఎంతో ఆలోచించి బహుమతులు సూచించిన మా జ్యూరీ సభ్యులకి ధన్యవాదాలు.

**వీరే విజేతలు:**

**మొదటి బహుమతి:** ఇద్దరు విజేతలు: 5,000 రూ. X 2

సూర్యుడు - బుజ్జిమొక్క: అనసూయ అడుసుమిల్లి- హైదరాబాద్

సా-భో : రవి శంకర్ ఉండి

**రెండో బహుమతి:** ఇద్దరు విజేతలు - Rs. 3,500/- X 2

అడవిలో ఆట: M. రమేష్ కుమార్ , విజయనగరం

ఉమ్మడి సొత్తు : వల్లూరి శివ ప్రసాద్, గుంటూరు

**మూడో బహుమతి:** ఇద్దరు విజేతలు- Rs. 2,500/- X 2

అమ్మ మాట: అనసూయ కన్నెగంటి, హైదరాబాద్

కాకిపిల్ల: కే వరలక్ష్మి, హైదరాబాద్

**ప్రోత్సాహక బహుమతులు-** Rs. 2000 X 3

చిన్నారి స్నేహం: హర్షశ్రీ, సిద్ధిపేట

చిట్టి: పీవీ పద్మావతి, ప్రకాశం జిల్లా


పరుల కోసం: రావూరి రమాదేవి, సూర్యాపేట

- వసంత శోభ తురగా
9848035124

# నిజామాబాద్ బడి పిల్లలు ముందు వరుసలో ఉన్నారు

*పిల్లల రచనలకు ప్రాచుర్యం కల్పించడం, ప్రచురించడం, పంపిణీ చేయడం, మార్కెటింగ్ లాంటి సమస్యలూ ఉన్నా, ఇలాంటి అంశాలపై దృష్టి సారించిన '**చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ**' తెలంగాణాలోని ఉమ్మడి 10 జిల్లాల **"బడి పిల్లల కథలు"** సంకలనాలుగా అందమైన బొమ్మలతో వెలువరించింది. కవర్ పేజీ, లోపలి పేజీల బొమ్మలు కైరంకొండ బాబు వేశారు. ఆ పది జిల్లాల బడి పిల్లల కథలు దక్కన్‌ల్యాండ్ పాఠకులకు పరిచయంలో భాగంగా 'నిజామాబాద్ బడిపిల్లల కథలు' బాల సాహితీవేత్త డా॥ వి.ఆర్.శర్మ విశ్లేషణ.*

*'బాల చెలిమి'కారులు మణికొండ వేదకుమార్ చైర్మన్‌గా దాదాపు మూడు దశాబ్దాలుగా బాలల వికాసం కోసం పనిచేస్తూ 'బాల చెలిమి'పత్రిక, 'బాల చెలిమి గ్రంథాలయం', 'చెలిమి క్లబ్'లు నిర్వహిస్తూ అదే కోవలో చేసిన మరో గొప్పపని తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల వారిగా 'తెలంగాణ బడిపిల్లల కథలు' తెచ్చారు. కథల కోసం చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ వారి ఆహ్వానం మేరకు నిజామాబాద్ జిల్లా 'బడిపిల్లల కథలు' ఎంపిక కోసం 126 కథలు రాగా కథల కార్యశాలలో పాల్గొన్న నిష్ణాతులైన బాలసాహితీవేత్తలు 18 కథలను ఎంపిక చేశారు. ఈ బాధ్యతను నెరవేర్చే క్రమంలో 'చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ' నిష్ణాతులతో ఎన్నో సమావేశాలు, సదస్సులు, చర్చలు, బాల చెలిమి ముచ్చట్లు నిర్వహించింది.*




ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాల సాహిత్యాన్ని పరిశీలిస్తే 1955 ప్రాంతంలో లోక మలహరి రాసిన "జగ్గని యిద్దె" నవల, 1959లో తిగుళ్ళ వెంకటేశ్వర శర్మ రాసిన "వానకారు" గేయ సంపుటి ప్రధానంగా పేర్కొనవచ్చు. పై రెండు గ్రంథాలు ఇటీవల పునర్ముద్రణ పొందడం విశేషం. ఇటీవలి కాలానికి వస్తే 2000 సంవత్సరంలో అమరేశం రాజేశ్వరశర్మ పిల్లల కోసం మూడు "చారిత్రక నాటికలు" ప్రచురించారు. 1996లో 'పిల్లల లోకం' నుండి డా. వి.ఆర్.శర్మ నేతృత్వంలో 'ఆకాశం', 'చుక్కలు', 'పిల్లల లోకం 1-2' పిల్లల రచనల బులెటిన్లు వచ్చాయి. వీటికి తోడు అనేక మంది సీనియర్ రచయితలు, కొత్త రచయితలు పిల్లల కోసం రచనలు చేస్తున్నారు.


తెలంగాణా ఇతర జిల్లాల్లోని బడిపిల్లల మాదిరిగానే నిజామాబాద్ పిల్లలు ముందు వరుసలో ఉన్నారు. అనేక సంకలనాల్లో ఇక్కడి పిల్లల కథలు, కవితలు, గేయాలు ప్రచురించబడడమే కాక బడి పిల్లలు రాసిన రచనల సంకలనాలు ప్రచురించబడ్డాయి. పిల్లల రచనా యజ్ఞంలో ఘణపురం దేవేందర్, డా. కాసర్ల నరేశ్‌రావు, దేశ్‌ముఖ్ ప్రవీణ్ శర్మ, కోకిల నాగరాజు, సిరిసిల్ల గఫూర్ శిక్షక్, విజయ పాఠశాలల యాజమాన్యాన్ని ప్రధానంగా పేర్కొనవచ్చు.

ఈ కోవలో చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రచురింప బడుతున్న 'తెలంగాణ బడి పిల్లల కథలు' సీరిస్‌లో మా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుండి వస్తున్న పద్దెనిమిది కథల ఈ సంకలనం మన పిల్లల ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తుంది.

ఈ పద్దెనిమిది కథల్లో దేని విశిష్టత దానిదే. ఒక కథ 'అవయవ దానం' గొప్పతనాన్ని చెబితే మరోకథ సేవ లోని పరమార్థాన్ని వివరిస్తుంది. ఒక కథ చతురత గురించి చెబితే ఇంకో కథ మనం జాగరూకులై ఎలా ఉండాలో తెలుపుతుంది. ఇందులోని కథలన్నీ విద్యార్థులకు నచ్చడమే కాదు, వారిలో చక్కని సంస్కారాన్ని పెంపొందించడంలో తోడ్పడతాయి. 'బాల చెలిమి' పక్షాన వెలువడుతున్న ఈ కథలకు స్వాగతం పలుకుతున్నాను.

**- డా॥ వి.ఆర్. శర్మ**, బాల సాహితీవేత్త,
అధ్యక్షులు, పిల్లల లోకం







# చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ

(Regd. 720/1982)


హైదరాబాద్





## బాలచెలిమి

పిల్లల వికాస పత్రిక


**తెలంగాణ బడి పిల్లల కథలు**





పిల్లలకు అత్యంత ఆనందాన్నిచ్చేది ఆట బొమ్మలు, కథల పుస్తకాలే. పాఠ్యపుస్తకాలు అందించే జ్ఞానానికి సమాంతరంగా మరెంతో లోకజ్ఞానాన్ని అందించేది బాల సాహిత్యమే. పుస్తకాలు పిల్లల ఆలోచనా నైపుణ్యాలను పెంచుతాయి. వారి ఊహలకు ప్రాణం పోస్తాయి. వారిలో సృజనాత్మకతను పెంచుతాయి. చరిత్ర, సంస్కృతి, కళలు, సైన్స్, మానవ స్వభావాలు, జంతు స్వభావాలు, ఆరోగ్య సంబంధిత అంశాలు - ఒకటేమిటి ప్రాథమిక విజ్ఞానఖని బాలసాహిత్యం. పిల్లలలో నైతికతను, ఆధ్యాత్మికతను, సక్రమమైన ప్రవర్తనను, మంచి చెడుల అవగాహనను పెంచే బాధ్యతను బాల సాహిత్యమే నెరవేర్చగలదు.

ఇవి అచ్చంగా మన పిల్లలు రాసిన కథలు, స్వచ్ఛమైన కథలు. **'చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ'** తెలంగాణలోని ఉమ్మడి 10 జిల్లాల **"బడి పిల్లల కథలు"** సంకలనాలుగా అందమైన బొమ్మలతో వెలువరించింది.









10 పుస్తకాల సెట్ ధర రూ.330 • తగ్గింపు ధర రూ. 300


**ప్రతులకు**


అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు.
మరియు
'భూపతి సదన్' 3-6-716,
స్ట్రీట్ నెం.12,
హిమాయత్‌నగర్,
హైదరాబాద్-500029
ఫోన్ : 9030 6262 88

*email: edit.chelimi@gmail.com*
*website : www.balachelimi.com*





## చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రచురించిన ఇతర పుస్తకాలు



DECCAN LAND, Telugu Monthly Magazine Date of Publication 1st - January - 2022, ISSN 2581-3188 Postal Dates: 28th & 29th Every Month


RNI Regn. No. APTEL/2012/46784
Postal Regn.No.HCD/1167/2021-2023


# దక్కన్ ల్యాండ్ ఎనిమిది సంవత్సరాల ప్రస్థానం...

















తెలంగాణ ఉద్యమ కాలంలో ఆవిర్భవించిన 'దక్కన్‌ల్యాండ్' మాసపత్రిక 2020 డిసెంబర్ సంచికతో 100 నెలలు పూర్తి చేసుకుంది. ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో తెలంగాణ భావజాలాన్ని వ్యాప్తిచేసి, పునర్నిర్మాణ అవసరాన్ని చాటి చెప్పేందుకు 'దక్కన్‌ల్యాండ్' కృషి చేసింది. ఇప్పటి వరకు వెలువడిన సంచికలను 12 నెలలకు ఒక సంపుటిగా (2012, 2013, 2014, 2015, 2016, 2017, 2018, 2019, 2020) రూపొందించి పాఠకుల కోరిక మేరకు అందిస్తున్నాం. భవిష్యత్తులో వచ్చే సంచికలను కూడా ఇదేవిధంగా తీసుకువస్తామని తెలియజేస్తున్నాం. ఆసక్తికలవారు ఒక్కో సంపుటిని రూ.400/-లకు పొందవచ్చు (పార్శిల్ ఛార్జీలు అదనం). 'ఐఎస్ఎస్ఎన్' ఆమోదం పొందిన 'దక్కన్‌ల్యాండ్' మాసపత్రిక పట్ల చూపుతున్న ఆదరణకు ధన్యవాదాలు.










**సంకలనాలు పొందేందుకు మా చిరునామా:**

ఎడిటర్, 'దక్కన్‌ల్యాండ్'
3-6-712/2, స్ట్రీట్ నెం.12,
హిమాయత్‌నగర్,
హైదరాబాదు-500029, తెలంగాణ
మొబైల్: 9030626288

Email: desk.deccan@gmail.com
Website: www.deccanland.com

**ఆన్‌లైన్ ద్వారా చెల్లింపుకోసం:**

NAME : DECCAN LAND
BANK : KOTAKMAHINDRABANK
ACCOUNT NO : 7111218829
IFSC CODE : KKBK0000555
BANK CODE : 000555
MICR CODE : 500485007

Edited, printed, published and owned by Manikonda Vedakumar,
Printed at Deccan Press, 1-9-1126/B, Azamabad, Hyderabad-500020, Telangana,
Published at CHANDRAM, 3-6-712/2, St.No.11, Himayatnagar, Hyderabad-500029, Telangana, Editor Manikonda Vedakumar